https://prajapratibha.com
RNI : APTEL 2013/54721

# ప్రజా ప్రతిభ

ప్రతి అక్షరం ప్రజా పక్షం
తెలుగు దినపత్రిక

సంపుటి 13 | సంచిక 219 | prajapratibha.2013@gmail.com | ఎడిటర్ : దానూరి శ్రీనివాస్ | 9441500341 | వెల రూ. 5.00 | పేజీలు 14

ఆంధ్రప్రదేశ్ | Published from Andhra Pradesh & Telangana | గురువారం, ఏప్రిల్ 16, 2026

## నేటినుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు

మహిళా బిల్లు, డీలిమిటేషన్‌పై చర్చ

ప్రభుత్వ తీరుపై విపక్షాల అసహనం

వాడీవేడీగా సాగనున్న సమావేశాలు

02





## నాపై ఉంచిన నమ్మకాన్ని
# నిలబెట్టుకుంటా

పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎంపిక చేయడం నా అదృష్టం


కార్యకర్తల సంక్షేమం కోసం నిరంతరంగా పాటుపడతా

పార్టీ బలోపేతం కోసం శక్తివంచన లేకుండా కృషి

చంద్రగిరి నా జీవితంలో టర్నింగ్ పాయింట్

మంత్రి లోకేశ్ వెల్లడి





**తిరుపతి, ఏప్రిల్15(ప్రజా ప్రతిభ):** తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తనను ఎంపిక చేయటాన్ని అదృష్టంగా భావిస్తున్నానని మంత్రి నారా లోకేశ్ అన్నారు. పార్టీ బలోపేతం కోసం శక్తివంచన లేకుండా కష్టపడతానని, తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని స్పష్టం చేశారు. బుధవారం మిగతా 2లో..

## గ్యాస్ పేలుడు ఘటనపై మంత్రి సవిత దిగ్భ్రాంతి

బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి

ఘటనపై విచారణకు ఆదేశించిన మంత్రి



**సత్యసాయి, ఏప్రిల్15(ప్రజా ప్రతిభ):** కుమ్మరవాండ్లపల్లిలో గ్యాస్ పేలుడు ఘటనపై ఏపీ బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో ఐదుగురు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర ఆవేదన కలిగించిందని పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గాయపడిన వారికి తక్షణమే మెరుగైన వైద్యసేవలు అందించాలని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎస్పీ సతీశ్ కుమార్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఘటనపై వెంటనే సమగ్ర దర్యాప్తు నిర్వహించి పూర్తి నివేదిక సమర్పించాలని అధికారులకు మంత్రి సవిత ఆదేశ్యాలు జారీ చేశారు. ఈ ఘటన వెనుక ఏవైనా అసాంఘిక శక్తుల ప్రమేయం ఉన్నట్లయితే మిగతా 2లో..

## ఏపీ ఇంటర్ ఫలితాలు విడుదల

మొదటి సంవత్సరంలో 77 శాతం

రెండో సంవత్సరంలో విద్యార్థులు 81 శాతం పాస్

ఫలితాల్లో అమ్మాయిలదే హవా

02



## టీడీపీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా లోకేశ్



పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా పల్లా కొనసాగింపు

ఇద్దరు క్షేత్రస్థాయి నేతలకు పొలిట్ బ్యూరోలో స్థానం

పార్టీ కార్యవర్గాన్ని పునర్నిర్మించిన చంద్రబాబు

**అమరావతి, ఏప్రిల్15(ప్రజా ప్రతిభ):** టిడిపి కీలక నిర్ణయం తీసుకుంది. పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా మంత్రి నారా లోకేశ్‌ను ప్రకటించింది. పార్టీకి ఇప్పటి వరకు జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్న లోకేశ్ ఓ రకంగా ప్రమోషన్ పొందారు. మెల్లగా ఆయన చంద్రబాబుకు ప్రత్యామ్నాయంగా ఎదుగుతున్నారు. ఇప్పటికే పార్టీలో అంతా తానై మిగతా 2లో..

## దేశవ్యాప్తంగా డీలిమిటేషన్ సెగలు

నిప్పుతో చెలగాటమాడుతున్న కేంద్రం

తమిళనాడు సీఎం స్టాలిన్ తీవ్ర విమర్శలు

నేడు రాష్ట్ర వ్యాప్తంగా నల్లజెండాల ప్రదర్శనకు పిలుపు



**చెన్నై, ఏప్రిల్15(ప్రజా ప్రతిభ):** దేశ రాజకీయాల్లో నియోజకవర్గాల పునర్విభజన బిల్లు హాట్ టాపిక్ అయింది. గురువారం లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో, దక్షిణాది రాష్ట్రాలు మిశ్రమ గళాన్ని వినిపిస్తున్నాయి. ముఖ్యంగా తమిళనాడు ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎం.కె. స్టాలిన్ కేంద్ర తీరుపై తీవ్ర మిగతా 2లో..

## మహిళా రిజర్వేషన్ బిల్లుపై అభ్యంతరం

కులగణన లేకుండా బిల్లు అమలు కుదరదు

బీసీ, ఎస్సీ, ఎస్టీల వాటాను దొంగిలించడమే

విపక్షనేత రాహుల్ గాంధీ విమర్శలు



**న్యూఢిల్లీ, ఏప్రిల్15(ప్రజా ప్రతిభ):** మహిళా రిజర్వేషన్లపై కేంద్రం తీరును రాహుల్ గాంధీ తప్పుబట్టారు. కేంద్రం ప్రతిపాదిస్తున్న సవరణ కేవలం అధికారం కోసమేనని అన్నారు. మహిళా రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ బేషరతుగా మద్దతు ఇస్తుందని తేల్చి చెప్పారు. గురువారం నుంచి జరిగే పార్లమెంట్ సమావేశాల సందర్భంగా మిగతా 2లో..

## దేవుడు చూస్తున్నాడు... మత్స్యకారుల హక్కులు ఎవ్వరూ లాక్కోలేరు: జగన్

కూటమి ప్రభుత్వంపై మాజీ సీఎం వైయస్ జగన్ తీవ్ర విమర్శలు

కళ్లు మూసి తెరిచేలోగా మళ్లీ మన ప్రభుత్వమన్న జగన్

కూటమి పాలనలో మత్స్యకారుల పొట్ట కొడుతున్నారని విమర్శ

అధికారంలోకి రాగానే మత్స్యకారుల హక్కులు కాపాడతామని హామీ



**నెల్లూరు జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 15 (ప్రజా ప్రతిభ):** మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ ఏపీలోని కూటమి ప్రభుత్వంపై, సీఎం చంద్రబాబుపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో ప్రస్తుతం పాలన మిగతా 2లో..

## గోదావరి జలాల వినియోగంపై యాక్షన్ ప్లాన్

రిజర్వాయర్లు, చెరువులను నింపేలా ప్రణాళికలు

సాగునీటి ప్రాజెక్టులపై సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశం

**అమరావతి, ఏప్రిల్15(ప్రజా ప్రతిభ):** పోలవరం ప్రాజెక్టు పూర్తి కాగానే గోదావరి జలాలను కుడి, ఎడమ కాల్వల ద్వారా తరలించి.. వాటిని ఏయే అవసరాలకు, ఎంత మేర వినియోగించుకోవాలనే దానిపై ఓ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఈ కాల్వలకు అనుసంధానంగా ఉన్న రిజర్వాయర్లు, చెరువులు నింపేలా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. జూన్ చివరి కల్లా వెలిగొండ స్టేజ్-1 పనులు పూర్తి కావాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై క్యాంపు కార్యాలయంలో జలవనరుల శాఖ అధికారులతో ముఖ్యమంత్రి ఈమేరకు సమీక్ష నిర్వహించారు. పోలవరం ప్రాజెక్టు పనులతో పాటు వెలిగొండ, హంద్రీనీవా సుజల స్రవంతి, పోలవరం- నల్లమల సాగర్ లింక్, చింతలపూడి ఎత్తిపోతల పథకం, వరికెపూడిశిల, ఉత్తరాంధ్ర ప్రాజెక్టుల పనుల గురించి అధికారులను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో మిగతా 2లో..



## బంగ్లా పౌరుల పడవ మునక

250 మంది గల్లంతు..ముమ్మర గాలింపు



**ఢాకా, ఏప్రిల్15(ప్రజా ప్రతిభ):** అండమాన్ తీర సముద్రంలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. రోహింగ్యా శరణార్థులు, బంగ్లాదేశ్ పౌరులతో వెళ్తోన్న ఓ పడవ మునిగిపోయింది. ఘటనలో దాదాపు 250 మంది గల్లంతయ్యారు. వారి కోసం సముద్రంలో ముమ్మరంగా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. గల్లంతైన వారిలో చిన్నారులు కూడా ఉన్నారు. ఈ ప్రమాదంపై ఐక్యరాజ్యసమితి శరణార్థుల మిగతా 2లో..

## అమెరికా ఆర్థిక వ్యవస్థలో వలసదారుల కీలక భూమిక

వారు ఈ దేశ ఉన్నతికి ఎంతగానో కృషి చేస్తున్నారు

తన అత్తామామలు కూడా ఆకోవలోని వారే

ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కీలక వ్యాఖ్యలు



**న్యూయార్క్, ఏప్రిల్15(ప్రజా ప్రతిభ):** అమెరికా ఆర్థికవ్యవస్థ లో వలసదారులు కీలక పాత్ర పోషిస్తున్నారని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీవాన్స్ అన్నారు. అదే సమయంలో ఇమిగ్రేషన్ ప్రోగ్రామ్స్‌పై కఠిన నియంత్రణ నూ సమర్థించారు. అమెరికా పౌరసత్వం పొందడం అంటే ఈ దేశ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వడమేనని వాన్స్ స్పష్టంచేశారు. హెచ్-1బీ మిగతా 2లో..

https://prajaprathibha.com
RNI: APTEL 2013/54721
ప్రజా ప్రతిభ
ప్రతి అక్షరం ప్రజా పక్షం
తెలుగు దినపత్రిక

## నాపై ఉంచిన నమ్మకాన్ని
# నిలబెట్టుకుంటా

(మొదటిపేజీ తరువాయి)
చంద్రగిరి నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో లోకేశ్ పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎంపికైన యువనేత లోకేశ్ తొలిసారిగా తమ ప్రాంతానికి రావడంతో చంద్రగిరి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పూలమాలలతో ఆయనను ముంచెత్తారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. 'ప్రత్యర్థులు బెదిరించినా భయపడకుండా తొడగొట్టి ఎన్నికల బరిలో నిలబడిన అంజిరెడ్డి తాత.. ప్రాణం పోతున్నా ప్రత్యర్థి పేరు తన నోట పలకని తోట చంద్రయ్య.. రక్తమోడుతున్నా పోలింగ్ బూతులో కూర్చున్న మంజులారెడ్డి నాకు స్ఫూర్తి. మీ అందరి త్యాగాల వల్లే 94 శాతం సీట్లతో ఈ రోజు మేమంతా ఇక్కడ కూర్చున్నాం. ప్రజలు, కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయించి, ఇబ్బంది పెట్టిన వారిపై చర్యలుం టాయని పాదయాత్రలో చెప్పా.. అదే ఇప్పుడు చేస్తున్నాం. మేం వారి మాదిరిగా రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేయడం లేదని అన్నారు. అభంశుభం తెలియని అమర్నాథ్ గౌడ్, అబ్దుల్ సలాం, తోట చంద్రయ్య వంటి వారిని నిర్దాక్షిణ్యంగా పొట్టనబెట్టుకున్నారు. దోషులపై చట్టపరిధిలో చర్యలు తీసుకుంటున్నాం. మూడు రోజుల క్రితం దేవాలయానికి అడ్డుగా ఉన్న కారు తీయమని చెప్పినందుకు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మనుషులు భక్తులపై దాడిచేశారు. భక్తులపై దాడిచేస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు. అటువంటి దుశ్చర్యకు పాల్పడేవారిని వదిలిపెట్టే



ప్రసక్తిలేదని హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు తన రాజకీయ జీవితాన్ని చంద్రగిరి నుంచే ప్రారంభించారు' అని అన్నారు. 'యువగళం పాదయాత్రలో చంద్రగిరి నాకు టర్నింగ్ పాయింట్. ఈ రోజు ఇక్కడే నా రాజకీయ పదోన్నతికి సంబంధించిన శుభవార్త విన్నాను. అందుకే చంద్రగిరి మాకు అచ్చివచ్చిన నియోజకవర్గం. తెలుగుదేశం పార్టీలో కార్యకర్తే అధినేత. ఇటీవల పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజున సీఎం చంద్రబాబు పక్కన సామాన్య కార్యకర్తలు కూర్చున్నారు. కార్యకర్తల కోసం సుమారు రూ.150 కోట్ల బీమా సొమ్ము వెచ్చించాం. గత ప్రభుత్వంలో కేడర్‌పై పెట్టిన తప్పుడు కేసులన్నీ ఎత్తేస్తాం. గతంలో పెండింగ్‌లో ఉన్న బిల్లులు చాలా వరకు క్లియర్ చేశాం. మిగిలినవి కూడా త్వరలో విడుదల చేస్తాం. కార్యకర్తలను ఆర్థికంగా బలోపేతం చేసే బాధ్యత మేం తీసుకుంటాం. కోటిమంది సభ్యులు గల అతిపెద్ద కుటుంబం తెలుగుదేశం అని అన్నారు. ఇంత పెద్ద కుటుంబంలో చిన్నచిన్న సమస్యలు సహజం. నమ్మిన సిద్ధాంతం కోసం కేడర్ కలసికట్టుగా కష్టపడి పనిచేయాలి. అలిగి ఇంట్లో పడుకుంటే నష్టపోయేది మనమే. అధునాతన టెక్నాలజీతో ప్రతి కార్యకర్త చేసే పనిని ట్రాక్ చేస్తున్నాం. పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తను 'మై టీడీపీ యాప్' ద్వారా గుర్తించి, సముచిత స్థానం కల్పిస్తాం. చంద్రగిరి చెవిలో పువ్వుగా పేరొందిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని జగనే నమ్మడం లేదు. ఆయన చేతివాటం జగన్‌కు అర్థమైంది. మద్యంలో 600 కోట్లు కొట్టేశాడు. దేవుడి లడ్డూలు, వస్త్రాలను సైతం అమ్ముకున్నాడు. అటువంటి అవినీతిపరుడి నుంచి చంద్రగిరి ప్రజలకు విముక్తి లభించింది. ఎమ్మెల్యే పులివర్తి నాని నియోజకవర్గంలో పనుల కోసం మా వెంట పడుతుంటారు. గత 22 నెలల్లో నియోజకవర్గంలో రూ.900 కోట్లతో పనులకు శ్రీకారం చుట్టారు. చంద్రగిరికి పరిశ్రమలు తెచ్చే బాధ్యత నాది. చిన్నచిన్న సమస్యలను పక్కనబెట్టి టీడీపీ, జనసేన, బీజేపీ కేడర్ కలసికట్టుగా ప్రత్యర్థులపై పోరాడాలని అన్నారు.

## గ్యాస్ పేలుడు ఘటనపై మంత్రి సవిత దిగ్భ్రాంతి

(మొదటిపేజీ తరువాయి)
కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె స్పష్టం చేశారు. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. గాయపడిన వారికి ఉత్తమ చికిత్స అందిస్తామని, బాధిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని మంత్రి హామీ ఇచ్చారు. అలాగే ఆస్తి నష్టంపైనా పూర్తి వివరాలు సేకరిస్తామని తెలిపారు మంత్రి సవిత. ఇళ్లలో పేలుడు పదార్థాలను నిల్వ చేయడం అత్యంత ప్రమాదకరమని, అది చట్టరీత్యా నేరమని ఆమె హెచ్చరించారు. అయితే, డిటోనేటర్లు, అమ్మోనియం సల్ఫేట్ వల్లే ప్రమాదం జరిగినట్లు అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. వెంకన్న, సంపత్ కుటుంబం డిటోనేటర్ల సహాయంతో కొండల్లో రాళ్లను పగలకొట్టి అమ్ముకుంటున్నారు. వీటిని ఇంట్లో పెట్టడంతో ప్రమాదం జరిగి ఐదుగురు మృతిచెందారు.

## గోదావరి జలాల వినియోగంపై యాక్షన్ ప్లాన్

(మొదటిపేజీ తరువాయి)
భూగర్భజలాల పెంపు, జలధార, జల హారతి కార్యక్రమాలపైనా సమీక్షించారు. శ్రీకాకుళం జిల్లాలో వంశధార నదిపై నిర్మించ తలపెట్టిన నేరడి బ్యారేజ్‌కు అడ్డంకులు తొలగడంతో త్వరితగతిన టెండర్లు పిలవాలని చెప్పారు. పోలవరం ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని.. హోటల్స్, షాపింగ్ ఏరియా ఉండాలని తెలిపారు. ప్రాజెక్టు సమీప ప్రాంతాల సుందరీకరణకు సంబంధించిన డిజైన్లను పరిశీలించారు. గోదావరి పుష్కరాల నాటికి ప్రాజెక్టును పూర్తి చేసి ప్రారంభించేలా పనుల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు చేపట్టిన చర్యలతో రాష్ట్రంలో భూగర్భ జలాలు పెరిగాయని అధికారులు వివరించారు. ఏప్రిల్ 1 నాటికి 625 టీఎంసీల భూగర్భ జలాలు అందుబాటులో ఉన్నాయన్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది 12 టీఎంసీల నీరు అదనంగా ఉందని తెలిపారు. అదేవిధంగా గత ఏడాది ఏప్రిల్‌తో పోలిస్తే ఈ ఏప్రిల్ నాటికి 0.79 మీటర్ల మేరకు భూగర్భ జలాలు పెరిగాయన్నారు. మంత్రి నిమ్మల రామానాయుడు, సీఎస్ సాయి ప్రసాద్, జలవనరుల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా లోకేశ్

(మొదటిపేజీ తరువాయి)
నడిపిస్తున్నారు. ఇకపోతే తెదేపా ఏపీ అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాస్ కొనసాగనున్నారు. పొలిట్‌బ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీలను ఈ మేరకు పార్టీ ప్రకటించింది. తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శులుగా రామ్మోహన్ నాయుడు, బైరెడ్డి శబరి, రాజేశ్ కిలారులను పార్టీ నియమించింది. సీనియర్లకు గౌరవమిస్తూ.. కొత్తవారికి అవకాశాలు కల్పిస్తూ.. సామాజిక కోణంలో నూతన కమిటీల కూర్పు జరిగింది. విధేయత, కష్టపడే తత్వం, అనుభవం లెక్కించి అధిష్ఠానం పదవులు ఇచ్చింది. నామినేటెడ్ పదవుల్లో అవకాశాలు రాని వారికి పార్టీ పదవుల ద్వారా న్యాయం కల్పించింది. అన్ని సమీకరణాలు బేరీజు వేసుకుని కమిటీల కూర్పుపై పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు కసరత్తు చేశారు.

## అమెరికా ఆర్థిక వ్యవస్థలో వసలదారుల కీలక భూమిక

(మొదటిపేజీ తరువాయి)
వ్యవస్థలో మోసాలు జరుగుతున్నాయని భావిస్తున్నట్లు చెప్పారు. నేను భారత్ నుంచి వలస వచ్చిన కుటుంబానికి చెందిన అమ్మాయిని వివాహం చేసుకున్నాను. నాకు నా అత్తమామలంటే చాలా ఇష్టం. వారు గొప్ప వ్యక్తులు. యూఎస్‌కు వారు ఎంతో సేవ చేశారు. భారత్ నుంచి వచ్చి ఇక్కడ చదువుకొని, ఈ దేశ పౌరుడిగా మారిన మా మామగారు.. అమెరికా ప్రయోజనాల కోసమే పాటుపడ్డారని వ్యాఖ్యానించారు. భారత మూలాలున్న తన అత్తింటి కుటుంబంపై జేడీవాన్స్ ప్రశంసలు కురిపించారు. అమెరికాను సుసంపన్నం చేయడంలో, ఈ దేశ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వడంలో వారు ఒక నిదర్శనంగా నిలిచారన్నారు. జార్జియా యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ.. హెచ్-1బీ వీసాలపై అమెరికాలో నివసిస్తున్నవారు గ్రీన్‌కార్డ్ కోసం సుదీర్ఘకాలం వేచి చూడాల్సి వస్తోందంటూ భారత సంతతి వ్యక్తి ఒకరు అడిగిన ప్రశ్నకు ఆయన పైవిధంగా బదులిచ్చారు. ఉషా చిలుకూరి అమెరికాలో కాలిఫోర్నియాలోని శాండియాగో ప్రాంతంలో పుట్టి పెరిగిన తెలుగమ్మాయి. ఆమె పూర్వీకులది ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా పామర్రుకి దగ్గర్లోని ఓ కుగ్రామం. తల్లిదండ్రులు రాధాకృష్ణ, లక్ష్మి 1980ల్లోనే అమెరికా వలస వెళ్లారు. వీళ్ల ముగ్గురు సంతానంలో ఉష ఒకరు. ఇరాన్‌తో చర్చల అంశంపై అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కీలక వ్యాఖ్యలు చేశారు. రెండు దేశాల మధ్య ఉన్న అపనమ్మకం రాత్రికి రాత్రి పోయేది కాదని అన్నారు.

# బంగ్లా పౌరుల పడవ మునక

(మొదటిపేజీ తరువాయి)
హైకమిషనర్, ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ మైగ్రేషన్ సంయుక్త ప్రకటన విడుదల చేసింది. ఈ పడవ దక్షిణ బంగ్లాదేశ్ లో టేక్‌నాఫ్ ప్రాంతం నుంచి బయల్దేరినట్లు ఈ ప్రకటనలో ఐరాస అధికారులు పేర్కొన్నారు. మలేసియా వెళ్తుండగా బలమైన ఈదురుగాలులు, కెరటాల ఉద్ధృతి కారణంగా మునిగినట్లు వెల్లడించారు. కాగా.. ఈ పడవలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించారని, అది కూడా ప్రమాదానికి కారణమై ఉండొచ్చని తెలిపారు. ఈ పడవ ఏప్రిల్ 4న బంగ్లాదేశ్ నుంచి బయల్దేరినట్లు తెలుస్తోంది. కాక్స్ బజార్‌లోని శరణార్థుల శిబిరాల్లో ఉన్న వీరు కనీస జీవన సదుపాయాల కోసం మలేసియాకు వలస వెళ్తుండగా ఈ ఘోర ప్రమాదం చోటుచేసుకున్నట్లు ఐరాస



అధికారులు వెల్లడించారు. వాస్తవానికి రోహింగ్యాలు.. మయన్మార్‌కు చెందినవారు. కానీ, 2017లో అక్కడి సైన్యం మారణహోమం నుంచి తప్పించుకునేందుకు లక్షలాది రోహింగ్యాలు బంగ్లాదేశ్‌కు తరలిపోయారు. దీంతో కాక్స్ బజార్‌లో శరణార్థి శిబిరాలు కిక్కిరిసిపోయాయి. అయితే, ఇటీవల ఇక్కడి పరిస్థితులూ క్షీణించడంతో వీరంతా ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయేందుకు వలసబాట పడుతున్నారు. ఈ క్రమంలోనే ప్రమాదకర సముద్ర ప్రయాణాలను ఎంచుకుంటున్నారు.

### దేవుడు చూస్తున్నాడు... మత్స్యకారుల హక్కులు
# ఎవ్వరూ లాక్కోలేరు: జగన్

(మొదటిపేజీ తరువాయి)
అన్యాయంగా సాగుతోందని, దేవుడు అన్నీ చూస్తున్నాడని వ్యాఖ్యానించారు. కళ్లు మూసుకుని తెరిచేలోపు మళ్లీ మన ప్రభుత్వం వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నెల్లూరు జిల్లా పర్యటనలో భాగంగా ఆయన జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక మత్స్యకారులతో ముఖాముఖి నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమ ప్రభుత్వ హయాంలో మత్స్యకారుల సంక్షేమానికి పెద్దపీట వేశామని జగన్ గుర్తుచేశారు. రాష్ట్రంలో రూ.26 వేల కోట్లతో నాలుగు కొత్త పోర్టులు, 10 ఫిషింగ్ హార్బర్లు, ఆరు ఫిష్ ల్యాండింగ్ సెంటర్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. మచిలీపట్నం, మూలపేట పోర్టుల పనులు 35 శాతం పూర్తి చేశామని, రామాయపట్నం పోర్టు పనులు దాదాపు పూర్తయ్యాయని వివరించారు.

2024 మార్చి 12న తాము జువ్వలదిన్నె హార్బర్‌ను వర్చువల్‌గా ప్రారంభించామని, కానీ నేటికీ దానిని మత్స్యకారులకు ఎందుకు అప్పగించలేదని కూటమి ప్రభుత్వాన్ని జగన్ ప్రశ్నించారు.



చంద్రబాబు ప్రభుత్వం మత్స్యకారులకు మేలు చేయకపోగా, వారి పొట్ట కొడుతోందని విమర్శించారు. జువ్వలదిన్నె నుంచి మత్స్యకారులను తరిమివేసేందుకు కుట్ర జరుగుతోందని ఆరోపించారు.

మార్చి 12న నారా లోకేశ్ జువ్వలదిన్నెను సందర్శించగా, 16న ఇక్కడ సీజ్ చేసిన బోట్లు ఎత్తుకెళ్లిపోయారని జగన్ ఆరోపించారు. అధికారంలో ఉన్న పెద్దలే ఈ దొంగతనం చేశారని, అందుకే ఒక్కరినీ అరెస్టు చేయలేదని అన్నారు. బోట్లు ఎత్తుకెళ్లేవారికి ముఖ్యమంత్రి కొడుకు ఆశీస్సులు ఉన్నాయని సంచలన వ్యాఖ్యలు చేశారు. మూడేళ్లు కళ్లు మూసి తెరిచేలోగా గడిచిపోతాయని, ఆ తర్వాత వచ్చేది తమ ప్రభుత్వమేనని జగన్ ధీమా వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి రాగానే ప్రైవేట్ డిఫెన్స్ కంపెనీని ఇక్కడి నుంచి తరలిస్తామని హామీ ఇచ్చారు. ఫిషింగ్ హార్బర్లు మత్స్యకారుల హక్కు అని, వాటిని చంద్రబాబు తాత కూడా వారి నుంచి తీసుకోలేరని జగన్ స్పష్టం చేశారు.


# ఏపీ ఇంటర్ ఫలితాలు విడుదల

**మొదటి సంవత్సరంలో 77 శాతం**

**రెండో సంవత్సరంలో విద్యార్థులు 81 శాతం పాస్**

**ఫలితాల్లో అమ్మాయిలదే హవా**

**అమరావతి, ఏప్రిల్15(ప్రజా ప్రతిభ):** ఏపీ ఇంటర్ ఫలితాలు విడుదలయ్యాయి. బుధవారం ఉదయం మంత్రి నారా లోకేశ్ ఫలితాలను విడుదల చేశారు. ఈ ఏడాది ఇంటర్ ఫలితాల్లో రికార్డు స్థాయిలో ఉత్తీర్ణత నమోదు అయ్యింది. గత 12 ఏళ్లలో అత్యధికంగా మొదటి సంవత్సరం విద్యార్థులు 77 శాతం పాస్ అయ్యారు. రెండో సంవత్సరం విద్యార్థులు 81 శాతం పాస్‌తో రెండో అత్యుత్తమ ఫలితాలను సాధించారు. విద్యార్థులు తమ ఫలితాలనువెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు. మెసేజ్‌ను 9552300009 నంబర్‌కు వాట్సాప్‌లో పంపితే కూడా ఫలితాలు అందుబాటులో ఉంటాయి. ప్రభుత్వ,



ప్రభుత్వ ఆధీన కళాశాలల్లో ఈ ఏడాది మెరుగైన ఫలితాలు వచ్చాయి. గవర్నమెంట్ జూనియర్ కాలేజీల్లో మొదటి సంవత్సరం 54 శాతం ఉత్తీర్ణత నమోదైంది. రెండో సంవత్సరం జీజేసీల్లో 68 శాతం పాస్ అయ్యారు. ఇది గత 12 ఏళ్లలో అత్యధిక ఉత్తీర్ణతగా నమోదు అయింది. విద్యార్థులు, ప్రిన్సిపల్స్, లెక్చరర్ల సమిష్ఠి కృషి వల్లే ఈ ఫలితాలు వచ్చాయని అధికారులు తెలిపారు. అకడమిక్ ఎక్సలెన్స్ కోసం అందరూ కలిసి కృషి చేయడం ఫలించిందని ప్రశంసించారు. ఇంటర్ ఫలితాల్లో అబ్బాయిల కంటే అమ్మాయిలు మెరుగైన ఫలితాలు సాధించారు. ద్వితీయ సంవత్సరం అమ్మాయిల పాస్ శాతం 85శాతంగా నమోదయ్యింది. ప్రథమ సంవత్సరం అమ్మాయిల పాస్ శాతం 81శాతంగా నమోదు అయ్యింది. రీకౌంటింగ్ / రీవెరిఫికేషన్ దరఖాస్తులలను ఏప్రిల్ 20 నుంచి 27 వరకు వరకు స్వీకరిస్తారు. స్కాన్ కాపీతో రీవెరిఫికేషన్‌కు అవకాశం ఉంది. సప్లిమెంటరీ పరీక్షలు మే 21 నుంచి జూన్ 4 వరకు థియరీ పరీక్షలు, జూన్ 7 నుంచి 11 వరకు ప్రాక్టికల్స్ రెండు సెషన్లలో పరీక్షల నిర్వహణ ఉంటుంది. మొదటి సంవత్సరం పాస్ అయిన వారికి ఇంప్రూవ్‌మెంట్‌కు ఛాన్స్ ఉంది. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పూర్తి పరీక్షలు రాయాల్సి ఉంటుంది. ఫెయిల్ అయిన విద్యార్థులు నిరాశ చెందవద్దని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. తిరిగి కృషి చేసి విజయం సాధించాలని వారికి పిలుపు ఇచ్చారు. ఈ సమయంలో తల్లిదండ్రులు విద్యార్థులకు మానసిక బలం ఇవ్వాలని, భవిష్యత్తు లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని విజయాలు సాధించాలని మంత్రి లోకేశ్ ఆకాంక్షించారు.

# నేటినుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు

### మహిళా బిల్లు, డీలిమిటేషన్‌పై చర్చ
### ప్రభుత్వ తీరుపై విపక్షాల అసహనం
### వాడీవేడీగా సాగనున్న సమావేశాలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్15(ప్రజా ప్రతిభ):** పార్లమెంట్ మరో చారిత్రక నిర్ణయానికి వేదిక కాబోతున్నది. మహిళా బిల్లు, డీ లిమిటేషన్ బిల్లు ఆమోదం కోసం ఉభయ సభలు గురువారం నుంచి మూడ్రోజులు సమావేశం కాబోతున్నాయి. మహిళా బిల్లును ఇప్పటికే ఆమోదంచారు. 2026 జనాభా లెక్కల మేరకు సీట్లు కేటాయిస్తామని ప్రకటించారు. అయితే ఇప్పుడు 2011 జనాభా లెక్కల మేరకే దీనిని మోదించే అవకాశం కనిపిస్తోంది. ఈ క్రమంలో పార్లమెంట్ ఉభయ సభలు వాడీవేడిగా సాగే అవకాశం ఉంది. ప్రస్తుతం ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న బిల్లు స్వరూపాన్ని విపక్షాలు వ్యతిరేకిస్తున్నాయి. అందువల్ల నేటి నుంచి సాగే సమావేశాలపై ఉత్కంఠత కొరసాగుతోంది. ఉభయ సభల్లోనూ బిల్లుల ఆవశ్యకతపై ప్రధాని మోడీ మాట్లాడుతారు. ఇప్పటికే కాంగ్రెస్ తన వ్యూహం ఖరారు చేసుకుంది. తృణమూల్ సహా అనేక పార్టీలు అధికార బిజెపి తీరును తప్పుపడుతున్నాయి. ఇకపోతే దేశంలో అసెంబ్లీ, లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన కోసం ఇప్పటివరకూ నాలుగు డీలిమిటేషన్ కమిషన్లు పని చేశాయి. ఇప్పుడు ఐదోది ఏర్పాటవుతోంది. ఇందులో రాష్ట్రాల నుంచి ఎన్నికయ్యే వారి సంఖ్యను 815గా, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 35గా పేర్కొంది. ఇందుకోసం రాజ్యాంగంలోని ఆర్టికల్ 81ని సవరించాలని నిర్ణయించింది. దీని ప్రకారం దేశంలో లోక్‌సభ స్థానాలు 54.54శాతం మేర పెరిగే అవకాశముంది. ఇప్పటి వరకూ ఆర్టికల్ 81(1) కింద రాష్ట్రాల నుంచి ఎన్నికయ్యే గరిష్ఠ లోక్‌సభ సభ్యుల సంఖ్య 530, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి ఎన్నికయ్యే వారి గరిష్ఠ సంఖ్య 20గా ఉన్నాయి. అయితే ప్రస్తుతం 543 లోక్‌సభ స్థానాలకే ఎన్నికలు జరుగుతున్నాయి. మహిళా రిజర్వేషన్లను 2029 నుంచి అమలు చేయడానికి వీలుగా 131వ రాజ్యాంగ సవరణ బిల్లు-2026ను కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తోంది. ఇందులో 2026 జనాభా లెక్కలకు ముందే నియోజకవర్గాలను పునర్విభజించడానికి వీలు కల్పిస్తూ ఆర్టికల్ 55, 81, 82, 170, 330, 332, 334ఏలకు సవరణలు ప్రతిపాదించింది. రాజ్యాంగంలో గరిష్ఠంగా 550 లోక్‌సభ స్థానాలను పేర్కొన్నా ప్రస్తుతం 543 మాత్రమే ఉన్నాయి. అంటే.. గరిష్ఠ సంఖ్యలో 98.72 నియోజకవర్గాలే ఉన్నట్లు లెక్క. ఆ నిష్పత్తి ప్రకారం చూస్తే కేంద్ర ప్రభుత్వం కొత్త స్థానాల సంఖ్యను 840దాకా ఖరారుచేసే సూచనలున్నాయి. అయితే ఇదివరకు వివిధ పార్టీల నాయకులతో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు చర్చలు జరిపినప్పుడు.. మొత్తం స్థానాలను గంపగుత్తగా 50శాతం పెంచుతామని చెప్పారు. ఆ ప్రకారం చూస్తే ఇప్పుడున్న 543 స్థానాలు 816కి చేరే అవకాశం ఉంటుంది. ఆర్టికల్ 81(3)లో 2026 తర్వాత ప్రచురించే తొలి జనాభా లెక్కల ఆధారంగానే లోక్‌సభ నియోజకవర్గాలను పునర్విభజించాలని ఉంది. ఇప్పుడు దాన్ని సవరించి.. గతంలోని జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాలను పునర్విభజించడానికి తాజా బిల్లును కేంద్రం ప్రతిపాదించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 82 అసెంబ్లీ స్థానాల పునర్విభజన, ఆర్టికల్ 170 అసెంబ్లీ స్థానాల గరిష్ఠ సంఖ్య గురించి చెబుతున్నాయి. ఇప్పటివరకూ ఉన్న నిబంధనల ప్రకారం ఆర్టికల్ 82 కింద అసెంబ్లీ స్థానాలను పునర్విభజించాలంటే 2026 తర్వాత ప్రచురించే తొలి జనాభా లెక్కలను పరిగణనలోకి తీసుకోవాలి. ఇప్పుడు ఆ నిబంధనను సవరించి ప్రతి జనాభా లెక్కల తర్వాత అసెంబ్లీ స్థానాలను పునర్విభజించడానికి అవకాశం కల్పించారు. ఆర్టికల్ 334ఏలో ఇదివరకు 106వ రాజ్యాంగ సవరణ చట్టం-2023 (మహిళా రిజర్వేషన్ల చట్టం) ఆమోదం పొందిన తర్వాత చేపట్టే తొలి జనాభా లెక్కల ప్రాతిపదికన నిర్వహించే నియోజకవర్గాల పునర్విభజన తర్వాతే మహిళా రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు. ఇప్పుడు దాన్ని సవరించి డీలిమిటేషన్ పక్రియ పూర్తయిన వెంటనే ఇవి అమల్లోకి వస్తాయని స్పష్టత ఇచ్చారు. 84వ రాజ్యాంగ సవరణ చట్టం-2001లో ఆర్టికల్ 55, 81, 82, 170, 330, 332లను సవరించి 1971 జనాభా లెక్కల ప్రకారమే పార్లమెంటు, అసెంబ్లీల సీట్లను కేటాయించాలని పేర్కొన్నారు. 2026 తర్వాత తొలి జనాభా లెక్కలు చేపట్టేంతవరకూ వాటిని పునర్విభజించకూడదని షరతు విధించారు.

2003లో చేసిన 87వ రాజ్యాంగ సవరణ చట్టంలో ఆర్టికల్ 81, 82, 170, 330లను సవరించి అసెంబ్లీ, లోక్‌సభ సీట్లను పెంచకుండా 2001 జనాభా లెక్కల ప్రకారం ఆయా రాష్ట్రాల్లోని స్థానాలను పునర్విభజించు కోవడానికి అవకాశం కల్పించారు. దీని ప్రకారం 2008లో నియోజకవర్గాల పునర్విభజన చేయగా 2009 ఎన్నికల్లో అవి అమల్లోకి వచ్చాయి. మహిళా రిజర్వేషన్లకు అనుగుణంగా దేశ వ్యాప్తంగా లోక్‌సభ, అసెంబ్లీ సీట్ల పునర్విభజన కోసం సుప్రీంకోర్టు ప్రస్తుత/ మాజీ న్యాయమూర్తి ఆధ్వర్యంలో డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు కానుంది. బిల్లు పార్లమెంటు ఉభయ సభల ఆమోదం పొంది చట్టరూపం దాల్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిన నాటి నుంచి కమిషన్ అమల్లోకి వస్తుంది. సుప్రీం కోర్టు ప్రస్తుత/మాజీ న్యాయమూర్తిని కేంద్ర ప్రభుత్వం కమిషన్ ఛైర్‌పర్సన్‌గా నియమిస్తుంది. కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్‌గానీ, ఆయన నామినీగానీ ఎక్స్‌అఫీషియో సభ్యుడిగా ఉంటారు. అలాగే రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారులు ఎక్స్ అఫీషియో సభ్యులుగా నియమితులవుతారు. ఇది దేశవ్యాప్తంగా ఉన్న పార్లమెంటు, అసెంబ్లీలతోపాటు, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ ప్రాంతంలోని అసెంబ్లీ స్థానాల పునర్విభజననూ చేపడుతుంది. తాజా జనాభా లెక్కల ఆధారంగా రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల వారీగా ఎన్ని లోక్‌సభ, అసెంబ్లీ స్థానాలు ఉండాలన్నది ఈ కమిషన్ నిర్ణయిస్తుంది. అలాగే రాష్ట్రాలవారీగా లోక్‌సభ, అసెంబ్లీ స్థానాలను విభజిస్తుంది.

## మహిళా రిజర్వేషన్ బిల్లుపై అభ్యంతరం

(మొదటిపేజీ తరువాయి)
రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. కులగణన లేకుండా మహిళా రిజర్వేషన్ల అమలులో పారదర్శకత ఉండదని అభిప్రాయపడ్డారు. చిన్న రాష్ట్రాల ప్రయోజనాలను కాపాడటమే తమ లక్ష్యమన్నారు. నియోజకవర్గాల పునర్విభజన పేరుతో కుట్ర జరుగుతోందన్నారు. కుల గణన డేటాను విస్మరించడం అంటే బీసీ, ఎస్సీ, ఎస్టీల వాటాను దొంగిలించడమేనని అన్నారు. దక్షిణాది, ఈశాన్య రాష్ట్రాలకు అన్యాయం జరిగితే సహించబోమని హెచ్చరించారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న బిల్లుతో మహిళా రిజర్వేషన్‌కు ఎలాంటి సంబంధం లేదన్నారు. మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లు ఏప్రిల్ 16న పార్లమెంటు ముందుకు రానున్న నేపథ్యంలో ప్రజలను ఉద్దేశించి రాహుల్ గాంధీ ఓ వీడియో విడుదల చేశారు. డీలిమిటేషన్‌తో కేంద్ర ప్రభుత్వం గెర్రీమాండరింగ్‌కు పాల్పడే ప్రయత్నం చేస్తోందని రాహుల్ గాంధీ ఆరోపించారు. నియోజకవర్గాలను తమకు అనుకూలంగా పునర్వ్యవస్థీకరించుకునే కుట్ర చేస్తోందన్నారు. గెర్రీమాండరింగ్‌తో మళ్లీ అధికారం పొందేందుకు ప్రయత్నం చేస్తోందన్నారు.కాంగ్రెస్ ఎంపీ జైరామ్ రమేష్ మాట్లాడుతూ.. 'మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతు ఇస్తున్నాం. మహిళా రిజర్వేషన్లను 2023లోనే అమలు చేయమని కోరాం. మా విజ్ఞప్తిని ఏమాత్రం కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదు. తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లో ఓటమి నిర్ధారణ కావడంతో, అర్ధాంతరంగా ఈ బిల్లును ప్రవేశపెట్టాలని అధికార బీజేపి భావిస్తోంది. డీ లిమిటేషన్ ద్వారా నార్త్, ఈస్ట్, సౌత్, చిన్న రాష్ట్రాలకు నష్టం జరుగుతుంది. లోక్‌సభ 543 స్థానాల్లోనే మహిళా రిజర్వేషన్లు కల్పించాలి. నియోజకవర్గాల పునర్విభజన బిల్లును వ్యతిరేకిస్తాము' అని అన్నారు. మహిళా రిజర్వేషన్లకు మేము వ్యతిరేకం కాదు. ప్రభుత్వం తెచ్చిన విధానమే తప్పు. రాజకీయ లబ్ది కోసమే మహిళా రిజర్వేషన్ బిల్లును కేంద్రం తెరపైకి తెచ్చింది. నియోజకవర్గాల పునర్విభజన పేరుతో ప్రభుత్వం కుట్రలు చేస్తోంది. అస్సాం, జమ్మూ కాశ్మీర్‌లో జరిగినట్లే నియోజకవర్గాల విభజనలో అవకతవకలకు కేంద్రం యత్నిస్తోంది. మహిళా రిజర్వేషన్ల అమలులో జాప్యం చేయడానికే కేంద్రం సాకులు వెతుకుతోంది. ప్రభుత్వ వైఖరికి నిరసనగా విపక్షాలన్నీ ఐక్యంగా పోరాడతాయి' అని అన్నారు

## దేశవ్యాప్తంగా డీలిమిటిటేషన్ సెగలు

(మొదటిపేజీ తరువాయి)
ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డీలిమిటేషన్ పక్రియను దక్షిణాది రాష్ట్రాలకు జరుగుతున్న 'చారిత్రక అన్యాయం'గా స్టాలిన్ అభివర్ణించారు. 'కేంద్ర ప్రభుత్వం నిప్పుతో చెలగాటం ఆడుతోంది. జనాభా నియంత్రణను సమర్థవంతంగా పాటించి అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న రాష్ట్రాలకు శిక్ష విధిస్తారా?' అని ఆయన ప్రశ్నిస్తున్నారు. ఉత్తరాది రాష్ట్రాలకు రాజకీయంగా లబ్ది చేకూర్చి, దక్షిణాది ప్రాబల్యాన్ని తగ్గించే ప్రయత్నం జరుగుతోందని ఆయన ఆరోపించారు. ఈ బిల్లుకు వ్యతిరేకంగా నేడు తమిళనాడు వ్యాప్తంగా నల్లజెండాలతో నిరసన తెలపాలని డీఎంకే పిలుపునిచ్చింది. ఈ మేరకు ఇంటింటిపై నల్లజెండాలు ఎగురవేయాలని రాష్ట్ర ప్రజలను స్టాలిన్ కోరారు. 'తమిళనాడు పోరాడుతుంది.. తమిళనాడు గెలుస్తుంది' అంటూ ఆయన ప్రకటించారు. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల విభజన జరిగితే, జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాది రాష్ట్రాల లోకసభ సీట్లు తగ్గి, ఉత్తరాది రాష్ట్రాల సీట్లు భారీగా పెరుగుతాయన్నది సీఎం స్టాలిన్ అభియోగం. అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల గొంతు నొక్కడం సమాఖ్య వ్యవస్థకే ప్రమాదకరమని ఆయన హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే నిధుల పంపిణీలో అన్యాయం జరుగుతోందని, ఇప్పుడు రాజకీయంగా కూడా మొండిచేయి ఎదురవుతుందని ఆయన వాదిస్తున్నారు. దక్షిణాది ఆత్మగౌరవం కోసం రాజీలేని పోరాటం చేస్తామని స్టాలిన్ స్పష్టం చేశారు. ఒకవేళ కేంద్రం ఈ బిల్లును ఉపసంహరించుకోకపోతే భారీ మూల్యం తప్పదని ఆయన హెచ్చరించారు. మరోవైపు, రేపు పార్లమెంటులో ఈ బిల్లు ప్రవేశపెట్టనున్న తరుణంలో విపక్షాలు ఐక్య పోరాటానికి సిద్ధమవుతున్నాయి. రాజ్యాంగ విలువలు, సమాఖ్య స్ఫూర్తిని కాపాడాలని కోరుతూ గళం ఎత్తేందుకు సిద్ధమయ్యాయి. ఈ పోరు కేవలం సీట్ల కోసం మాత్రమే కాదు, దక్షిణాది రాష్ట్రాల ఉనికి, గౌరవం కోసమని విపక్ష పార్టీలు చెబుతున్నాయి.

# టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా బైరెడ్డి శబరి

### - సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ధన్యవాదములు



**నంద్యాల బ్యూరో ఏప్రిల్ 15, ప్రజా ప్రతిభ :**

నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ బుధవారం అధికారికంగా ప్రకటించిన పార్టీ పదవుల్లో తనకు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా సేవ చేసే అవకాశాన్ని కల్పించినందుకు తెలుగుదేశం పార్టీ కి హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నాననీ, ఈ బాధ్యతను నాపై నమ్మకంతో అప్పగించిన టీడీపీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు, అలాగే జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమితులైన రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు. టీడీపీ బలోపేతం కోసం, ప్రజల సేవ కోసం పూర్తి నిబద్ధతతో, కృషితో ముందుకు సాగుతానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు.

# గడివేముల విద్యార్థులు ప్రతిభ





**నంద్యాల, ఏప్రిల్ 15,(ప్రజా ప్రతిభ )**

తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో స్టేట్ రెండవ ర్యాంకు సాధించిన బి. శ్రీ భారతి మరియు ఆంధ్రలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో స్టేట్ మూడవ ర్యాంకు సాధించిన కే. త్రివేణి గడివేముల శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాల విద్యార్థినిల ప్రతిభ....

గడివేముల ఈనాడు రిపోర్టర్ బి శ్యాంసుందర్ రెడ్డి కుమార్తె బి శ్రీ భారతి గడివేముల శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాల నందు నర్సరీ నుండి పదవ తరగతి వరకు చదివి గత సంవత్సరం 10వ తరగతిలో 600కు గాను 587 మార్కు సాధించి గడివేముల మండల టాపర్గా నిలిచారు. ఈరోజు ఇంటర్ మొదటి సంవత్సరం వెలువడిన ఫలితాలలో తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ అ యాతి కాలేజీ నందు ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎం.పీ.సీ గ్రూపులో 470 మార్కులకు గాను 468 మార్కు సాధించి తెలంగాణ రాష్ట్రంలో స్టేట్ రెండవ ర్యాంకు సాధించారు. గడివేముల మండలం గని గ్రామానికి చెందిన కె రాముడు కుమార్తె కే త్రివేణి శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాలలో నర్సరీ నుండి పదవ తరగతి వరకు చదివి గత సంవత్సరం పదవ తరగతిలో 600 మార్కులకు గాను 573 మార్కులు సాధించి గడివేముల మండలంలో రెండో స్థానంలో నిలిచారు. ఆంధ్రలో ఈరోజు ఇంటర్ మొదటి సంవత్సరం వెలువడిన ఫలితాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కర్నూల్ చైతన్య కాలేజ్ నందు ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎం.పీ.సీ గ్రూప్లో 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్టేట్ మూడవ ర్యాంకు సాధించారు. తెలంగాణ రాష్ట్రంలో స్టేట్ రెండవ ర్యాంకు సాధించిన బి శ్రీ భారతి నీ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్టేట్ మూడవ ర్యాంకు సాధించిన కే త్రివేణి శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ ఎం రామేశ్వరరావు, మరియు పాఠశాల ఏవో ఎం రాఘవేంద్రరావు మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అభినందించారు.

# కొత్తవలస రాజన్నకోలనీ డంపింగ్ యార్డు తరలింపు కోసం జనసేన వినతిపత్రం



**శృంగవరపుకోట ఏప్రిల్ 15 ( ప్రజా ప్రతిభ -ఎం.రమణ )**


కొత్తవలస రాజన్నకోలనీ వాసులు డంపింగ్ యార్డు సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, ఆ యార్డును తక్షణమే తరలించాలని కోరుతూ జనసేన నాయకులు వబ్బిన సన్యాసి నాయుడు ఆధ్వర్యంలో బుధవారం ఏ.ఏ.ఎల్. మరియు ఎంపీ కి వినతిపత్రం సమర్పించారు.ఎంపీ శ్రీ భరత్ కొత్తవలస పర్యటనలో భాగంగా చింతలదిమ్మ రోడ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి కి, ఎంపీ శ్రీ భరత్ కి రాజన్నకోలనీ ప్రజలు డంపింగ్ యార్డ్ వల్ల ఎదుర్కొంటున్న ప్రమాదకర పరిస్థితులను వివరించారు.ఈ సందర్భంగా జనసేన నాయకులు వబ్బిన సన్యాసి నాయుడు ,వబ్బిన సత్యనారాయణ మాట్లాడుతూ, డంపింగ్ యార్డు కారణంగా తీవ్ర కాలుష్యం, దుర్వాసన, ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడుతున్న ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.దీనిపై స్పందించిన ఎంపీ శ్రీ భరత్ జిల్లా కలెక్టర్ తో మాట్లాడి డంపింగ్ యార్డుకు ప్రత్యామ్నాయ స్థలాన్ని కేటాయించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ,గోరపల్లి రవి కుమార్ ,గాలి అప్పారావు,మొగ్గ ప్రశాంత్, ఎవర్ని రామకృష్ణ, మొగ్గ బాను ప్రకాశ్, మొగ్గ నగేష్, ఎవర్ని సంతోష్, కొమ్మూరు రాజేశ్వరీ మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.ప్రజల సమస్యల పరిష్కారం కోసం జనసేన పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని, సమస్య పరిష్కారం అయ్యే వరకు పోరాటం కొనసాగుతుందని సన్యాసి నాయుడు స్పష్టం చేశారు.

# కళాకారుడు, రామబ్రహ్మం ఆచారి మృతి

### - రామబ్రహ్మం ఆచారి మృతి కళా రంగానికి తీరని లోటు
### - కళారాధన ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవి కృష్ణ
### - 5 దశాబ్దాలుగా నంద్యాలలో విక్టోరియా రీడింగ్ రూమ్ దగ్గర శ్రీరామ డ్రస్ కంపెనీ నిర్వాహకులు

**నంద్యాల, ఏప్రిల్ 15,(ప్రజా ప్రతిభ )**

నంద్యాల జిల్లా లో కళారాధన సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపక సభ్యుడు, నంద్యాల శ్రీరామ డ్రస్ కంపెనీ నిర్వాహకుడు,మూడు దశాబ్దాలుగా రెండు తెలుగు రాష్ట్రాలలో తెలుగు పద్య పౌరాణిక నాటకానికి విశిష్ట సేవలు అందించిన మేకప్ కళాకారుడు రామబ్రహ్మం ఆచారి ఇటీవల అనారోగ్యానికి గురై మంగళవారం హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగింది.గోపవరం గ్రామానికి చెందిన రామబ్రహ్మం ఆచారి మరియు తండ్రి శ్రీనివాస చారి, బాబాయ్ రామయ్య చారి, సోదరుడు బాలబ్రహ్మం ఆచారి శ్రీరామ అడ్రస్ కంపెనీ ద్వారా అనేక దశాబ్దాలుగా పద్య నాటక రంగానికి విశేష మైనటువంటి సేవలు అందించారు. 53 సంవత్సరాల వయసులోనే అకాల మృతి చెందిన రామబ్రహ్మం ఆచారి ఉత్తమ మేకప్ కు నంది పురస్కారం, కందుకూరి జిల్లా స్థాయి రంగస్థల పురస్కారం రాష్ట్ర ప్రభుత్వం నుండి అందుకున్నారు. వెంకటాచలం కాలనీలో ఉన్న రామబ్రహ్మం ఇంటి వద్ద కళారాధన ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవి కృష్ణ , కళారాధన సాంస్కృతిక సంస్థ సభ్యులతో కలిసి రామబ్రహ్మం పార్థివ శరీరానికి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ రామబ్రహ్మం ఆచారి నంద్యాల కళారాధన, కడప సవేరా ఆర్ట్స్,కర్నూలు లలిత కళా సమితి, రెండు తెలుగు రాష్ట్రాలలో అనేక నాటక, సాంస్కృతిక సంస్థలు ప్రదర్శించిన వేలాది పౌరాణిక పద్య నాటకాలకు,చారిత్రక నాటకాలకు అవసరమైన తెరలు కట్టడం,మైకులు, లైటింగ్ ఏర్పాటు చేయడం, పాత్రలకు అవసరమైన దుస్తులు,ఆభరణాలు సమకూర్చి,రంగస్థలం అలంకరణ చేసి,పాత్రోచితంగా ఆహార్యం ( మేకప్) అందించిన రూపశిల్పిగా చేసిన కళా సేవలు కళాకారుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచి పోతాయన్నారు.నంద్యాల కళారాధన సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో నంది నాటకోత్సవాలలో రవీంద్ర భారతి హైదరాబాదులో ప్రదర్శించిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి చరిత్ర ,నిజామాబాద్ లో ప్రదర్శించిన రావణ ధాన్యమాలి, పార్వతీ పరిణయం వంటి నాటకాలకు పాత్రల రూపశిల్పిగా అద్భుతమైన మేకప్ అందించి ఆయా నాటకాలు విజయవంతంగా ప్రదర్శించడానికి దోహదం చేసిన కళాకారుడు రామబ్రహ్మం ఆచారి అని డాక్టర్ రవి కృష్ణ తెలిపారు.



ఈ నాటకాలు కేవలం నంది నాటకోత్సవాలలోనే కాకుండా రాష్ట్రంలో అనేక ప్రాంతాలలో ప్రదర్శనలు ఇచ్చిన సమయంలో వీరు అందించిన కళా సేవలు మరువలేనివన్నారు.రామబ్రహ్మం మృతి కళా రంగానికి ముఖ్యంగా పౌరాణిక పద్య నాటకానికి తీరని లోటుగా మిగిలిపోతుందన్నారు.రామబ్రహ్మం ఆత్మకు శాంతి కలగాలని,వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని ఆ నటరాజును కళారాధన ప్రార్థిస్తున్నదని తెలిపారు.బుధవారం నంద్యాలలో నిర్వహించిన అంత్య క్రియలలో అధిక సంఖ్యలో హాజరైన కళాకారులు అశ్రు నయనాలతో వీడ్కోలు పలికారు.

# కొత్తవలసలో అన్నా క్యాంటీన్ ప్రారంభం





**శృంగవరపుకోట ఏప్రిల్ 15.(ప్రజా ప్రతిభ -ఎం.రమణ )**

నిరుపేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అన్నా క్యాంటీన్ ను బుధవారం కొత్తవలసలో అత్యంత వైభవంగా ప్రారంభించారు. సుమారు రూ. 61 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన ఈ నూతన అన్నా క్యాంటీన్ భవనాన్ని విశాఖ పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీ భరత్ స్థానిక ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి, కలెక్టర్ రాంసుందర్ రెడ్డి,దాసరి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ పొట్నూరు వెంకట రత్నాజీ కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు క్యాంటీన్‌లోని సౌకర్యాలను పరిశీలించి, నాణ్యమైన భోజనాన్ని అందించాలని నిర్వాహకులకు సూచించారు. నియోజకవర్గ కేంద్రంలో అత్యంత తక్కువ ధరకే పేదలకు భోజనం అందుబాటులోకి రావడంపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారుఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎంపీ శ్రీ భరత్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా, ఐదు రూపాయలకే శుభ్రమైన, రుచికరమైన ఆహారాన్ని అందించడం గర్వకారణంగా ఉందన్నారు. అనంతరం ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి మాట్లాడుతూ.. గతంలో అన్నా క్యాంటీన్లను మూసివేసి పేదల కడుపు కొట్టిన వారికి బుద్ధి చెబుతూ, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చిందన్నారు. శృంగవరపుకోట నియోజకవర్గంలో పేదవాడు ఆకలితో అలమటించకూడదన్నదే మా సంకల్పమని, ఈ అక్షయపాత్ర ద్వారా వేలాది మందికి లబ్ధి చేకూరుతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దాసరి కార్పొరేషన్ చైర్మన్ పొట్నూరు వెంకట రత్నాజీ, నియోజకవర్గ జనసేన ఇంచార్జీ ఒబ్బిన సత్యనారాయణ, కొత్తవలస ఏ ఎం సి చైర్మన్ చొక్కాకుల మల్లు నాయుడు, పి ఏ సి స్ చైర్మన్ మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల వెంకట రమణ రమణ, పార్లమెంట్ ఉపాధ్యక్షులు గోరపల్లి రాము, కార్యనిర్వహణ కార్యదర్శి నక్కరాజు చిన్నరాము, బీసీ సెల్ ఉపాధ్యక్షులు బొబ్బిలి అప్పారావు మాస్టర్, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎల్లపు సూరిబాబు, లాలం అర్జునరావు, విరోతు శివాజీ, జామి సూర్యనారాయణ, జామి కొండలరావు, తిక్కన పైడిరాజు, గొంప దుర్గా ఉమేష్, గొంప పోతు నాయుడు, గేదెల శ్రీనమ్మ, కోరుబిల్లి ఉపేంద్ర, కర్రి చంద్ర శేఖర్, జనసేన గోరపల్లి రవి కుమార్, ఏ ఎం సి డైరెక్టర్ మల్లివలస శ్రీను, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమంగా నిర్మిస్తున్న చెరువు మూసివేయాలి

**పరవాడ ఏప్రిల్ 15 (ప్రజా ప్రతిభ):**

సిపిఎం జిల్లా కార్యదర్శి జి కోటేశ్వరరావు డిమాండ్ విశాఖ ఫార్మా సిటీ వద్ద ఏలేరు కాలవను ఆనుకొని అనధికార చెరువు నిర్మాణాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. బుధవారం విశాఖ ఫార్మా సిటీ లిమిటెడ్ (రాంకీ) యాజమాన్యం చేస్తున్న బరితెగింపు చర్యలను తీవ్రంగా ఖండించారు అక్రమంగా నిర్మాణం చేస్తున్న చెరువును ఆయన గనిశెట్టి సత్యనారాయణతో కలిసి చెరువు ప్రాంతాన్ని పరిశీలించి అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాంకీ యాజమాన్యం బరితెగింపు చర్యలకు దిగిందని అన్నారు ఫార్మా సిటీలో అక్రమంగా నిర్మిస్తున్న చెరువును సిపిఎం బృందం సిఐటియు నాయకులు పర్యటించి ఇది అత్యంత ప్రమాదకరంగా నిర్మిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అనధికారికంగా గ్రీన్ బెల్ట్‌ను తొలగించి, ఫార్మా వ్యర్థ జలాల పాండ్లు నిర్మిస్తున్న ప్రభుత్వ అధికారులు సక్రమమైన పర్యవేక్షణ లేదని అన్నారుసంబంధిత అధికారులు పరిశీలించి ఆ నిర్మాణ పనులను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు ప్రస్తుతం కూడా నిర్మాణ పనులు కొనసాగుతున్నాయిఅన్నారు అయినప్పటికీ ప్రస్తుతం కూడా నిర్మాణ పనులు యథావిధిగా కొనసాగుతున్నాయి ఇది అత్యంత ఆందోళనకర అన్నారు. ప్రస్తుతం నిర్మిస్తున్న పాండ్‌కు సుమారు 100 మీటర్ల దూరంలో ఉన్న ఏలేరు కాలువ ద్వారా ప్రవహిస్తున్న గోదావరి నీరు కాలుష్యానికి గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని దీనివలన విశాఖ నగర ప్రజలకు స్టీల్ ప్లాంట్ వారికి మంచినీటి సమస్య ఏర్పడే అవకాశాలు ఉన్నాయి ప్రజల తీవ్రమైన జబ్బులు గురయ్యే ప్రమాదం పొంచి ఉన్నది. తాడి గ్రామానికి సమీపంలో ఈ నిర్మాణ పనులు చేపట్టారని అన్నారు రహదారి పక్కనే బహిరంగంగా గ్రీన్ బెల్టు ఏరియాలో అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాలను ఎందుకు ఆపడం లేదో అధికారుల సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు పర్యావరణ నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న చెరువును వెంటనే నిర్మాణ పనులను నిలిపివేయాలని కోటేశ్వరరావు గని శెట్టి డిమాండ్ చేశారు వెంటనే స్థల పరిశీలన చేపట్టాలి.అనధికార నిర్మాణాలను తక్షణమే నిలిపివేయాలి బాధ్యులపై చట్టపరమైన కఠినమైన చర్యలు తీసుకోవాలి.ప్రజల ఆరోగ్యం పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు



# శృంగవరపుకోట నియోజకవర్గ అభివృద్ధికి బాటలు

### - రూ.5.04 కోట్లతో రహదారి పనులకు శంకుస్థాపన

**శృంగవరపుకోట ఏప్రిల్ 15. (ప్రజాప్రతిభ -ఎం రమణ )**

శృంగవరపుకోట నియోజకవర్గ పరిధిలో మౌలిక సదుపాయాల కల్పన, రవాణా వ్యవస్థ బలోపేతమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని స్థానిక ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి పేర్కొన్నారు. బుధవారం నియోజకవర్గంలోని పలు ప్రధాన రహదారుల అభివృద్ధి పనులకు గౌరవ విశాఖ పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్ తో కలిసి ఆమె ఘనంగా శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే లలితకుమారి మాట్లాడుతూ, నియోజకవర్గ అభివృద్ధిలో నేడు మరో రెండు కీలక మైలురాళ్లను అధిగమించామని తెలిపారు. రూ. 3 కోట్ల 2 లక్షల నాబార్డు నిధులతో సబ్బవరం – కొత్తవలస – కె.కోటపాడు రహదారి నిర్మాణానికి శ్రీకారం చుట్టామని, ఈ రోడ్డు పూర్తయితే ఈ ప్రాంత రవాణా ముఖచిత్రం మారిపోతుందని ధీమా వ్యక్తం చేశారు.అనంతరం, విజయనగరం – భీమసింగి – కొత్తవలస రహదారిలో భాగంగా భీమాలి గ్రామం నుండి కొత్తవలస జంక్షన్ వరకు సుమారు రూ. 2 కోట్ల 2 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వ హయాంలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని, నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని ప్రధాన రహదారులతో అనుసంధానించడమే తమ ప్రాధాన్యతని వివరించారు.నియోజకవర్గ ప్రజలకు మెరుగైన ప్రయాణ సౌకర్యాలు కల్పించేందుకు, ప్రతి పల్లెను అభివృద్ధి పథంలో నడిపించేందుకు నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో దాసరి కార్పొరేషన్ చైర్మన్ పొట్నూరు వెంకట రత్నాజీ, నియోజకవర్గ జనసేన ఇంచార్జీ ఒబ్బిన సత్యనారాయణ, కొత్తవలస ఏ ఎం సి చైర్మన్ చొక్కాకుల మల్లు నాయుడు, పి ఏ సి స్ చైర్మన్ మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల వెంకట రమణ రమణ, పార్లమెంట్ ఉపాధ్యక్షులు గోరపల్లి రాము, కార్యనిర్వహణ కార్యదర్శి నక్కరాజు



చిన్నరాము, బీసీ సెల్ ఉపాధ్యక్షులు బొబ్బిలి అప్పారావు మాస్టర్, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎల్లపు సూరిబాబు, కోరుపోలు అప్పారావు, లాలం అర్జునరావు, విరోతు శివాజీ, జామి సూర్యనారాయణ, జామి కొండలరావు, తిక్కన పైడిరాజు, గొంప దుర్గా ఉమేష్, గొంప పోతు నాయుడు, గేదెల శ్రీనమ్మ, కోరుబిల్లి ఉపేంద్ర, కర్రి చంద్ర శేఖర్, జనసేన గోరపల్లి రవి కుమార్, డైరెక్టర్ మల్లివలస శ్రీను, అధికారులు మరియు కూటమి పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# శరవేగంగా కొత్తవలస రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు

**- అమృత్ భారత్ అభివృద్ధి పనులను పరిశీలించిన ఎంపీ శ్రీ భరత్, ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి**

శృంగవరపుకోట ఏప్రిల్ 15.( ప్రజా ప్రతిభ- ఎం. రమణ )





అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద కొత్తవలస రైల్వే స్టేషన్‌ను అత్యున్నత ప్రమాణాలతో ఆధునీకరిస్తున్నట్లు ఎంపీ శ్రీ భరత్ తెలిపారు.కొత్తవలస రైల్వేస్టేషన్ పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో కలిసి నిర్మాణ పనుల పురోగతిపై చర్చించిన ఎంపీ, ఎమ్మెల్యే, ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పనులను శరవేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకం ద్వారా ఈ స్టేషన్ రూపురేఖలు త్వరలోనే పూర్తిస్థాయిలో మారిపోనున్నాయని వారు పేర్కొన్నారు.ఈ ఆధునీకరణ పనుల్లో భాగంగా అత్యాధునిక హంగులతో నూతన స్టేషన్ భవన నిర్మాణం, ప్రయాణికుల రాకపోకల కోసం కొత్త ఫుట్‌ఓవర్ బ్రిడ్జి, మరియు ప్లాట్‌ఫారాల విస్తరణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయని అధికారులు ఎంపీ, ఎమ్మెల్యేలకు వివరించారు. ముఖ్యంగా వృద్ధులు, దివ్యాంగుల సౌకర్యార్థం ప్రత్యేకంగా లిఫ్టులను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. నిర్ణీత గడువులోగా పనులన్నీ పూర్తి చేసి, మెరుగైన వసతులతో కూడిన స్టేషన్‌ను ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురావడమే తమ లక్ష్యమని, ఇందుకోసం నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని ఎంపీ శ్రీభరత్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో దాసరి కార్పొరేషన్ చైర్మన్ పొట్నూరు వెంకట రత్నాజీ, నియోజకవర్గ జనసేన ఇంచార్జీ ఒబ్బిన సత్యనారాయణ, కొత్తవలస ఏ ఎం సి చైర్మన్ చొక్కాకుల మల్లు నాయుడు, పి ఏ సి స్ చైర్మన్ మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల వెంకట రమణ రమణ, పార్లమెంట్ ఉపాధ్యక్షులు గోరపల్లి రాము, కార్యనిర్వహణ కార్యదర్శి నక్కరాజు చిన్నరాము, బీసీ సెల్ ఉపాధ్యక్షులు బొబ్బిలి అప్పారావు మాస్టర్, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎల్లపు సూరిబాబు, కోరుపోలు అప్పారావు, లాలం అర్జునరావు, విరోతు శివాజీ, జామి సూర్యనారాయణ, జామి కొండలరావు, తిక్కన పైడిరాజు, గొంప దుర్గా ఉమేష్, గొంప పోతు నాయుడు, గేదెల శ్రీనమ్మ, కోరుబిల్లి ఉపేంద్ర, కర్రి చంద్ర శేఖర్, జనసేన గోరపల్లి రవి కుమార్, ఏ ఎం సి డైరెక్టర్ మల్లివలస శ్రీను, అధికారులు మరియు రైల్వే అధికారులు, కూటమి పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశాఖ నాలుగో పట్టణ లా అండ్ ఆర్డర్ సర్కిల్‌కు కొత్త సీఐగా బాధ్యతలు స్వీకరించిన సిహెచ్ రాజేష్



విశాఖ బ్యూరో సత్య, ఏప్రిల్ 15 (ప్రజా ప్రతిభ):

సిటీ వీఆర్ కార్యాలయం నుంచి నాలుగో పట్టణ లా అండ్ ఆర్డర్ విభాగానికి బుధవారం ముఖ్యమైన మార్పులు చోటుచేసుకున్నాయి. 2009 బ్యాచ్‌కు చెందిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) సిహెచ్ రాజేష్ బుధవారం నాలుగో పట్టణ లా అండ్ ఆర్డర్ సీఐగా అధికారికంగా పదవి బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. నగరంలో చట్టం మరియు శాంతి భద్రతలను కాపాడటంలో కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజల సహకారం కూడా అవసరమని పేర్కొన్నారు.అధికారులు, సహచర సిబ్బంది సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీఐ సిహెచ్ రాజేష్ కి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త బాధ్యతల్లో ఆయన సమర్థవంతంగా పనిచేసి, విభాగాన్ని మరింత బలోపేతం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఇంటర్‌లో మెరిసిన కస్తూర్బా పాఠశాల విద్యార్థులు



వరరామచంద్రపురం, ఏప్రిల్ 15(ప్రజా ప్రతిభ ):







బుధవారం విడుదలైన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలలో వి ఆర్ పురం మండలం రేఖపల్లి వద్ద నున్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం 100 శాతం ఫలితాలు సాధించి అగ్ర స్థానంలో నిలిచింది. ఈ పాఠశాల నుంచి మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూప్ 36మంది పరీక్షలు రాయగా 36 మందీ ఉత్తీర్ణత సాధించారు. అలాగే రెండో సంవత్సరం ఎంపీసీ గ్రూప్ 28 మంది పరీక్షలు రాయగా 28 మంది ఉత్తీర్ణత సాధించారు.ఈ పాఠశాల కు చెందిన వి. సుచిత్ర 1000 మార్కులకు గాను 921 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. అలాగే వి. పోషమ్మ 917 మార్కులు, ఎం. తేజ శ్రీ 887 మార్కులు సాధించి వరుస గా ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచారు. కాగా ఇంటర్ లో 28 మంది కి గాను 28 మంది ఉత్తీర్ణత తో 100 శాతం ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ వెంకమ్మ తెలిపారు. ప్రథమ సంవత్సరం లో ఐ. భవ్య జోష్నా ఎంపీసీ 470మార్కులకు గాను 447 మార్కులు సాధించడం జరిగింది. అలాగే పి. నాగలక్ష్మి 444మార్కులు,యస్. మమత 421 మార్కులు సాధించి వరుస గా ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచారు.కాగా ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేసిన అధ్యాపకులు ప్రిన్సిపాల్ అభినందించారు .ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు ఉండవల్లి గాంధీ బాబు కేజీబీవీ స్కూల్ ని సందర్శించారు. అలాగే ఇంటర్ లో ఎక్కువ మార్కులు వచ్చిన విద్యార్థినులు అభినందించారు.

## చింతూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉత్తమ ఫలితాలు

**-అధ్యాపకులను, విద్యార్థులను కొనియాడిన ప్రిన్సిపాల్ రమేష్ బాబు**



పెద్దరాపు .సాయి మేఘన 1000/914



కుంజా . కళ్యాణి 1000/962

చింతూరు, ఏప్రిల్ 15(ప్రజా ప్రతిభ)

చింతూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మార్చి 2026 లో రాసిన ఇంటర్ పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించిందని కళాశాల ప్రిన్సిపాల్ కే. రమేష్ బాబు తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 209 విద్యార్థులు పరీక్షలు రాయగా అందులో 110 మంది ఉత్తీర్ణత సాధించారని,మొదటి సంవత్సరం ఉత్తీర్ణత శాతం 53% గా వచ్చిందని, అదేవిధంగా ఇంటర్ ద్వితీయ సంవత్సరానికి గాను మొత్తం 165 మంది పరీక్షలు రాయగా అందులో 91 మంది ఉత్తీర్ణత సాధించి 55 శాతం ఉత్తమ ఫలితాలు సాధించడం జరిగిందని తెలిపారు. మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూప్ చెందిన ఎస్. హర్షవర్ధన్ 470 మార్కులు గాను 406 మార్కులు సాధించి 86%తో ఎంపీసీ గ్రూప్ టాపర్ గా, అలాగే మొదటి సంవత్సరం బైపిసి గ్రూపు చెందిన టి.అమల 455 మార్కులకు గాను 366 మార్కులు సాధించి 79 శాతంతో గ్రూప్ టాపర్ గా నిలిచారని పేర్కొన్నారు.అదేవిధంగా ద్వితీయ సంవత్సరం బైపిసి గ్రూపు చెందిన కుంజ కళ్యాణి 1000 మార్కులు గాను 962 మార్కులు సాధించి 96% గాను, ఎంపీసీ గ్రూపుకు చెందిన పి సాయి మేఘన 1000 మార్కులు గాను 914 మార్గాలు సాధించి 91%తో బైపీసీ గ్రూప్ టాపర్గా నిలిచారు.ఇటువంటి ఉత్తమ ఫలితాలు సాధించడానికి కళాశాల అధ్యాపకులు చాలా శ్రమించారని, వారు విద్యార్థుల భవిష్యత్ కోసం వారి చేసిన కృషి ఫలితమే ఈ రిజల్ట్స్ అని ప్రిన్సిపాల్ అధ్యాపకులకు అభినందనలు తెలియజేసారు. అదేవిదంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో బోటనీ అధ్యాపకులు పప్పుల రాము, గణితం అధ్యాపకులు శివ తదితరులు పాల్గొన్నారు.

## నిమ్మలపాలెం జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

**- అక్కడికక్కడే ఇద్దరు మృతి, మరో ఇద్దరికి గాయాలు**

అల్లూరి జిల్లా గూడెం కొత్త వీధి ఏప్రిల్ 15 ప్రజా ప్రతిభ







అల్లూరిజిల్లా లో నిర్మిస్తున్న జాతీయ రహదారి వరుస ప్రమాదాలతో ప్రయాణికులను వణికిస్తోంది. ముఖ్యంగా పెదవలస చింతపల్లి మధ్య జాతీయ రహదారిలో జరిగిన ప్రమాదాల్లో అధికశాతం మంది ప్రాణాలు కోల్పోతున్నారు. పోలీసు అధికారులు అవగాహన కల్పిస్తున్నా రోడ్డు ప్రమాదాలు ఆగడం లేదు. తాజాగా జికె వీధి మండలం నిమ్మలపాలెం సమీపంలోని జాతీయ రహదారిపై మంగళవారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. నేరెల బంధ గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు చింతపల్లి వైపు నిమ్మలపాలెం వద్ద ఆగి ఉన్న ఇద్దరు గిరిజనులను ఢీకొట్టింది. ఈ ఘటనలో పెదవలస గ్రామానికి చెందిన దేశగిరి కిషోర్ కుమార్, వనభలింగం గ్రామానికి చెందిన చిలకల అబ్రహం అక్కడికక్కడే చనిపోయారు. ఈ ప్రమాదానికి కారణమైన నేరేల్లబంద యువకులు తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు జీకే వీధి ఎస్ఐ సురేష్ తెలిపారు. విచారణ చేపట్టి బాదులపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మృతదేహాలను చింతపల్లి ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు.

## కోలికిపాలెంలో రూ. 27.50 లక్షలతో 'ఇంటింటికీ కుళాయి' పథకం ప్రారంభం

**- పాల్గొన్న ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి**





శృంగవరపుకోట,ఏప్రిల్ 15. (ప్రజా ప్రతిభ -ఎం.రమణ )

వేపాడ మండలంలోని పీలుపర్తి పంచాయతీ, కోలికిపాలెం గ్రామంలో జలజీవన్ మిషన్ నిధులతో నిర్మించిన 'ఇంటింటికీ కుళాయి' పథకాన్ని బుధవారం ఘనంగా ప్రారంభించారు. సుమారు రూ. 27.50 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకును విశాఖ పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీ భరత్, ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ప్రతి పల్లెకు, ప్రతి ఇంటికి రక్షిత మంచినీటిని అందించడమే జలజీవన్ మిషన్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. మారుమూల గ్రామాల్లో సైతం ప్రజలు తాగునీటి కోసం ఇబ్బంది పడకుండా ఈ పథకం ఎంతగానో దోహదపడుతుందన్నారు.ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి మాట్లాడుతూ, ఎస్.కోట నియోజకవర్గ అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని, ముఖ్యంగా మహిళల నీటి కష్టాలను తీర్చేందుకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గంలోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడమే కాకుండా, కొత్త మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు వెచ్చిస్తున్నామని వివరించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గొంప వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి కోట్యాడ రమణ మూర్తి, ఉపాధ్యక్షులు పోతల వెంకటరమణ, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్తవలస కేజీబీవీలో కంప్యూటర్ ల్యాబ్, అదనపు గదుల ప్రారంభోత్సవం





శృంగవరపుకోట ఏప్రిల్ 15.( ప్రజా ప్రతిభ -ఎం.రమణ )

తుమ్మికాపల్లి వద్ద ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో విద్యార్థినులకు మెరుగైన విద్యా వసతులు అందుబాటులోకి వచ్చాయి. సుమారు రూ. 30.50 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన కంప్యూటర్ ల్యాబ్‌ను, అదనపు తరగతి గదులను బుధవారం విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్, స్థానిక ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు శిలాఫలకాలను ఆవిష్కరించి, కంప్యూటర్ ల్యాబ్‌ను పరిశీలించారు. అనంతరం విద్యార్థినులను ఉద్దేశించి వారు మాట్లాడారు. గ్రామీణ ప్రాంత విద్యార్థినులు సాంకేతిక రంగంలో రాణించేందుకు ఈ ల్యాబ్ ఎంతో దోహదపడుతుందని, డిజిటల్ విద్య ద్వారా ప్రపంచంతో పోటీ పడాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, విద్యాశాఖ అధికారులు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.ఎంపీ శ్రీ భరత్ మాట్లాడుతూ.. ఈరోజు తుమ్మికాపల్లి కేజీబీవీ లో ఈ ఆధునిక వసతులను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. నేటి యుగం సాంకేతిక యుగం. కేవలం పుస్తక జ్ఞానమే కాకుండా, కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్నప్పుడే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని చెప్పారు. ప్రధాని మోదీ ఆకాంక్షించిన డిజిటల్ ఇండియా లక్ష్యం నెరవేరాలంటే, అది గ్రామీణ ప్రాంతాల నుండే ప్రారంభం కావాలని ఆకాంక్షించారు. విశాఖ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి అత్యాధునిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు, ముఖ్యంగా ఆడపిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్యా సౌకర్యాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమన్నారు. తుమ్మికాపల్లిలోని మన కేజీబీవీ విద్యార్థినులు గతంలో ఎదుర్కొన్న గదుల కొరతను తీర్చడంతో పాటు, వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కంప్యూటర్ ల్యాబ్‌ను ఏర్పాటు చేశామని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో విద్యా రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. నియోజకవర్గంలోని ప్రతి పేద విద్యార్థికి నాణ్యమైన చదువు అందే వరకు ఈ కృషి కొనసాగుతుందని స్పష్టం చేశారు. విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, ఉన్నత చదువుల్లో రాణించి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో దాసరి కార్పొరేషన్ చైర్మన్ పొట్నూరు వెంకట రత్నాజీ, నియోజకవర్గ జనసేన ఇంచార్జీ ఒబ్బిన సత్యనారాయణ, కొత్తవలస ఏ ఎం సి చైర్మన్ చొక్కాకుల మల్లు నాయుడు, పి సి ఏ స్ చైర్మన్ మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల వెంకట రమణ రమణ, పార్లమెంట్ ఉపాధ్యక్షులు గోరపల్లి రాము, కార్యనిర్వహణ కార్యదర్శి నక్కరాజు చిన్నరాము, బీసీ సెల్ ఉపాధ్యక్షులు బొబ్బిలి అప్పారావు మాస్టర్, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎల్లపు సూరిబాబు, కోరుపోలు అప్పారావు, లాలం అర్జునరావు, విరోతు శివాజీ, జామి సూర్యనారాయణ, జామి కొండలరావు, తిక్కన పైడిరాజు, గొంప దుర్గా ఉమేష్, గొంప పోతు నాయుడు, గేదెల శ్రీనమ్మ, కోరుబిల్లి ఉపేంద్ర, కర్రి చంద్ర శేఖర్, జనసేన గోరపల్లి రవి కుమార్, ఏ ఎం సి.డైరెక్టర్ మల్లివలస శ్రీను, అధికారులు మరియు స్కూల్ సిబ్బంది విద్యార్థులు, కూటమి పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమ కట్టడాలను ప్రోత్సహిస్తున్న అరకు పంచాయతీ సెక్రటరీ పై చర్యలు తీసుకోవాలి

**-ఆదివాసీ గిరిజన సంఘం డుంబ్రిగూడ మండల నాయకులు పాంగి. సురేష్ కుమార్**

**- మండల కార్యదర్శి తామర్ల సూర్యనారాయణ డిమాండ్**



ఆలూరి జిల్లా/డుంబ్రిగూడ,ఏప్రిల్15(ప్రజా ప్రతిభ)

డుంబ్రిగూడ మండలం, అరకు గ్రామ పంచాయతీ అరకు సంతబయలు నేషనల్ హైవే రోడ్డు కు ఇరువైపుల దర్జాగా గిరిజనేతరులు అక్రమ కట్టడాలు నిర్మాణం చేసుకుంటున్నారనీ చెప్పారు. కాసులకు కక్కుర్తి పడి ఇష్టానుసారంగా పంచాయతీ అనుమతులు బినామీ పేర్లతో జారీ చేస్తున్నారని మండిపడ్డారు.గ్రామ కంఠం, అలాగే ప్రభుత్వ స్థలాలు కబ్జా కు గురవతుందనీ చెప్పారు. ఇప్పటికే ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురైందనీ చెప్పారు. గిరిజన చట్టాలు, హక్కులు కాపాడావలసిన ప్రభుత్వ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం వెనుకాల అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. 1/70,చట్టం, పీసా చట్టాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ , ఐటిడిఏ ప్రోజెక్ట్ అధికారులు వెంటనే జోక్యం చేసుకోని పంచాయతీ సెక్రటరీ, వీఆర్వో పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. లేకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## క్రీడలతో శారీరక, మానసిక ఆరోగ్యం

**- కొట్రగోంధీ గ్రామంలో వాలీ బాల్ టోర్నమెంట్ని ప్రారంభించిన**

**- వైసీపీ యువ నాయకులుపాంగి నరసింగరావు .**





ఆలూరి జిల్లా/డుంబ్రిగూడ, ఏప్రిల్ 15(ప్రజా ప్రతిభ)

డుంబ్రిగుడ మండలం సొవ్వ పంచాయితీ కొట్రగోంధీ గ్రామంలో సమ్మర్ వాలీ బాల్ టోర్నమెంట్ గ్రామ యువకులు నిర్వహిస్తున్నారు. టోర్నమెంట్ ప్రారంభానికి గ్రామ యువకులుడమేనేజ్మెంట్ పిలుపు మేరకు ముక్య అతిథిగా అరకు నియోజకవర్గం వైసీపీ యువ నాయకులు పాంగి నరసింగరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా టోర్నమెట్ మొదటి మ్యాచ్ సిమిలిగుడ, గొందివలస టీమ్లకు టాస్ వియిపించి, ఇరు టీమ్ల సభ్యులకు ఆల్ ది బెస్ట్ చెప్పి, టోర్నమెంట్ని ప్రారంభించడం జరిగింది. అనంతరం క్రీడాకారులతో మాట్లాడుతూ క్రీడాలతో శారీరకడమానసిక ఆరోగ్యం కలుగుతుందని అన్నారు. యువత క్రీడాలో రాణించాలని అందరిలోనూ క్రీడా స్ఫూర్తిని నింపాలని సూచించారు. యువకులకు మా నుంచి ఎప్పుడు సహకారం ఉంటుందని స్పష్టం చేస్తూ వారికి ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో సొవ్వ పంచాయితీ వైసీపీ బూత్ ఇంచార్జీ కినుబుడ్డి రఘునాథ్ డుంబ్రిగుడ మండల వైసీపీ కార్యవర్గ సభ్యులు తామర్ల బాలకృష్ణ మేనేజ్మెంట్ సభ్యులు కే.నాగేష్, గోపాల్, సాంబ మరియు పంచాయతీ యువకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్ టాపర్, సల్లంగి తనుశ్రీ

**- అభినందించిన కళాశాల ప్రిన్సిపల్, గౌరీ ప్రసాద్,**

అల్లూరి జిల్లా జిమాడుగుల ఏప్రిల్ 15 ప్రజా ప్రతిభ

జి మాడుగుల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బైపిసి రెండవ సంవత్సరం విద్యనభ్యసిస్తూ 2025- 26 విద్యా సంవత్సరానికి సంబంధించి పరీక్షల ఫలితాల్లో చల్లంగి తనుశ్రీ 871 మార్కులతో టాపర్ గా నిలిచిందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గౌరీ ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనుశ్రీ ఈ ఏడాది ఇంటర్ ఫలితాలు 1000కి 871 మార్కులు సాధించి కళాశాలకు టాపర్ గా నిలవడం ఎంతో అభినందనీయమని ఆయన తెలిపారు.




# అబ్దుల్ కలాం పాఠశాలలో గ్రాడ్యుయేట్ డే వేడుకలు

**- మంచి కార్యక్రమాలు బాలల భవిష్యత్తుకు పునాది**

**- పిల్లల పట్ల స్నేహపూర్వకంగా మెలగాలి**

**- రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు గాంధీబాబు**

**అందరిని అలరించిన చిన్ని గ్రాడ్యుయేట్ల డ్రెస్ కోడ్**



వరరామచంద్రపురం, ఏప్రిల్ 15 (ప్రజా ప్రతిభ ):

పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు బాల్యంలో నిర్వహించే ఇటువంటి ప్రోత్సాహక కార్యక్రమాలే పునాది అని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు ఉండవల్లి గాంధీబాబు అన్నారు. స్థానిక అబ్దుల్ కలాం పాఠశాలలో ఘనంగా నిర్వహించిన 'గ్రాడ్యుయేట్ డే' వేడుకలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు ఉండవల్లి గాంధీ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఉండవల్లి గాంధీబాబు మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపేందుకు, వారు పాఠశాలకు ఉత్సాహంగా రావడానికి ఇలాంటి వేడుకలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు.

**తల్లి ఒడి - మొదటి పాఠశాల:**

పిల్లల ఎదుగుదలలో తల్లిదండ్రుల పాత్రను వివరిస్తూ ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. "ప్రతి బిడ్డకు ఇల్లే మొదటి పాఠశాల, తల్లి ఒడి మొదటి గురువు. పిల్లలకు అన్ని వసతులు కల్పిస్తున్నాం కదా అని వారిని ఇష్టానుసారంగా వదిలేయకూడదు. ప్రతిరోజూ పాఠశాలలో ఏం నేర్చుకున్నారు? ఏయే కార్యక్రమాల్లో పాల్గొన్నారు? అన్న విషయాలను అడిగి తెలుసుకోవాలి. వారి చిన్న చిన్న విజయాలను అభినందిస్తూ మార్గదర్శకులుగా నిలవాలి" అని పిలుపునిచ్చారు.

**బాల్య వివాహాలు - సామాజిక శాపం:**

చిన్న వయసులోనే పిల్లలకు వివాహాలు చేసి వారి భవిష్యత్తును అంధకారం చేయవద్దని ఆయన హెచ్చరించారు. బాల్య వివాహాల వల్ల శారీరక, మానసిక ఎదుగుదల కుంటుపడుతుందని, చదువుకోవాల్సిన వయసులో వారిపై అదనపు భారం వేయడం నేరమని గుర్తుచేశారు. బాలలు తమ హక్కులను తెలుసుకుని, ఉన్నత శిఖరాలను అధిరోహించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. పాఠశాల కరస్పాండెంట్ సాదిద్ మాట్లాడుతూ తమ విద్యాలయం లో ఉన్నత ప్రమాణాల తో విద్యాబుద్ధులు నేర్పి "విద్య అనేది కేవలం ఉద్యోగం కోసం మాత్రమే కాదని , మన వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే గొప్ప సాధనం. మీరు నేర్చుకున్న జ్ఞానం మీ జీవితాన్ని మాత్రమే కాకుండా సమాజాన్ని కూడా మారుస్తుంది" అని అన్నారు.సీనియర్ లెక్చరర్ ఎల్. ఎస్. ఆర్. మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణ, కృషి, లక్ష్యసాధన ముఖ్యమని పేర్కొన్నారు. "విఫలమైతే భయపడకండి, ప్రతి ఓటమి ఒక పాఠం. మీరు మీ లక్ష్యాలపై దృష్టి పెట్టి కష్టపడితే విజయం తప్పకుండా మీ సొంతమవుతుంది" అని ప్రోత్సహించారు.భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదిగి దేశాభివృద్ధికి తోడ్పడాలని, తల్లిదండ్రులు మరియు గురువుల విలువలను ఎప్పటికీ మరవకూడదని సూచించారు. ఈ కార్యక్రమం లో చిన్న పిల్లలకు పెద్ద వారికి స్నాతకోత్సవం లో పట్టా ప్రధానం చేసినట్టు వారికీ సర్టిఫికెట్లు అందజేశారు.ఈ ఉత్సవం ఆహుతులను అలరించింది. ప్రధాన ఉపాధ్యాయులుమాదిరెడ్డి లక్ష్మి ఆధ్వర్యంలోని నిర్వహించిన ఈ కార్యక్రమం లో ?చిన్నారి విద్యార్థుల ప్రదర్శనలు, గ్రాడ్యుయేషన్ వేడుకలతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అయిదు కిలోమీటర్ల రహదారి కోసం గిరిజనుల శ్రమదానం

**- వెంటనే రోడ్డు మంజూరు చేయాలని గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు మణుగూరు బాబుజీ డిమాండ్**

అల్లూరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 15 ప్రజా ప్రతిభ





అల్లూరి జిల్లా పెదబయలు మండలం కుంతుర్ల పంచాయతీ లో మారుమూల కిండలం గ్రామం నుంచి దొండగరువు వరకు అయిదు కిలోమీటర్లు వరకు రోడ్డు కావాలని గ్రామస్తులు గతేడాది నుంచి డిమాండ్ చేస్తునే ఉన్నారు. అయినా అధికారులు పట్టించుకోకపోవడంతో గిరిజనులే శ్రమదానం చేసి రోడ్డు బాగు చేసుకుంటున్నారు. గతం లో అనేక సార్లు స్పందన లో వినతులు సమర్పించిన, ఎండార్స్మెంట్ కాపీ ఇవ్వడమే తప్పా రోడ్డు చేయట్లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు మణుగూరు బాబూజీ మాట్లాడుతూ ..మొయ్యలగుమ్మి మెయిన్ రోడ్డు నుంచి కిండలం వరకు తారు రోడ్డు ఉన్నప్పటికీ కిండలం నుంచి అయిదు కిలోమీటర్లు దూరంగా ఉన్నా సీమనేరోడి విధి మీదుగా దొండగరువు కి మాత్రం ఎటువంటి రహదారి సదుపాయం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. ప్రభుత్వాలు పట్టించుకోక రెండు రోజులు గ్రామస్తులు శ్రమదానంతో రహదారి నిర్మించుకున్నారు. గ్రామంలో సుమారుగా ముప్పై గృహాలు ఉండే ఈ వీధికి రహదారి లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నమ్మన్నారు. అంతేకాకుండా మద్దిగరువు మార్కెట్, పాడేరు, జి మాడుగుల వెళ్లి నిత్యవసర సరుకులు, రేషన్ ఈ మార్గనే నడుచుకుని వెళ్లి తెచ్చుకుంటున్నామన్నారు. గర్భిణీ స్త్రీలు, ఆరోగ్యం బాగులేకపోయినా సమయానికి అంబులెన్సు రాలేక కిండలం వద్దకు మెయిన్ రోడ్డు వరకు డోలిమోతాలతో తీసుకెళ్తున్నమ్మన్నారు, చిన్న వర్షం పడిన ఈ రహదారి గుండా నడవలేకపోతున్నమని అంటున్నారు. కనీసం గృహాలు నిర్మించుకోవాలన్నా సిమెంట్, ఇసుక, ఇటుకలు వంటివి కిందకి మరొక కూలి ఇచ్చి గుర్రాలతో మోసుకెళ్తున్నామని కావున తక్షణమే మా కిండలం నుంచి సీమనేరడి మీదుగా దొండగరువు గ్రామం వరకు రహదారి నిర్మాణం మంజూరు చేయాలనీ గ్రామస్తులు ప్రభుత్వానికిడిమాండ్ చేస్తున్నారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కిముడు శాస్త్రి బాబు, సర్భంనాయుడు, మత్యరాజు, గంగరాజు (పెసా ) మహేష్, సన్యాసి నాయుడు, చిరు, చందు, చిన్నలదొర, బాలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆకలి తీర్చేందుకు 'అన్న క్యాంటీన్'

# రూ.5 లకే పోషకాహార భోజనం

**- గిరి ప్రాంత ప్రజలకు అన్నపూర్ణ సేవలు.**

**- రూ.61 లక్షలతో నిర్మించిన అన్నా క్యాంటీన్ నూతన భవనాన్ని ప్రారంభించిన మంత్రి గుమ్మడి సంధ్యారాణి**







అల్లూరి జిల్లా బ్యూరో(పాడేరు, )ఏప్రిల్ 15 :

గిరిజన ప్రాంత ప్రజల, పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అన్న క్యాంటీన్ సేవలు పాడేరు గిరి శిఖర ప్రాంతంలో అందుబాటులోకి వచ్చాయని, పురపాలక మరియు పట్టణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పాడేరు పాత బస్టాండ్ రైతు బజార్ ప్రాంగణంలో రూ. 61 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన అన్న క్యాంటీన్ భవనాన్ని రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు మరియు అల్లూరి జిల్లా ఇంచార్జ్ మంత్రితో పాటు జిల్లా కలెక్టర్ నిషాంతి. టి, జిల్లా జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి, జీసీసీ చైర్మన్ తో కలిసి మంత్రి బుధవారం ఉదయం అన్న క్యాంటీన్ ప్రారంభించారు. ఈ క్యాంటీన్ ద్వారా పేద ప్రజలకు అత్యల్ప ధరకే భోజనం, కేవలం రూ.5/- లకే నాణ్యమైన, రుచికరమైన మరియు పరిశుభ్రమైన భోజనాన్ని ప్రభుత్వం ఈ క్యాంటీన్ ద్వారా అందిస్తోందని,అన్నపూర్ణ సేవలు కూలీలు, నిరుపేదలు, మరియు దూర ప్రాంతాల నుండి వచ్చే గిరిజనులకు ఈ పథకం ఒక వరమని మంత్రి పేర్కొన్నారు.ప్రభుత్వ లక్ష్యంగా పేదవాడి ఆకలిని గుర్తించి, పౌష్టికాహారాన్ని తక్కువ ధరకే అందించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు.కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ.. "గతంలో మాదిరిగానే మళ్ళీ పేద ప్రజల ముంగిటకు అన్నపూర్ణ సేవలను తీసుకువచ్చాం. ముఖ్యంగా పాడేరు వంటి ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న పేదలకు ఈ రూ.5 భోజనం ఎంతో ఊరటనిస్తుందని, పారదర్శకతతో, నాణ్యతతో ఈ సేవలు నిరంతరం కొనసాగుతాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం ప్రభుత్వ అనుమతులతో విశాఖపట్నం హరే కృష్ణ ఫౌండేషన్ వారు వి ఎస్ కె శర్మ జోనల్ కో ఆర్డినేటర్ పర్యవేక్షణలో ప్రజలకు అందుబాటులో ఈ భోజన సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతిరోజు 350 మంది పేదవారికి ఈ కార్యక్రమం ద్వారా భోజనం అందుతుందని తెలిపారు. ప్రారంభోత్సవం ఆనంతరం మంత్రి , జిల్లా కలెక్టర్ , జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా పేదవారికి భోజనం వడ్డించి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిషాంతి. టి, జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీ పూజ, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఆదిత్య వర్మ, జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్,మాజీ శాసన సభ్యురాలు గిడ్డి ఈశ్వరి, ట్రైకార్ డైరెక్టర్ కె కృష్ణారావు, జిసిసి డైరెక్టర్ బోర్ర నాగరాజు స్థానిక ప్రజాప్రతినిధులు, పురపాలక శాఖ అధికారులు మరియు గిరిజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# శ్రీ రూపులమ్మ 136వ జాతర మహోత్సవాలు

**ప్రత్తిపాడు/తుని, ఏప్రిల్ 15 (ప్రజా ప్రతిభ):**

ఏలేశ్వరంలో గ్రామ దేవత శ్రీ రూపులమ్మ అమ్మవారి 136వ జాతర మహోత్సవాలను ఈ నెల 16,17 తేదీలలో అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.జాతర మహోత్సవాలను నానిశెట్టి నారాయణరావు మెమోరియల్,నానిశెట్టి చారిటబుల్ ట్రస్ట్,మౌంట్ కార్మెల్ స్కూల్ (కాకినాడ)ఆధ్వర్యంలో వివేకానంద సేవా సమితి సమక్షంలో నిర్వహించబడుతున్నాయి.గరగ నృత్యములు,శక్తి వేషములు,పల్లవి ఆర్కెస్ట్రా,తీన్మార్ బ్యాండ్ వంటి సాంస్కృతిక కార్యక్రమాలు జాతరలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.అనంతరం 17వ తారీకు తీర్థ మహోత్సవం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో శ్రీ లలిత సహస్రనామ పారాయణం,కోలాట ప్రదర్శనలు నిర్వహించబడును.ఆలయ ధర్మకర్తలు కీర్తిశేషులు తూమురౌతు సోమరాజు కుమారుడు సూర్యనారాయణ,మల్లికార్జునరావు అనుమతితో కీర్తిశేషులు నానిశెట్టి నారాయణరావు కుమారులు నానిశెట్టి మణికంఠ,నాని శెట్టి వీరాంజనేయ సాయిరాం,మిత్రుడు పాబోలు వెంకట వినోద్ బాబు లు ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు.ఈ ఉత్సవాలకు గ్రామ పెద్దలు,భక్తులు,ప్రజలందరూ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని కృప కటాక్షాలకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరుతున్నారు.



## చల్లంగి తనుశ్రీ కళాశాల టాపర్

**- అభినందించిన కళాశాల ప్రిన్సిపాల్, గౌరీ ప్రసాద్**

**జి మాడుగుల ఏప్రిల్ 15/ (ప్రజా ప్రతిభ )**

అల్లూరి జిల్లా జిమాడుగుల మండలం, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బైపిసి రెండవ సంవత్సరం విద్యనభ్యసిస్తూ 2025, 26 విద్యా సంవత్సరానికి సంబంధించి పరీక్ష ఫలితాల్లో చల్లంగి తనుశ్రీ 871 మార్కులతో టాపరు, గా నిలిచిందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గౌరీ ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనుశ్రీ ఈ ఏడాది ఇంటర్ ఫలితాలు 1000 కి 871 మార్కులు సాధించి కళాశాలకు టాపర్గా నిలవడం ఎంతో అభినందనీయమని ఆయన తెలిపారు.

## క్రీడలతో శారీరక, మానసిక ఆరోగ్యం

**- వైఎస్ఆర్సీపీ మండల ఉపాధ్యక్షులు,**

**- మాజీ సర్పంచ్ పొట్టంగి రాంప్రసాద్**



**డుంబ్రిగూడ, న్యూస్: అరకు లోయ, ఏప్రిల్ 15 ( ప్రజా ప్రతిభ):**

డుంబ్రిగుడ మండలం సొవ్వ పంచాయితీ పరిధిలోని కొర్రగొంది గ్రామంలో యువకుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మర్ వాలీబాల్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది. ఈ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు, సొవ్వ గ్రామ పంచాయితీ మాజీ సర్పంచ్ పొట్టంగి రాంప్రసాద్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గుంటా డేవిడ్ రాజుతో పాటు స్థానిక టీడీపీ నాయకులు పాంగి చిరంజీవి, పాంగి మోహన్ దాస్ పాల్గొన్నారు. గ్రామ ప్రజలు, మహిళలు అతిథులను ఘనంగా స్వాగతించారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి టోర్నమెంట్‌ను ప్రారంభించారు. మొదటి మ్యాచ్‌ను సిమిలిగుడ మరియు గొందివలస జట్ల మధ్య ప్రారంభించి, ఇరు జట్ల క్రీడాకారులకు శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. యువత క్రీడల్లో చురుకుగా పాల్గొని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. యువతకు ఎల్లప్పుడూ తమ సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కార్యవర్గ సభ్యులు తామర్ల బాలకృష్ణ, మాజీ వార్డు సభ్యులు రాంబోయి రామచందర్, బికునుతో పాటు చిన్నయ్య, అలాగే నిర్వాహకులు కె. నాగేష్, గోపాల్, సాంబ, విష్ణు, సొన్న, మహేష్, బాబురావు మరియు పంచాయితీ యువకులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైను కలిసిన ఆదివాసి పరిరక్షణ సమితి అధ్యక్షులు చట్టు మోహన్



**అరకులోయ, ఏప్రిల్ 15 ( ప్రజా ప్రతిభ):**


మండల కేంద్రంలోని నూతన సబ్ఇన్‌స్పెక్టర్ టి. మల్లేశ్వరరావు బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఆదివాసి పరిరక్షణ సమితి అధ్యక్షులు చట్టు మోహన్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ ఐటీ ఇంచార్జ్ సమర్థి నరేష్, జనసేన నాయకులు పూలబొక్కలు అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు.

నూతన ఎస్ఐ మాట్లాడుతూ, "మండలాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా నేరుగా లేదా ఫోన్ ద్వారా సంప్రదించవచ్చు" అని ప్రజలకు హామీ ఇచ్చారు. మండలంలో మాదకద్రవ్యాల నిర్మూలన, వివిధ సమస్యల పరిష్కారం, స్టేషన్‌లో వచ్చిన ఫిర్యాదులపై ఇరు వర్గాలను సమన్వయం చేసి త్వరితంగా సమస్యలు పరిష్కరించడం కోసం అల్లూరి జిల్లా పోలీస్ అధికారుల ఆదేశాల మేరకు, స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సూచనలతో ముందుకు సాగుతానని తెలిపారు. శాంతి భద్రతలు కాపాడటంతో పాటు రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి, రోడ్డు ప్రమాదాలు జరగకుండా అందరి సహకారం కావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పాంగి ఆనంద్ సాగర్ (జనసేన పార్టీ ఇంచార్జి), కిల్లో ప్రసాద్, కిలో నోబో, కొర్ర మోహన్ రావు, గుబాయ్ జగన్నాథం, శెట్టి శ్రీనివాసరావు, శెట్టి వైకుంఠ రావు, కొర్ర ప్రసన్న కుమార్, భీమిడి బుజ్జి బాబు, ఎస్. నరేష్, జనసేన అరకు ఐటీ ఇంచార్జి తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ సీనియర్ నేత ఎర్ర వేణుగోపాల్ రాయుడికి రాష్ట్ర స్థాయి పదవి

**రాజమహేంద్రవరం, ఏప్రిల్ 15 (ప్రజా ప్రతిభ) :**



తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎర్ర వేణుగోపాల్ రాయుడు పార్టీలో కీలక బాధ్యతలు దక్కించుకున్నారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గా ఆయన నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ రాష్ట్ర అధిష్టానం బుధవారం అధికారికంగా ప్రకటన విడుదల చేసింది. పార్టీ పట్ల ఆయన చూపిన అంకితభావం, విశ్వాసం, మరియు దీర్ఘకాల సేవా కార్యక్రమాలను గుర్తిస్తూ ఈ కీలక బాధ్యతలను అప్పగించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.ఎర్ర వేణుగోపాల్ రాయుడు గతంలో కూడా పార్టీ బలోపేతానికి అనేక కార్యక్రమాలు చేపట్టి, నాయకత్వ నైపుణ్యాన్ని చాటుకున్నారు. నియోజకవర్గ స్థాయిలో పార్టీ కార్యకలాపాలను చురుకుగా నడిపిస్తూ, పార్టీ శ్రేణులను సమన్వయం చేయడంలో కీలక పాత్ర పోషించారు. ఆయనకు ఈ పదవి రావడం పట్ల స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా వేణుగోపాల్ రాయుడు మాట్లాడుతూ, పార్టీ అధిష్టానం తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పార్టీని మరింత బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానని, ముఖ్యంగా యువతను పార్టీ వైపు ఆకర్షించే కార్యక్రమాలు చేపడతానని తెలియజేశారు. అదేవిధంగా గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ నిర్మాణాన్ని మరింత బలోపేతం చేసి, భవిష్యత్తులో పార్టీ విజయాలకు తోడ్పడతానని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు.పార్టీ లక్ష్యాలు, సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తూ, నాయకత్వానికి పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ నియామకం ద్వారా పార్టీ మరింత శక్తివంతంగా ముందుకు సాగుతుందని నాయకులు, ఆయన అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఆదర్శ పూర్వ విద్యార్థుల ప్రతిభ

**- స్టేట్ 3,6,7 ర్యాంకుల సాధించిన విద్యార్థులు**

**- ఆదర్శ మా విద్యకు పునాది... ర్యాంక్ విద్యార్థులు...**

**- విద్యార్థులను అభినందించిన ఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ కనకరాజు**



**గోకవరం ఏప్రిల్ 15( ప్రజా ప్రతిభ న్యూస్)**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్ ఫలితాలలో ఆదర్శ పూర్వ విద్యార్థులు సత్తా చాటారు. స్టేట్ లో 3,6,7 ర్యాంకులను సాధించారు. ఆదర్శ హై స్కూల్ తరఫున ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షలో అత్యున్నత స్థాయిలో ప్రతిభ చాటిన పూర్వ విదార్థులను ఆదర్శ స్కూల్ ప్రాంగణంలో చైర్మన్ కనకరాజు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఇంటర్ 2వ సంవత్సరం బైపీసీలోపి.సరయు 991 /1000మార్కులు స్టేట్ 3 వ ర్యాంక్,ఎస్.చరిష్మా 988/1000 మార్కులు 6వ ర్యాంక్,ఇంటర్ 1వ సంవత్సరం ఎంపీసీ లో వై. దీప్తి 463/470మార్కులు 7వ ర్యాంక్ సాధించారు. స్టేట్ 3వ ర్యాంక్ సాధించిన సరయు గతంలో గోకవరం మండలంలో మొదటి స్థానం సాధించింది. ఈ విజయం ఆదర్శ విద్యాసంస్థల పునాదే కారణమని విద్యార్థులు తెలిపారు. అతి తక్కువ ఫీజులతో ఉన్నతమైన విద్యను మాకు ఆదర్శ అందించిందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ అతి పేద కుటుంబం నుంచి వచ్చిన మా పిల్లలకు రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించడానికి ఆదర్శ విద్యాసంస్థ ఈ యొక్క బోధనా విధానం, క్రమశిక్షణ కారణమన్నారు. చైర్మన్ కనకరాజు మాట్లాడుతూ ఆదర్శ స్కూల్ పేరును నిలబెట్టినందుకు గర్వంగా ఉందని, అదేవిధంగా భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను విద్యార్థులను దీవించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ సెక్రెటరీ డాక్టర్ నాగమణి, కోఆర్డినేటర్ శ్రీనివాస్, హెడ్మాస్టర్ సత్యనారాయణ మరియు అధ్యాపక బృందం పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## తిరుమలాయపాలెం క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన రామసేన సభ్యులు





**గోకవరం ఏప్రిల్ 15 (ప్రజా ప్రతిభ న్యూస్)**

తూర్పుగోదావరి జిల్లా జగ్గంపేట నియోజకవర్గం గోకవరం మండలం తిరుమలాయపాలెం గ్రామంలో బుధవారం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ నివిశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ఆదేశాల మేరకు, రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు బుధవారం క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారుఈ క్రికెట్ టోర్నమెంట్ కి కంబాల శ్రీనివాసరావు ఫస్ట్ ప్రైజ్ 22,222, 2nd ప్రైజ్ 11,111, మరియు ట్రోపీలకు స్పాన్సర్ చేసారుఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు బత్తుల నానాజీ, కంబాల యువసేన అధ్యక్షులు, ఉంగరాల మణిరత్నం, పెద్దాడ వెంకన్న దొర, మండే గౌతమ్, అంబటి శ్రీను, పడాల రాము, క్రికెట్ టీమ్ జట్లు, యువత తదితరులు పాల్గొన్నారు

## గోకవరంలో శరవేగంగా వంతెన నిర్మాణ పనులు

**గోకవరం ఏప్రిల్ 15 (ప్రజా ప్రతిభ న్యూస్)**



గోకవరం మేజర్ పంచాయతీ దేవి చౌక్ నుంచి టానా సెంటర్ వద్ద బ్రిటిష్ కాలం నాటి ఇరుకు వంతెన స్థానంలో నూతన బ్రిడ్జి పనులు శరవేగంగా సాగుతున్నాయి. బ్రిటిష్ కాలం నాటి పాత వంతెన వల్ల ఏజెన్సీ, మండల ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ కష్టాలకు రోడ్లు భవనాల శాఖ చెక్ పెట్టింది. నూతన నిర్మాణంతో తమ సమస్యకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని వాహనదారులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఏపీ తెలంగాణ ఒడిస్సా రాష్ట్రాలను కలిపే ఈ రోడ్డు పనులు ఎంత తొందరగా పూర్తయితే అంత సులభంగా ప్రయాణం చెయ్యడానికి వీలు ఉంటుంది... బ్రిడ్జి సకాలంలో పూర్తి చేయాలని వాహన దారులు కోరుతున్నారు..


## టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా కన్నబాబు

**- ఎమ్మెల్యే నెహ్రూకు ప్రధాన అనుచరుడిగా కన్నబాబుకు గుర్తింపు.**

**- కన్నబాబు కష్టానికి ఫలితం దక్కిందన్న టిడిపి శ్రేణులు**

**- శుభాకాంక్షలు తెలిపిన టిడిపి శ్రేణులు**

**గోకవరం ఏప్రిల్ 15 (ప్రజా ప్రతిభ న్యూస్)**



సుధీర్ఘ ఘన చరిత్ర కలిగిన టిడిపి లో కన్నబాబుకి అరుదైన గౌరవం దక్కింది. క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ ప్రధాన అనుచరుడిగా ఉన్న కన్నబాబుకు కు కేంద్ర టిడిపి పార్టీలో కార్యదర్శిగా నియమితులయ్యారు. అహర్నిశలు పార్టీ అభివృద్ధికి కృషి చేసే కన్నబాబుకు ఈ పదవి దక్కడం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గోకవరం మండలం కృష్ణునిపాలెం గ్రామానికి చెందిన కన్నబాబు తనదైన శైలిలో రాజకీయాల్లో రాణిస్తూ ప్రత్యేక గుర్తింపు పొందారు. ఉప సర్పంచ్ గా ,సర్పంచ్ గా పదవులు అధిరోహించడమే కాకుండా మండల సర్పంచుల సమాఖ్య అధ్యక్షునిగా పనిచేశారు. కన్నబాబు తల్లి అయినటువంటి కెర్లిన్ జీవరత్నం హాలోనెన్ కృష్ణునిపాలెం ఉప సర్పంచ్ గా సేవలందించారు. కుటుంబంలో ఒకరైన సునీత హాలోనెన్ గోకవరం ఎంపీపీగా పనిచేశారు. మొన్న గడిచిన స్థానిక సంస్థల టిడిపి తరఫున జడ్పిటిసి గా పోటీ చేసి అధికార వైసీపీకి గట్టి పోటీని ఇచ్చారు. గతంలో సీఎం ను కృష్ణునిపాలెం గ్రామానికి తీసుకువచ్చి తనకు తానే సాటి అని నిరూపించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ పదవి అందించినందుకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఇంటర్ ఫలితాల్లో శ్రీ దాసరి తమ్మన దొర వోకేషనల్ జూనియర్ కళాశాల ప్రతిభ










**గోకవరం ఏప్రిల్ 15 (ప్రజా ప్రతిభ న్యూస్)**

నేడు విడుదలైన ఆంధ్రప్రదేశ్ ఇంటర్ ఫలితాల్లో గోకవరం శ్రీ దాసరి తమ్మన్న దొర ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఉత్తమ ప్రతిభ కనిపించారు. ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ గ్రూపు విద్యార్థిని కొత్తపల్లి శైలజ 1000 మార్కులకు 942 మార్కులు సాధించింది. ఇంటర్ మొదటి సంవత్సరం మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ గ్రూప్ విద్యార్థిని మచ్చా సరిత500 మార్కులకు 454 మార్కులు సాధించింది. ఎం పి హెచ్ డబ్ల్యు గ్రూప్ విద్యార్థిని బండి స్రవంతి 500 మార్కులకు 452 మార్కులు సాధించి కళాశాల టాపర్లుగా నిలిచారని కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ . పి వి వి ప్రసాద్ పత్రికా ప్రకటన తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని ప్రిన్సిపాల్ ఆర్. అబ్బులు అభినందనలు తెలియజేశారు. గత 26 సంవత్సరాలుగా ఉత్తమ ఫలితాలు సాధిస్తూ అత్యధిక పర్సంటేజ్ తో గోకవరంలో ప్రథమ స్థానంలో నిలిపిన విద్యార్థిని విద్యార్థులకు అధ్యాపకులకు తల్లిదండ్రులకు కెవిఎస్ విద్యా సంస్థలు యాజమాన్యం ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## టోర్నమెంట్ విజేత మల్లవరం సీనియర్ టీం



**గోకవరం ఏప్రిల్ 15 (ప్రజా ప్రతిభ న్యూస్)**

భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ పుట్టినరోజు సందర్భంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ గత కొద్ది రోజుల నుండి జరుగుతూ వచ్చింది ఈరోజు జరిగిన ఫైనల్ మ్యాచ్లో చిన్నూరు వర్సెస్ మల్లవరం సీనియర్ టీం మధ్య జరిగిన మ్యాచ్లో మల్లవరం సీనియర్ టీం విజయం సాధించింది ఉత్కంఠ భరితంగా జరిగిన ఈ మ్యాచ్లో మొదట బ్యాటింగ్ చేసిన మల్లవరం సీనియర్ టీం లో సాలెం 20 పరుగులు, శామ్యూల్ 32 పరుగులు నాని 27 పరుగులు విజయ్ కుమార్ 14 పురుగులతో 14 ఓవర్లకు 103 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ మొదలుపెట్టిన చిన్నూరు వరుస క్రమంలో టికెట్లు కోల్పోతూ వచ్చింది. మొదటి ఓవర్ మొదటి బంతికే సీనియర్ బౌలర్ రాణా ప్రతాప్ చక్కటి క్యాచ్ తో వికెట్లు పతనానికి నాంది పలికారు.. బ్యాటింగ్ లో కూడా రాణించిన శామ్యూల్, నాని బౌలింగ్ లో కూడా రాణించి తలో మూడు వికెట్లు తీయడం జరిగింది. చిన్నూరు వారు 9.2 ఓవర్లకు 64 పరుగులతో ఆలౌట్ అవడం జరిగింది. మ్యాచ్ మొత్తం బాగా రాణించిన సామ్యూల్ కి మేన్ ఆఫ్ ది మ్యాచ్, టోర్నమెంట్ అంతా రాణించిన చిన్నూరు టీం కెప్టెన్ అయిన సంతోష్ కి మేనేజ్ ది సిరీస్ ఇవ్వడం జరిగింది. విజయం సాధించిన మల్లవరం సీనియర్ టీంకు 20000 రూపాయలు ప్రైజ్ మనీ మరియు షీల్డ్, రన్నర్ గా నిలిచిన చిన్నూరు టీంకు 13 వేల రూపాయలు ప్రైజ్ మనీ మరియు షీల్డ్ ఇవ్వడం జరిగింది...

# ముందస్తు ఆస్తి పన్ను చెల్లింపుదారులకు 5% రాయితీ

**- పొదిలి నగర పంచాయతీ కమిషనర్ ఎం. మారుతీరావు**



**మార్కాపురం జిల్లా ప్రతినిధి / కొండ్రు వెంకటేశ్వర్లు, ఏప్రిల్ 15 ( ప్రజా ప్రతిభ)**


పొదిలి నగర పంచాయతీ పరిధిలోని ఆస్తి పన్ను చెల్లింపుదారులకు ప్రభుత్వం మరియు నగర పంచాయతీ యంత్రాంగం సువర్ణ అవకాశం కల్పించింది. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆస్తి పన్నును ముందస్తుగా చెల్లించే వారికి 5 శాతం రాయితీ (రిబేటు) కల్పిస్తున్నట్లు నగర పంచాయతీ కమిషనర్ ఎం. మారుతీరావు ఒక ప్రకటనలో తెలిపారు.పన్ను చెల్లింపుదారుల సౌకర్యార్థం నగర పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ రాయితీ సదుపాయం కేవలం ఏప్రిల్ 30వ తేదీ వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందని, పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.కొత్త పన్నుతో పాటు గతంలో పేరుకుపోయిన పన్ను బకాయిలను కూడా తక్షణమే చెల్లించి



పట్టణాభివృద్ధికి సహకరించాలని కమిషనర్ సూచించారు. సకాలంలో పన్నులు చెల్లించడం ద్వారా నగర పంచాయతీలో పారిశుధ్యం, వీధి దీపాలు, తాగునీరు వంటి మౌలిక సదుపాయాల మెరుగుదలకు అవకాశం ఉంటుందని ఆయన వివరించారు.పొదిలి పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడంలో పన్ను చెల్లింపుదారులు తమ వంతు బాధ్యతగా పన్నులు కట్టాలని, గడువు ముగిసిన తర్వాత అదనపు వడ్డీ భారం పడకుండా ముందే రాయితీతో పన్ను చెల్లించాలని కమిషనర్ మారుతీరావు పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# జనగణన లెక్కింపుకు శిక్షణ శిబిరం

**- మే 1 నుంచి ప్రారంభం కానున్న జనగణన**





**మార్కాపురం జిల్లా ప్రతినిధి / కొండ్రు వెంకటేశ్వర్లు, ఏప్రిల్ 15 ( ప్రజా ప్రతిభ)**

మే 1 నుంచి ప్రారంభం కానున్న జనగణన కార్యక్రమానికి నగర పంచాయితీ పరిధిలోని సచివాలయ,రెవెన్యూ సిబ్బందికి పొదిలిలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈసారి జనభా లెక్కింపుకు సాంకేతిక పరికరాలు ఉపయెగించి అత్యంత ఖచ్చితమైన సమాచారం సేకరించేందుకు అధికారులు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.రెండువితలుగా శిక్షణ కార్యక్రమం జరగనుందని తొలివిడతగా 15,16,17 తేదిలు మలివిడతగా ఈ నెల 21 నుండి ఇవ్వనున్నట్లు నగర కమీషనర్ ఎం.మారుతి రావు తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రజల వద్దనుంచి ఏవిధంగా సమాచారం సేకరించాలి వారికలిగే సంశయాలు ఏవిధంగా తీర్చాలి, డిజిలైటైజేషన్ ఏవిధంగా చేయాలి అనే అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో నగర పంచాయితీ పరిధిలోని సచివాలయ సిబ్బంది,విఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

# రాయవరం లేఅవుట్లలో పేకాట రైడ్

**ఐదుగురు అదుపులోకి నగదు స్వాధీనం**



**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , ఏప్రిల్ 15,(ప్రజా ప్రతిభ ):**

మార్కాపురం జిల్లా, రాయవరం గ్రామంలోని లేఅవుట్లలో పేకాట ఆడుతున్న వారిపై, పోలీసులు దాడి చేసి ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. ఘటన ఈ రోజు సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులకు వచ్చిన సమాచారంతో పోలీసులు అప్రమత్తమై, లేఅవుట్ల ప్రాంతంలో అకస్మాత్తుగా తనిఖీలు నిర్వహించారు. అక్కడ పేకాట ఆడుతూ ఉన్న ఐదుగురిని పట్టుకుని వారి వద్ద, నుంచి 3400 రూపాయలను స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పేకాట కార్యకలాపాలు జరుగుతున్నాయనే, సమాచారం అందడంతో ప్రత్యేకంగా గమనించి దాడి నిర్వహించినట్లు చెప్పారు. పట్టుబడిన వారిపై సంబంధిత కేసులు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.గ్రామాల్లో ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ప్రజలు కూడా అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే సమాచారం అందించాలని సూచించారు.

# పాస్-ఫెయిల్ కాదు, పట్టుదలే గెలుపు,.

**భవిష్యత్తు మీ చేతుల్లోనే - అన్నా రాంబాబు**




**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , ఏప్రిల్ 15, (ప్రజా ప్రతిభ):**

మార్కాపురం జిల్లా, కేంద్రంలో విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా మాజీ ఎమ్మెల్యే,అన్నా రాంబాబు కీలక సందేశం ఇచ్చారు. బుధవారం పట్టణంలో సామాజిక మాధ్యమాల ద్వారా స్పందించిన ఆయన, పరీక్షల్లో ఫలితాలు అనుకున్న విధంగా రాకపోయినా విద్యార్థులు నిరుత్సాహానికి లోనుకాకూడదని స్పష్టం చేశారు.పాస్, ఫెయిల్ అనే అంశాలను జీవితానికి తుది తీర్పులుగా భావించకూడదని అన్నారు. ఓటమి ప్రతి ఒక్కరి జీవితంలో సహజమని, దాన్ని ఓ పాఠంగా తీసుకుని మరింత పట్టుదలతో ముందుకు సాగితేనే నిజమైన గెలుపు సాధ్యమవుతుందని పేర్కొన్నారు. తాత్కాలిక వైఫల్యాల కారణంగా ఆత్మహత్యల వంటి తీవ్రమైన నిర్ణయాలు తీసుకోవడం సరైంది కాదని, అలాంటి ఆలోచనల నుంచి దూరంగా ఉండాలని విద్యార్థులకు హితవు పలికారు.తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని గుర్తుంచుకుని, వారి ఆశలు నెరవేర్చే దిశగా కృషి చేయాలని సూచించారు. చదువు మాత్రమే భవిష్యత్తుకు బలమైన ఆధారం కాదని, కానీ పట్టుదల, క్రమశిక్షణ, నమ్మకం ఉంటే ఏ లక్ష్యాన్నైనా చేరుకోవచ్చని చెప్పారు.ప్రతి ఓటమి విజయానికి దారితీసే మెట్టు అని గుర్తుంచుకుని, మళ్లీ ప్రయత్నించడానికి వెనుకాడకూడదని విద్యార్థులను ప్రోత్సహించారు. తమ భవిష్యత్తు తమ చేతుల్లోనే ఉందని, సరైన దిశలో కృషి చేస్తే విజయాన్ని అందుకోవడం కష్టం కాదని తెలిపారు.ఈ సందేశం విద్యార్థుల్లో కొత్త ఉత్తేజాన్ని నింపుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# సర్పంచ్ నుంచి నాలుగు సార్లు ఎమ్మెల్యే

**- కేపీ కొండారెడ్డి రాజకీయ ప్రస్థానం.**



**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , ఏప్రిల్ 15, (ప్రజా ప్రతిభ):**

మార్కాపురం జిల్లా, సామాన్య కుటుంబం నుంచి ప్రారంభమై ప్రజా సేవతో రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు సాధించిన నాయకుల్లో కేపీ కొండారెడ్డి ఒకరు. మార్కాపురం మండలం కొండేపల్లి గ్రామానికి చెందిన ఆయన తల్లిదండ్రులు వ్యవసాయ కుటుంబానికి చెందినవారు. చిన్ననాటి నుంచే గ్రామీణ జీవన విధానం, ప్రజల సమస్యలు దగ్గరగా తెలుసుకున్న ఆయన చదువు పూర్తి చేసి అగ్రికల్చర్ బీఎస్సీ పూర్తి చేసినప్పటికీ ఉద్యోగం వైపు మొగ్గుచూపకుండా ప్రజాసేవను జీవిత లక్ష్యంగా ఎంచుకున్నారు. 1971లో స్వగ్రామమైన కొండేపల్లి గ్రామ సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికై రాజకీయాల్లో తొలి అడుగు వేశారు. ఆ పదవిలో ప్రజల విశ్వాసాన్ని సంపాదించిన ఆయన తర్వాత మార్కాపురం సమితి అధ్యక్షునిగా రెండుసార్లు పనిచేశారు. గ్రామస్థాయి నుంచి మండల స్థాయికి ఎదుగుతూ ప్రజలతో మమేకమై తన నాయకత్వాన్ని బలపరిచారు. 1985లో కాంగ్రెస్ పార్టీ తరపున తొలిసారిగా మార్కాపురం నియోజకవర్గం నుంచి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి విజయాన్ని సాధించారు. ఆ విజయంతో ప్రారంభమైన ఎమ్మెల్యే ప్రస్థానం 1989, 1999, 2004 ఎన్నికల్లో కూడా కొనసాగింది. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందడం ద్వారా ఆయన ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని మరోసారి చాటుకున్నారు. 1991 నుంచి 1994 మధ్య కాలంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఇరిగేషన్ డెవలప్మెంట్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ఈ కాలంలో సాగునీటి అభివృద్ధికి సంబంధించిన పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు స్థానికులు గుర్తుచేసుకుంటున్నారు.సర్పంచ్ పదవితో ప్రారంభమైన ఆయన రాజకీయ ప్రయాణం ఎమ్మెల్యే స్థాయికి చేరుకోవడం గ్రామీణ రాజకీయాలకు ప్రేరణగా నిలిచింది. స్థానిక స్థాయి నుంచి క్రమంగా ఎదిగితే ప్రజల ఆదరణతో ఉన్నత స్థానాలను చేరుకోవచ్చని ఆయన జీవితం స్పష్టంగా తెలియజేస్తోంది.కుటుంబ పరంగా కూడా ఆయన వారసత్వాన్ని కొనసాగిస్తున్నారు. పెద్ద కుమారుడు నాగార్జున రెడ్డి 2019 ఎన్నికల్లో వైసార్సీపీ తరపున గెలుపొందుతూ రాజకీయాల్లో తన స్థానాన్ని నిలబెట్టుకున్నారు. ప్రస్తుతం గిద్దలూరు నియోజకవర్గ వైసార్సీపీ ఇంచార్జ్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. చిన్న కుమారుడు కృష్ణ మోహన్ రెడ్డి గతంలో మార్కాపురం మండల పరిషత్ ఉపాధ్యక్షునిగా పనిచేశారు.ఇలా ఒక గ్రామ సర్పంచ్‌గా ప్రారంభమైన కేపీ కొండారెడ్డి రాజకీయ ప్రయాణం నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఎదిగి ప్రజాసేవకు నిదర్శనంగా నిలిచింది.

# బస్టాండ్ లో త్రాగునీటి సౌకర్యం

## ప్రారంభం ప్లాట్ఫాం పెంపు, సీసీ రోడ్డు హామీ









**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , ఏప్రిల్ 15, (ప్రజా ప్రతిభ):**

మార్కాపురం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికులకు ఉపయుక్తంగా త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్వో ప్లాంట్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ రీజినల్ నెల్లూరు చైర్మన్ సురేష్ రెడ్డి పాల్గొన్నారు.ఎండాకాలంలో ప్రయాణికులు త్రాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఈ ఆర్వో ప్లాంట్ ఎంతో ఉపయోగపడుతుందని స్థానికులు తెలిపారు. ముఖ్యంగా దూరప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులు, కర్ణాటక భక్తులకు కూడా ఇది ఉపయుక్తంగా మారనుంది.ఇదే సందర్భంలో బస్టాండ్ లోని ప్లాట్ఫాం ఎత్తు పెంచే పనులు చేపడతామని, ఒంగోలు బస్సులు నిలిచే ప్రాంతంలో సీసీ రోడ్డు నిర్మాణం కూడా చేపడతామని సురేష్ రెడ్డి తెలిపారు. దీంతో ప్రయాణికులకు సౌకర్యాలు మరింత మెరుగుపడనున్నాయి.కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు, అవుట్ సోర్సింగ్ సిబ్బందికి చీరలు, మెడిసిన్ కిట్లు పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమాన్ని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి ఏలూరి రామచంద్రారెడ్డి నిర్వహించారు.ఈ సందర్భంగా డిపో మేనేజర్ లావణ్యను, ఇతర అధికారులను సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ మద్దెల లక్ష్మి, పట్టణ ప్రధాన కార్యదర్శి గోళ్ళ సతీష్ కుమార్, సీనియర్ నాయకులు సరోజిని, కృష్ణారావు, జీవి రెడ్డి, దేశబోయిన సీను, పాలంకయ్య నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

# విధేయతకు దక్కిన గౌరవం

**- టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా మరోసారి గునుపూడి భాస్కర్**



**మార్కాపురం జిల్లా ప్రతినిధి / కొండ్రు వెంకటేశ్వర్లు,ఏప్రిల్ 15 ( ప్రజా ప్రతిభ)**

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటీలో పొదిలికి చెందిన సీనియర్ నాయకులు గునుపూడి భాస్కర్ కి మరోసారి సముచిత స్థానం దక్కింది. పార్టీ పట్ల ఆయన చూపిస్తున్న నిరంతర విధేయత, కష్టపడే తత్వాన్ని గుర్తించిన అధిష్టానం, భాస్కర్ ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టిడిపి కార్యదర్శిగా తిరిగి నియమించింది. బుధవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేష్ ప్రకటించిన నూతన రాష్ట్ర కమిటీలో ఆయనకు చోటు కల్పించారు.సామాన్య కార్యకర్త నుంచి రాష్ట్ర స్థాయి వరకు గునుపూడి భాస్కర్ సుదీర్ఘ కాలంగా పార్టీలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు. గ్రామ స్థాయి నుంచి కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ, పార్టీ బలోపేతానికి ఆయన చేసిన కృషి అనన్యం. గతంలో విపక్షంలో ఉన్నప్పుడు కూడా ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేశారు. భాస్కర్ నియామకంపై పొదిలి నియోజకవర్గ తెలుగుదేశం శ్రేణులు సంబరాలు జరుపుకుంటున్నాయి. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి అత్యంత ఆప్తుడిగా ఉంటూ, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన ఎప్పుడూ ముందుంటారని కార్యకర్తలు కొనియాడారు. “నిజమైన కార్యకర్తకు గుర్తింపు లభించింది” అంటూ స్థానిక నాయకులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గునుపూడి భాస్కర్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి రెండోసారి బాధ్యతలు అప్పగించిన పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు కి, లోకేష్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పదవితో బాధ్యత మరింత పెరిగిందని, నియోజకవర్గ అభివృద్ధికి, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ చేరవేయడానికి అహర్నిశలు కృషి చేస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# ఇంటర్ పరీక్షల్లో మిట్టమీదపల్లి

## మోడల్ స్కూల్ విద్యార్థిని హరి చందన ప్రతిభ



**ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఏప్రిల్ 15,(ప్రజా ప్రతిభ ):**

ప్రకాశం జిల్లా, మిట్టమీదపల్లి ప్రభుత్వ మోడల్ స్కూల్ లో చదువుతున్న విద్యార్థిని, పిన్నిక హరి చందన ఇంటర్ పరీక్షల్లో విశేష ప్రతిభ కనబరిచింది. మొత్తం 957 మార్కులు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చింది.గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థిని ఈ స్థాయిలో విజయాన్ని సాధించడం పాఠశాల ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు ఆనందాన్ని కలిగించింది. పాఠశాల ప్రిన్సిపాల్ బి వేణుగోపాల్ మాట్లాడుతూ, హరి చందన సాధించిన ఫలితం ఇతర విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందని తెలిపారు. క్రమశిక్షణతో చదివితే గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా ఉన్నత స్థానాలు సాధించగలరని అన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల పట్టుదల వల్లే ఈ విజయాలు సాధ్యమవుతున్నాయని చెప్పారు.హరి చందన చదువులోనే కాకుండా క్రమశిక్షణ, పట్టుదలలో కూడా ముందుంటుందని ఉపాధ్యాయులు తెలిపారు. ప్రతిరోజూ నియమితంగా చదువుతూ, సందేహాలను వెంటనే నివృత్తి చేసుకోవడం ఆమె విజయానికి ప్రధాన కారణమని పేర్కొన్నారు.కుటుంబ సభ్యుల ప్రోత్సాహం కూడా ఆమెకు బలంగా నిలిచిందని వివరించారు.ఈ విజయంతో పాఠశాల విద్యార్థులలో కొత్త ఉత్సాహం నెలకొంది. మరింత మంది విద్యార్థులు కూడా మంచి ఫలితాలు సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయుల కృషిని ప్రశంసిస్తూ, ఇలాంటి ఫలితాలు కొనసాగాలని ఆకాంక్ష వ్యక్తం చేస్తున్నారు.మిట్టమీదపల్లి ప్రభుత్వ మోడల్ స్కూల్ విద్యా ప్రమాణాలను పెంచుతూ, గ్రామీణ విద్యార్థులకు మెరుగైన అవకాశాలు కల్పిస్తూ ముందుకు సాగుతోంది. హరి చందన వంటి విద్యార్థులు సాధించిన విజయాలు పాఠశాల ప్రతిష్ఠను మరింత పెంచుతున్నాయి.

# మార్కాపురంలో పట్టు

## సాగుపై రైతులకు కలెక్టర్ పిలుపు



**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , ఏప్రిల్ 15,(ప్రజా ప్రతిభ):**

మార్కాపురంలో పట్టు సాగుపై రైతులు మరింత ఆసక్తి చూపాలని, జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత పిలుపునిచ్చారు.పట్టుపరిశ్రమ కార్యాలయంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు.రైతులకు పట్టు సాగు ద్వారా స్థిరమైన ఆదాయం సాధ్యమవుతుందని వివరించారు.పట్టు సాగుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక సబ్సిడీలు అందిస్తున్నాయని తెలిపారు. ఎస్సీ ఎస్టీ రైతులకు 90 శాతం, ఇతరులకు 50 శాతం రాయితీ లభిస్తుందని పేర్కొన్నారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని రైతులు పట్టు సాగు వైపు ముందుకు రావాలని సూచించారు.ప్రస్తుతం జిల్లాలో సుమారు 480 మంది రైతులు 1200 ఎకరాల్లో పట్టు సాగు చేస్తున్నారని వెల్లడించారు. ఈ సంఖ్యను మరింత పెంచే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. పట్టు సాగులో ఆధునిక పద్ధతులు అవలంబించడం ద్వారా దిగుబడులు పెరిగి, ఆదాయం కూడా గణనీయంగా పెరుగుతుందని తెలిపారు.రైతులకు శిక్షణా కార్యక్రమాలు, సాంకేతిక సహాయం అందుబాటులో ఉంచుతున్నామని చెప్పారు. మార్కెట్ సదుపాయాలు, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుతో రైతులకు ఇబ్బందులు ఉండవని తెలిపారు. పట్టు సాగు ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని అభిప్రాయపడ్డారు.ఈ అవగాహన సదస్సులో వ్యవసాయ శాఖ అధికారులు, పట్టుపరిశ్రమ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు. పట్టు సాగుకు సంబంధించిన పద్ధతులు, లాభాలపై వివరంగా చర్చించారు.

# అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఘనంగా పాల్గొన్న మంచా నాగ మల్లేశ్వరి

**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , ఏప్రిల్ 15, (ప్రజా ప్రతిభ):**

మార్కాపురం జిల్లా, గిద్దలూరులో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా, భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఈ కార్యక్రమానికి వైస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మంచా.నాగ మల్లేశ్వరి హాజరైన సందర్భంగా, అంబేద్కర్‌ను స్మరించుకునే అవకాశం రావడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు అతిథి తెలిపారు.సమాజ మార్పు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడిని స్మరించడం ప్రతి ఒక్కరికి గౌరవంగా భావించాలన్నారు.ఈ సందర్భంగా మంచా.నాగ మల్లేశ్వరి మాట్లాడుతూ, అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు అపారమని, ముఖ్యంగా అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం యుగయుగాల పాటు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు. సమానత్వం, న్యాయం, స్వాభిమానంతో జీవించే హక్కు ప్రతి మనిషికి కలగాలని ఆయన ఆకాంక్షించారని పేర్కొన్నారు. ఆ దిశగా ఆయన రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర పోషించి దేశానికి దిశానిర్దేశం చేశారని అన్నారు.సమాజంలో ఉన్న అసమానతలను తొలగించడానికి విద్య ఎంతో ముఖ్యమని అంబేద్కర్ చెప్పిన సందేశం ఇప్పటికీ సముచితమేనని వివరించారు. విద్య ద్వారా మాత్రమే వ్యక్తి ఎదుగుదల సాధ్యమవుతుందని, అదే సమాజ అభివృద్ధికి దోహదపడుతుందని చెప్పారు. ప్రతి యువకుడు ఆయన ఆశయాలను తెలుసుకొని వాటిని ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత కాలంలో కూడా సమాజంలో వివక్షలు పూర్తిగా తొలగిపోలేదని, అందుకే అంబేద్కర్ ఆలోచనలు మరింత ప్రాముఖ్యత పొందుతున్నాయని తెలిపారు. కుల, వర్గ, మత భేదాలు లేకుండా అందరూ సమానంగా జీవించే సమాజ నిర్మాణమే ఆయన కల అని చెప్పారు. ఆ లక్ష్య సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. అంబేద్కర్ చూపిన మార్గం కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా ప్రతి ఇంటిలో, ప్రతి మనిషి జీవన విధానంలో ప్రతిఫలించాల్సిన అవసరం ఉందని చెప్పారు. సమాజంలో న్యాయం, సమానత్వం నెలకొల్పడం ద్వారా మాత్రమే ఆయనకు నిజమైన నివాళి అర్పించినవారమవుతామని స్పష్టం చేశారు.ఈ



కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అంబేద్కర్కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన జీవిత విశేషాలను, సేవలను స్మరించుకుంటూ పలువురు ప్రసంగించారు.కార్యక్రమం మొత్తం సామాజిక చైతన్యాన్ని పెంపొందించే విధంగా సాగింది. చివరగా సమాజంలో సమానత్వం సాధనకు ప్రతిజ్ఞ చేస్తూ కార్యక్రమం ముగిసింది.

# దొంగతనానికి విఫలయత్నం

**సెల్ చోరీ... సిసి కెమెరాలో దృశ్యాలు.**



**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , ఏప్రిల్ 15,(ప్రజా ప్రతిభ):**

మార్కాపురం జిల్లా, పొదిలి పట్టణంలోని తూర్పుపాలెంలో దొంగతనానికి వచ్చిన వ్యక్తి విఫలయత్నం చేసి చివరికి సెల్ ఫోన్ చోరీ చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. స్థానికంగా కలకలం రేపిన ఈ సంఘటనతో ప్రజలు ఆందోళనకు గురయ్యారు.తూర్పుపాలెంలో ఒక ఇంట్లోకి తెల్లవారుజామున దొంగ చొరబడ్డాడు. ఇంట్లో పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో పెద్ద మొత్తంలో వస్తువులు తీసుకెళ్లలేకపోయాడు. అయితే అక్కడ మంచం వద్ద ఉంచిన విలువైన సెల్ ఫోన్‌ను అపహరించి పారిపోయాడు.ఈ మొత్తం ఘటన ఇంట్లో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలో రికార్డు అయింది. దొంగ ఇంట్లోకి ప్రవేశించడం, చుట్టూ పరిశీలించడం, చివరకు సెల్ ఫోన్ తీసుకుని వెళ్లడం వంటి దృశ్యాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.ఈ ఘటనపై బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు సమాచారం. సిసి కెమెరా దృశ్యాల ఆధారంగా దొంగను గుర్తించే పనిలో పోలీసులు దిగే అవకాశం ఉంది.ఇటీవల పట్టణంలో తరచుగా దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. రాత్రి వేళల్లో అనుమానాస్పద వ్యక్తులు తిరుగుతున్నారని స్థానికులు చెబుతున్నారు.పట్టణంలో పోలీసుల పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేయాలని ప్రజలు కోరుతున్నారు. దొంగతనాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# కుప్పం సోషల్ మీడియా కేసు

**- పూడి శ్రీహరి అరెస్ట్. రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ ఉద్రిక్తత.**

**ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఏప్రిల్ 15 (ప్రజా ప్రతిభ):**

చిత్తూరు జిల్లా కుప్పం కేంద్రంగా వెలుగులోకి వచ్చిన సోషల్ మీడియా వివాదం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. టీడీపీకి చెందిన స్థానిక నేత వినోద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు పూడి శ్రీహరి, గిరీష్ కుమార్ రెడ్డి సహా పలువురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సిఎం చంద్రబాబును కత్తిపట్టుకున్నట్లుగా చూపిస్తూ రూపొందించిన యానిమేషన్ వీడియో సోషల్ మీడియాలో ప్రచారం చేయడం ద్వారా దుష్ప్రచారం చేశారనే ఆరోపణలతో ఈ కేసు నమోదు చేసినట్లు పోలీసులు పేర్కొంటున్నారు.ఈ కేసులో కీలక వ్యక్తిగా భావిస్తున్న పూడి శ్రీహరి నివాసానికి పోలీసులు ఈరోజు ఉదయం వెళ్లి ఆయనను



అదుపులోకి తీసుకున్నారు. అరెస్టు సమయంలో ఆయన వద్ద ఉన్న ల్యాప్టాప్, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు.అనంతరం కుప్పం పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు సమాచారం. అదే కేసుకు సంబంధించి అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గం పరిధిలోని ఆత్మకూరు మండలం పంపనూరుకు చెందిన వైసీపీ సోషల్ మీడియా కార్యకర్త గిరీష్ కుమార్ రెడ్డిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గిరీష్ కుమార్ రెడ్డిని అనంతపురంలోనే కుప్పం పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణకు తరలించారు.పూడి శ్రీహరి గతంలో ముఖ్యమంత్రి కార్యాలయంలో సీపీఆర్వోగా పనిచేసిన అనుభవం కలిగి ఉన్నారు. ప్రస్తుతం వైసీపీ మీడియా విభాగంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ఆయనపై సోషల్ మీడియా వేదికల ద్వారా అనుచిత పోస్టులు, వీడియోలు ప్రచారం చేయించారనే ఆరోపణలతో కేసు నమోదు చేయడం రాజకీయ వర్గాల్లో ప్రాధాన్యం సంతరించుకుంది.ఇదిలా ఉండగా, ఈ అరెస్టుపై వైసీపీ తీవ్రంగా స్పందించింది. పూడి శ్రీహరిని అక్రమంగా అరెస్ట్ చేశారని, పోలీసులు చట్టపరమైన విధానాలను పాటించలేదని ఆరోపించింది. అరెస్టు సమయంలో కేసు వివరాలు తెలియజేయకుండా, ఎక్కడికి తీసుకెళ్తున్నారో చెప్పకుండా ఆయనను తీసుకెళ్లడం చట్ట విరుద్ధమని పేర్కొంది.ఇంటిలోకి వెళ్లి ల్యాప్టాప్, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకోవడాన్ని కూడా వైసీపీ తీవ్రంగా ఖండించింది.ఇక వైసీపీ నాయకులు ఈ ఘటనను రాజకీయ కక్షసాధింపుగా అభివర్ణిస్తూ, అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకుని వేధింపులకు పాల్పడుతోందని ఆరోపిస్తున్నారు.ప్రశ్నించే స్వరాలను అణగదొక్కడానికి ఈ తరహా చర్యలు చేపడుతున్నారని విమర్శించారు.ఇటువంటి అరెస్టులు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, రాష్ట్రంలో భయాందోళనలు సృష్టించే ప్రయత్నమని వ్యాఖ్యానించారు.మరోవైపు పోలీసుల వర్గాలు మాత్రం ఈ కేసు చట్టపరమైన ప్రక్రియలో భాగంగానే నమోదైందని, ఫిర్యాదు మేరకు సాక్ష్యాధారాలు సేకరించి చర్యలు తీసుకుంటున్నామని చెబుతున్నాయి. సోషల్ మీడియాలో దుష్ప్రచారం, వ్యక్తుల ప్రతిష్టకు భంగం కలిగించే కంటెంట్‌పై కఠిన చర్యలు తీసుకోవడం తప్పనిసరి అని పేర్కొంటున్నాయి. కేసుకు సంబంధించి డిజిటల్ ఆధారాలను సేకరించేందుకు స్వాధీనం చేసుకున్న పరికరాలను ఫోరెన్సిక్ పరీక్షలకు పంపే అవకాశముందని సమాచారం.ఈ ఘటనతో రాష్ట్ర రాజకీయాల్లో మరోసారి ఉద్రిక్తత పెరిగింది. అధికార, ప్రతిపక్షాల మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణలు ముదురుతున్నాయి. సోషల్ మీడియా వేదికల వినియోగంపై కూడా మరోసారి చర్చ మొదలైంది. ఈ కేసు దర్యాప్తు ఎలా మలుపు తిరుగుతుందన్నది రాజకీయ వర్గాల్లో ఆసక్తిగా మారింది.

# శ్రీశైలంలో భారీ మద్యం స్మగ్లింగ్ బహిర్గతం

**ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఏప్రిల్ 15,(ప్రజా ప్రతిభ):**

శ్రీశైలంలో అక్రమ మద్యం రవాణా వ్యవహారం వెలుగులోకి వచ్చింది. బస్సులో గుట్టుగా మద్యం తరలిస్తున్న ఐదుగురు మహిళలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆత్మకూరు ప్రాంతానికి చెందిన ఈ మహిళలు మద్యం స్మగ్లింగ్ చేస్తున్నట్లు విచారణలో తేలింది.పోలీసులు తనిఖీలు నిర్వహించిన సమయంలో అనుమానాస్పదంగా కనిపించిన బస్సును ఆపి పరిశీలించగా, మహిళల వద్ద నుంచి భారీగా మద్యం స్వాధీనం అయింది. మొత్తం 314 క్వార్టర్ బాటిల్స్, 24 లీటర్ల నాటు సారాను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మద్యం అక్రమంగా తరలించి విక్రయానికి సిద్ధం చేసినట్లు గుర్తించారు.విచారణలో ఈ మహిళలు భిక్షాటన చేసేవారు, హోటల్ సిబ్బందిని లక్ష్యంగా చేసుకుని మద్యం విక్రయిస్తున్నట్లు పోలీసులు



వెల్లడించారు. ముఖ్యంగా మరుగుదొడ్లు, ఆర్టీసీ బస్టాండ్, సిద్ధి రామప్ప కాంప్లెక్స్ ప్రాంతాల్లో ఈ అక్రమ కార్యకలాపాలు కొనసాగుతున్నట్లు సమాచారం.ఈ ఘటనతో శ్రీశైలం ప్రాంతంలో అక్రమ మద్యం వ్యాపారం ఎలా విస్తరించిందో బయటపడింది. ప్రజల ఆరోగ్యానికి హానికరమైన నాటు సారాను విక్రయించడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ మద్యం సరఫరా వెనుక ఉన్న ప్రధాన ముఠాను గుర్తించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయి. అలాగే ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు పోలీసులు తెలిపారు.ప్రాంతంలో అక్రమ మద్యం విక్రయాలపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు.

# జువ్వలదిన్నె మత్స్యకార సభ విజయవంతం

**- ప్రైవేట్ వారికి భూకేటాయింపులపై జగన్ ఆగ్రహం**

**- హార్బర్ ప్రైవేటుపరం కానివ్వమని హెచ్చరిక, మత్స్యకారులకు అండగా పోరాటం**



**ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఏప్రిల్ 15,(ప్రజా ప్రతిభ):**

బోగోలు మండలం జువ్వలదిన్నెలో నిర్వహించిన మత్స్యకార సభ భారీగా విజయవంతమైంది. సభకు పెద్ద సంఖ్యలో మత్స్యకారులు తరలివచ్చి తమ సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఆయనతో పాటు ఎమ్మెల్సీ పార్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కూడా హాజరయ్యారు.సభలో మాట్లాడిన జగన్, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ మత్స్యకారుల ఆస్తి అని స్పష్టం చేశారు.దాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేటు సంస్థలకు అప్పగించనివ్వబోమని హెచ్చరించారు. గతంలో తమ ప్రభుత్వంలోనే ఈ హార్బర్‌ను తీసుకువచ్చామని, మత్స్యకారుల జీవనోపాధి మెరుగుపడేలా చర్యలు చేపట్టామని గుర్తు చేశారు.ప్రస్తుతం హార్బర్‌ను ప్రైవేట్ సంస్థకు అప్పగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ, అలాంటి నిర్ణయాలను సహించబోమన్నారు. మత్స్యకారుల ప్రయోజనాలకు భంగం కలిగితే గట్టి పోరాటం చేస్తామని తెలిపారు. మత్స్యకారుల పక్షాన నిలబడి ప్రతి అన్యాయాన్ని ఎదుర్కొంటామని స్పష్టం చేశారు.ఇక ప్రైవేట్ కంపెనీలకు భూకేటాయింపుల అంశంపై కూడా జగన్ తీవ్ర స్థాయిలో స్పందించారు. ప్రజల ఆస్తులను ప్రైవేట్ సంస్థలకు అప్పగించడం పూర్తిగా తప్పు నిర్ణయమని విమర్శించారు. ఎన్ . చంద్రబాబు నాయుడు తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజల ప్రయోజనాలకు విరుద్ధమని ఆరోపించారు. మత్స్యకారుల హక్కులను పక్కనబెట్టి ప్రైవేట్ కంపెనీలకు ప్రాధాన్యత ఇస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఏర్పాటు చేసిన ఫిషింగ్ హార్బర్లు మత్స్యకారుల సొత్తు అని, వాటిపై ఎవరికి హక్కులుండవని స్పష్టం చేశారు. అవి ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేట్ చేతుల్లోకి వెళ్లనివ్వబోమని మరోసారి హెచ్చరించారు.జువ్వలదిన్నె ప్రాంతంలో జరిగిన పరిణామాలను ప్రస్తావిస్తూ, మార్చి 12న నారా లోకేష్ పర్యటన తర్వాత పరిస్థితులు మారాయని తెలిపారు. మార్చి 16న సీజ్ చేసిన బోట్లను అక్రమంగా తరలించడం జరిగిందని ఆరోపించారు. ఈ ఘటనలో బాధ్యులపై ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడాన్ని ప్రశ్నించారు.సీజ్ చేసిన బోట్లను అక్రమంగా అప్పగించారని, దీనికి రాజకీయ అండ ఉందని పేర్కొన్నారు. బోట్లను ఎత్తుకెళ్లిన వారిపై ఒక్కరినైనా అరెస్ట్ చేశారా అంటూ ప్రభుత్వాన్ని నిలదీశారు.మత్స్యకారుల సమస్యల విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.మత్స్యకారుల జీవనోపాధి పూర్తిగా సముద్రంపై ఆధారపడిందని, అలాంటి వారికి రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వం వారి పొట్టపై తన్నే విధంగా వ్యవహరిస్తోందని తీవ్రంగా విమర్శించారు. ప్రజల సమస్యలను పక్కనబెట్టి రాజకీయ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు.రాబోయే రోజుల్లో ప్రజలు సరైన తీర్పు ఇస్తారని, కళ్లుమూసి తెరిచేలోపే మూడు సంవత్సరాలు గడిచిపోతాయని వ్యాఖ్యానించారు. తిరిగి తమ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.మత్స్యకారుల సంక్షేమం, ప్రజల హక్కుల పరిరక్షణ తమ లక్ష్యమని, వాటి కోసం ఎలాంటి పోరాటానికైనా సిద్ధమని జగన్ స్పష్టం చేశారు. జువ్వలదిన్నె సభ ద్వారా మత్స్యకారుల సమస్యలు మరోసారి వెలుగులోకి వచ్చాయని, వాటి పరిష్కారానికి కృషి కొనసాగుతుందని తెలిపారు.

## పెద్దపంజాణి లో మండల ప్రజా పరిషత్

# సాధారణ సర్వసభ్య సమావేశం



**పెద్దపంజాణి ఏప్రిల్ 15(ప్రజాప్రతిభ).**

పెద్దపంజాణి మండలంలో ని ఎంపీడీఓ ఆఫీస్ నందు ఎంపీపీ ఎన్. రెడ్డెప్ప అధ్యక్షులు గా మండల పరిషత్ జనరల్ బాడీ మీటింగ్ జరిగినది. ఈ మీటింగ్ నందు ఎంపీడీఓ బాలాజీ, జడ్పీటీసీ సుష్మా కీర్తి, పలువురు ఎంపీటీసీ లు, మండల స్థాయి అధికారులు పాల్గొనినారు.ముఖ్యంగా రాబోయే వేసవి నందు త్రాగు నీటి ఎద్దడి నివారణకు తగు చర్యలు తీసుకోవాలని, మండల కేంద్రం నందు ఆఫీస్ సముదాయల వద్ద అన్ని ఎక్స్‌ప్రెస్ ఆర్టీసీ బస్సులు నిలపాలని మరియు పలమనేరు నుండి శంకర్ రాయలపేట కు ఆర్టీసీ బస్సు నడపాలని, రాయలపేట నుండి ఎ. కొత్తకోట మీదుగా పుంగనూరు వరకు బస్సు నడపాలని పలువురు సభ్యులు కోరినారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వృద్ధుల సంక్షేమం, పొగాకు నివారణపై అవగాహన



**కుప్పం ఏప్రిల్ 15 (ప్రజా ప్రతిభ)**

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ మరియు మన సంస్కృతి కళా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో 'వృద్ధుల సంరక్షణ మరియు పొగాకు నివారణ' అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ శ్రీ ఎల్ బి ప్రదీప్ కుమార్ తెలిపారు. ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ సమన్వయకర్త డాక్టర్ సి. రాజ్యలక్ష్మి మాట్లాడుతూ మన సంస్కృతి కళా సంస్థ కార్యదర్శి కలకడ రెడ్డప్ప కళాబృందం మన చిత్తూరు జిల్లాలో పలు అవగాహన కార్యక్రమాలు కల్పిస్తూ విద్యార్థులను చైతన్య పరచడం చాలా సంతోషదాయకమని తెలుపుతూ విద్యార్థులు సమాజం పట్ల బాధ్యతాయుతంగా మెలగాలి.నైతిక విలువలను కాపాడుకుంటూ మానవ సంబంధాలకు ప్రాధాన్యత ఇవ్వాలి.ముఖ్యంగా యువత పొగాకు వంటి వ్యసనాలకు దూరంగా ఉండి, వాటి నియంత్రణకు నడుం బిగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో సభ్యులు పలు సాంస్కృతిక కార్యకలాపాల ద్వారా విద్యార్థులను చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ఏ. చంద్రబాబు, శ్రీమతి నమ్రత, డాక్టర్ జి. నాగరాజు, మరియు ఈశ్వర చారి తదితర అధ్యాపకులు విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఎన్జీవో సభ్యులు గోవిందరాజులు, మల్లన్న, ఉమా తదితరులు పాల్గొని వృద్ధుల పట్ల చూపించాల్సిన ఆదరణ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థినీ విద్యార్థులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## జనాభా గణన తొలి విడత

# శిక్షణ కార్యక్రమం నిర్వహణ

**- సెన్సస్ చార్జ్ ఆఫీసర్ తహసీల్దార్ ఆధ్వర్యంలో శిక్షణ**

**- జనాభా గణనకు తొలి విడత సన్నాహక శిక్షణ**

**- పులిచెర్లలో అధికారులకు సెన్సస్ అవగాహన కార్యక్రమం**



**పులిచెర్ల, ఏప్రిల్ 15(ప్రజా ప్రతిభ)**

రాబోయే జనాభా గణన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించేందుకు తొలి విడత శిక్షణ కార్యక్రమాన్ని పులిచెర్ల మండల ప్రజాపరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సెన్సస్ చార్జ్ ఆఫీసర్‌గా తహసీల్దార్ జయసింహ అధ్యక్షత వహించారు. ఎంపీడీవో రాజశేఖర్ బాబు, ఏఎస్ఓ శ్రీనివాస్ తో పాటు మండల స్థాయి వివిధ శాఖల అధికారులు, సంబంధిత సిబ్బంది



పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ, జనాభా గణన దేశ అభివృద్ధి ప్రణాళికలకు పునాది వంటిదని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల రూపకల్పన, వనరుల పంపిణీ, భవిష్యత్ అభివృద్ధి కార్యక్రమాల అమలులో జనాభా గణాంకాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రతి ఇంటి వివరాలను కచ్చితత్వంతో నమోదు చేయడం ద్వారా ప్రభుత్వానికి విశ్వసనీయ సమాచారం అందుతుందని అన్నారు.శిక్షణలో ఇంటింటి సర్వే నిర్వహణ, కుటుంబ సభ్యుల వివరాల నమోదు, వయస్సు, విద్య, వృత్తి, నివాస పరిస్థితులు వంటి అంశాలను సవివరంగా నమోదు చేసే విధానంపై అవగాహన కల్పించారు. ఫీల్డ్ స్థాయిలో ఎదురయ్యే సమస్యలను ఎలా పరిష్కరించాలో, డేటా సేకరణలో పాటించాల్సిన జాగ్రత్తలపై అధికారులకు సూచనలు అందించారు.జనాభా గణన ప్రక్రియను సమయపాలనతో, సమర్థవంతంగా పూర్తి చేయాలని తహసీల్దార్ సిబ్బందికి ఆదేశించారు.

## చిట్టమూరు మండలంలో 2027

# జనాభా గణన శిక్షణ ఘనంగా ప్రారంభం

- జెడ్పీహెచ్ఎస్‌లో గణన అధికారులు, పర్యవేక్షకులకు ప్రత్యేక శిక్షణా తరగతులు
- తహసిల్దార్ రామయ్య జనాభా గణన దేశ అభివృద్ధికి అద్దం
- ఎంపీడీవో ఉమామహేశ్వరరావు ప్రతి గ్రామం, ప్రతి కుటుంబం గణనలో భాగం కావాలి
- డిటి నిరంజన్ సాంకేతికతతో గణన మరింత పారదర్శకత
- ప్రజల సహకారం లేకుండా గణన విజయవంతం కాదని అధికారులు స్పష్టం
- డిజిటల్ రికార్డింగ్ డేటా భద్రతపై ప్రత్యేక శిక్షణా సూచనలు
- 2027 జనాభా గణన ప్రతి పౌరుడి హక్కు ప్రతి కుటుంబం బాధ్యత!





**చిట్టమూరు ఏప్రిల్ 15 ప్రజా ప్రతిభ**

తిరుపతి జిల్లా చిట్టమూరు మండలంలోని స్థానిక జెడ్పీహెచ్ఎస్‌లో 2027 జనాభా గణన శిక్షణ ఘనంగా ప్రారంభమైంది.తహసిల్దార్ రామయ్య, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, డిటి నిరంజన్ ఆధ్వర్యంలో గణన అధికారులు, పర్యవేక్షకులు పాల్గొన్నారు.ప్రతి పౌరుడి వివరాలు ఖచ్చితంగా నమోదు చేయడం ద్వారా ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా చేరతాయని అధికారులు పేర్కొన్నారు.శిక్షణలో గణన విధానం, డిజిటల్ రికార్డింగ్,డేటా భద్రతపై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు.తహసిల్దార్ రామయ్య మాట్లాడుతూ జనాభా గణన దేశ అభివృద్ధికి అద్దం అని అన్నారు.ఎంపీడీవో ఉమామహేశ్వరరావు ప్రతి గ్రామం, ప్రతి కుటుంబం గణనలో భాగం కావాలి అని పిలుపునిచ్చారు.డిటి నిరంజన్ సాంకేతికతతో గణన మరింత పారదర్శకంగా జరుగుతుంది అని వివరించారు.గణన అధికారులు,పర్యవేక్షకులు శిక్షణలో చురుకుగా పాల్గొని ప్రశ్నలు అడిగారు.ప్రజల సహకారం లేకుండా గణన విజయవంతం కాదని అధికారులు స్పష్టం చేశారు. ప్రతి ఇంటి తలుపు తట్టి, ప్రతి వ్యక్తి వివరాలు నమోదు చేయడం గణన అధికారుల బాధ్యతగా గుర్తు చేశారు.శిక్షణలో గణన పత్రాలు, మొబైల్ యాప్ వినియోగం ప్రదర్శించారు.ప్రజలు నిజమైన వివరాలు ఇవ్వాలని, తప్పుడు సమాచారం ఇవ్వకూడదని విజ్ఞప్తి చేశారు.జనాభా గణన ద్వారా విద్య, వైద్యం, సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలవుతాయని అధికారులు తెలిపారు.చిట్టమూరు మండలంలో ఈ శిక్షణ స్థానిక ప్రజల్లో ఆసక్తి రేకెత్తించింది.2027 జనాభా గణన ప్రతి పౌరుడి హక్కు,ప్రతి కుటుంబం బాధ్యత!

## కేజీబివి స్కూల్ పిల్లలకు అందుబాటులోకి ఆటస్థలం

**గుడుపల్లి ఏప్రిల్ 15 ప్రజా ప్రతిభ :-**



గుడుపల్లి మండల పరిధిలోని అగరం క్రాస్ లో ఉన్న కేజీబివి స్కూల్ ముందుభాగంలో ఉన్న విశాలామైన ఆటస్థలం ఇదేవారికే రైల్వే లైన్ కొరకు చేసిన సర్వే లో అక్కడ అతస్థలం పోవడం తో స్థలం లేకుండా ఉన్న కేజీబివి పాఠశాల విద్యార్థిని లకు గూడు పల్లి మండల గ్రాంట్ లో సుమారు లక్ష రూపాయల గ్రాంట్ తో ఆటస్థలం ఏర్పాటు చేస్తున్నట్టు స్కూల్ చేర్మెన్, స్కూల్ ఇంచార్జ్ ఎస్ ఓ తెలిపారు అయితే మండల గ్రాంట్ లో అరశాల విద్యార్థుల కు చేస్తున్న ఆటస్థలం కు గ్రాంట్ అమౌంట్ సరిపోతుండ అన్న సందేహం పిల్లలు వ్యక్తపరిచారు

## వాకాడు గురుకులంలో
## సరస్వతీ పుత్రుడు దారా ఏసురత్నం

**వాకాడు ఏప్రిల్ 15 ప్రజా ప్రతిభ**



తిరుపతి జిల్లా వాకాడు: వాకాడులో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో దారా ఏసురత్నంజూనియర్ ఇంటర్ సిఇస్ గ్రూపు చదివి,గత నెలలో పరీక్షలు రాసిన దారా యేసురత్నం అత్యున్నత మార్కులు సాధించి సరస్వతీపుత్రుడుగా గుర్తింపు పొందాడు. ధారా ఏసురత్నం కు జూనియర్ సీఈసీ లో 500 మార్కులు గాను 473 మార్కులు వచ్చినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కిషోర్ తెలిపారు. సిఇసి గ్రూపులో ఈ మార్కులు అత్యున్నత మార్కులని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి దారా ఏసురత్నం ను ప్రిన్సిపాల్ అభినందించారు.

## నెల్లూరు జిల్లా ఆత్మకూరు నేటి
## నుంచి పల్లె వీక్షణ" సరికొత్త కార్యక్రమం


### శ్రీకారం చుట్టిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల.




**నెల్లూరు బ్యూరో ఏప్రిల్ 15(ప్రజా ప్రతిభ):**

ఆత్మకూరు మండలం నబ్బీ నగరం, బోయిల చిరువెళ్ల గ్రామాల నుంచి పల్లె వీక్షణ కార్యక్రమాన్ని లాంఛనంగా కలెక్టర్ ప్రారంభించారు.బుధవారం ఉదయం నుంచి జిల్లా అధికార యంత్రాంగం తో కలిసి నబ్బీ నగరం, బోయిల చిరువెళ్ల గ్రామాల్లో పర్యటించి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి జిల్లా కలెక్టర్ తెలుసుకున్నారు.బోయిల చిరువెళ్లలో రైతు సేవా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్, అంగన్వాడీ కేంద్రం, హౌసింగ్ కాలనీ, మినీ గోకులంను కలెక్టర్ సందర్శించరు.నబ్బీనగరం గ్రామంలో ఉపాధి హామీ పనుల వద్దకు నేరుగా వెళ్లి కూలీలతో కలెక్టర్ మాట్లాడారు.బోయిల చిరివెళ్ల గ్రామంలోని వీధుల్లో నడుచుకుంటూ ప్రజల నుంచి సమస్యలు తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి, స్థానిక అధికారుల పని తీరుపై స్వయంగా కలెక్టర్ ఆరా తీశారు.కలెక్టర్ కామెంట్స్ప్రతివారం ఒక గ్రామంలో అధికార యంత్రాంగం తో కలిసి సమగ్రంగా పర్యటించి నేరుగా ప్రజలతో మమేకమయ్యే కార్యక్రమమే పల్లె వీక్షణ క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని కూడా సమీక్షిస్తాం... ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకుంటాం. ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా అమలవుతున్నాయా. గ్రామస్థాయిలో అధికారుల పనితీరు ఎలా ఉంది.లోటుపాట్లను లోతుగా తెలుసుకుంటాం.గ్రామంలో ప్రతి సమస్యకు పరిష్కారం చూపడమే లక్ష్యంగా పల్లె వీక్షణ కార్యక్రమం అని కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు.

## ఇంటర్ ఫలితాల్లో అమరావతి
## కాలేజీ విద్యార్థుల విజయ భేరి



**వెంకటగిరి,ఏప్రిల్ 15(ప్రజా ప్రతిభ ):**

వెంకటగిరి పట్టణం రాణిపేటలోని అమరావతి జూనియర్ కాలేజీ విద్యార్థులు 2025-26 విద్యాసంవత్సరానికి సంబంధించిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి మరోసారి విజయ పతాకం ఎగురవేశారు. ఈ సందర్భంగా కాలేజీ డైరెక్టర్ వెలుగులేటి శ్రీహరి నాయుడు, కరస్పాండెంట్స్ అముదూరు సుధాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ సాలాపక్షి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వము బుధవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ ఫలితాలలో తమ కాలేజీ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి పట్టణ స్థాయిలో అగ్రస్థానాలు సాధించారని తెలిపారు.జూనియర్ ఇంటర్మీడియట్ ఫలితాలు:యం. పి. సి విభాగంలో యస్. కె.తస్లీమా -- 465/470 మార్కులతో పట్టణంలో మొదటి స్థానంపి . సుజిత -- 464/470 మార్కులతో రెండో స్థానంబై.పి. సి విభాగంలో యం . శరణ్య - 437/455 మార్కులుసి. ఈ. సి విభాగంలో వై.లోకేష్ - 464/500 మార్కులుసీనియర్ ఇంటర్మీడియట్ ఫలితాలలో యం. పి. సి విభాగంలో యస్ . మదన్ కుమార్ -- 991/1000 మార్కులతో పట్టణంలో మొదటి స్థానంసి. హెచ్ . హాసిని - 991/1000 మార్కులతో పట్టణంలో మొదటి స్థానంజి . దీపిక - 990/1000 మార్కులతో పట్టణంలో రెండో స్థానంబై. పి. సి విభాగంలో యం. డి . నస్రీన్ - 989/1000 మార్కులతో పట్టణంలో మొదటి స్థానంసి. ఈ. సి విభాగంలో యస్. కె . ఆసిఫ్ - 951/1000 మార్కులతో పట్టణంలో మొదటి స్థానంలో నిలవడం జరిగిందని తెలిపారు. ఈ విజయానికి కాలేజీ యాజమాన్యం విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల సమర్థమైన బోధన, తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని వారు పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇంకా మెరుగైన ఫలితాల కోసం కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల విజయం పట్ల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.


## బాల్య వివాహాలు నిర్మించడంలో
## ప్రజలు భాగస్వామ్యం కావాలి




**పలమనేరు ఏప్రిల్ 15( ప్రజా ప్రతిభ)**

సమాజంలో అనాగరికంగా జరుగుతున్న బాల్య వివాహాలు నిర్మూలించడంలో ప్రజలు భాగస్వామ్యం కావాలని, అది వారితోనే సాధ్యమవుతుందని ఐ సి డి ఎస్, సి డి పి ఓ ఉమా రాణి పేర్కొన్నారు. అందులో భాగంగా బుధవారం పలమనేరు రూరల్ మండలం టీ. వడ్డూరు గ్రామంలో ఐసిడిఎస్ , సూపర్వైజర్ మాధవి లత ఆధ్వర్యంలో బాల్య వివాహాలు నిర్మూలిద్దాం అనే నినాదంతో కళాకారుడు శంకర్ వారి బృందంతో ఆట, పాట ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ బాల్యవాలు జరిపించడం వలన కలిగే నష్టాలు, గురించి, అదేవిధంగా అనర్థాలు గురించి క్లుప్తంగా వివరించడం జరిగిందన్నారు. పౌష్టికాహారం తినడం వలన మనిషికి కలిగే లాభాలు, తినకపోవడం వలన కలిగే భారీ నష్టాలను ప్రజలకు వివరించడం జరిగింది అన్నారు. సమాజంలో బాలురు తో పాటు బాలికలకు సమాన విద్యను అందించే బాధ్యత తల్లిదండ్రులు దేనని తెలిపారు. బాలికలను అన్ని రంగాల్లో ప్రవేశించడం వలన సమ సమాజం ఏర్పడడానికి అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కళాజాత బృందం, కౌన్సిలర్ మురళి, సంఘమిత్ర, ఆరోగ్య సిబ్బంది. గ్రామస్తులు, అంగన్వాడీ వర్కర్లు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో టాప్
## ర్యాంకులతో "విద్యాకేతన్" ప్రభంజనం




**వి.కోట ఏప్రిల్ 15( ప్రజా ప్రతిభ న్యూస్):**

వి.కోట మండలంలో డి కే నగర్ లో గల విద్యాకేతన్ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచింది. బుధవారం విడుదలైన ఫలితాల్లో కళాశాల విద్యార్థులు మండల స్థాయిలోనే కాకుండా, అత్యుత్తమ మార్కులతో తమ ఆధిపత్యాన్ని చాటుకున్నారు.
ప్రతిభ కనబరిచిన విద్యార్థుల వివరాలు ఇలా ఉన్నాయి.సీనియర్ బైపిసి నుంచి ఎస్. అయేషా 987/1000 మార్కులతో అగ్రస్థానంలో నిలిచింది.ఎంపీసీ నుంచి వై. ఇందుమతి 980/1000 మార్కులు,సీఈసి నుంచి ఎస్. ఫౌజియా 966/1000 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ తెలిపారు. అదేవిధంగా ప్రథమ సంవత్సరం నుంచి ఎంపీసీ విభాగంలో కె. జి. గిరివర్షిణి 457/470 మార్కులు,ఎం ఈ సి నుంచి ఎన్ కావ్య 487/500, బైపిసి నుంచి షైక్ రైనా 438/470 మార్కులు , సిఈసి నుంచి కె. హిందుజ 483/500 మార్కులు సాధించారు.మండలంలోనే అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను కళాశాల మేనేజ్మెంట్ మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. యుగంధర్ రెడ్డి అభినందించారు. విద్యార్థుల కష్టానికి, అధ్యాపకుల బోధనా పటిమకు ఈ ఫలితాలే నిదర్శనమని వారు కొనియాడారు.ఈ విజయం పట్ల కళాశాల సిబ్బంది మరియు విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజా
## సమస్యల పరిష్కారంలో నిరంతరం ఎంపీ



**కుప్పం ఏప్రిల్ 15 (ప్రజాప్రతిభ)**

పోరాడుతున్న ధీటైన నాయకులు చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల బిప్రసాదరావు మరియు కుప్పం నియోజకవర్గం సమన్వయ కమిటీ చైర్మన్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పార్టీ అత్యున్నత వేదిక అయిన పొలిట్ బ్యూరోలో స్థానం లభించడం పట్లఎమ్మార్పీఎస్ చిత్తూరు జిల్లా మాజీ అధ్యక్షులు ఎంపీ ప్రకాష్ ఘనంగా అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎంపీ ప్రకాష్ మాట్లాడుతూ --పార్టీ కోసం అహర్నిశలు శ్రమించే నాయకత్వానికి ఇది తగిన గుర్తింపని పేర్కొన్నారు.దగ్గుమల్ల ప్రసాదరావు , కంచర్ల శ్రీకాంత్ గారు ఇద్దరూప్రజల కోసం పోరాడే యోధులుగా, పార్టీకి బలమైన స్థంభాలుగా నిలుస్తున్నారని కొనియాడారు.పార్టీ బలోపేతం, సామాజిక న్యాయం, పీడిత వర్గాల అభ్యున్నతి దిశగావారి నాయకత్వం మరింత దూకుడుగా ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ,భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.తెలుగుదేశం పార్టీని ప్రజల హృదయాల్లో మరింత బలంగా నిలబెట్టే శక్తిఈ ఇద్దరు నాయకుల్లో ఉందని స్పష్టం చేస్తూఎంపీ ప్రకాష్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలు

### - ముఖ్యఅతిథి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి



**నెల్లూరు బ్యూరో ఏప్రిల్ 15(ప్రజా ప్రతిభ):**

నెల్లూరు జిల్లా సర్వేపల్లి నియోజకవర్గం నేలటూరు పాలెం గ్రామంలో రూ. 30.39 లక్షలతో తో నూతనంగా నిర్మించిన అంతర్గత సిమెంట్ రోడ్లను మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ప్రారంభించారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వంలో పల్లె సీమలు అభివృద్ధికి చిరునామాగా నిలుస్తున్నాయని మంత్రి అన్నారు.అనంతరం సర్వేపల్లి నియోజకవర్గం ముత్తుకూరులో అన్న క్యాంటీన్ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ప్రారంభించారు.సహచర నేతలతో కలిసి అన్న క్యాంటీన్ లోమంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి టోకెన్ తీసుకుని భోజనం చేశారు.శుచి, శుభ్రతతో కూడిన అన్న క్యాంటీన్ భోజనం చాలా బాగుందంటూ మంత్రి కితాబిచ్చారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో అన్న క్యాంటీన్ లు పేదవాడి ఆకలి తీర్చే అన్నపూర్ణగా మారాయన్నరు.ఈ కార్యక్రమాల్లో మంత్రితో పాటు పాల్గొన్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర యాదవ్, మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య తదితరులు పాల్గొన్నారు.

https://prajaprathibha.com
RNI: APTEL 2013/54721

## ఇంటర్ ఫలితాల్లో ప్రభంజనం

# సృష్టించిన కేజీ బీవీ బాలికలు




**గంగవరం ఏప్రిల్ 15( ప్రజా ప్రతిభ)**

గంగవరం మండల పరిధిలో ప్రభుత్వం ద్వారా నిర్వహిస్తున్న కేజీబీవీ పాఠశాలలో చదువుతున్న బాలికలు ఇంటర్, మొదట, ద్వితీయ సంవత్సరాల ఫలితాల్లో మంచి మార్కులతో ప్రభంజనం సృష్టించారని పాఠశాల ప్రిన్సిపాల్ రోహిణి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మంచి ఫలితాలు సాధించిన విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఆనందముతో ఆమె మాట్లాడుతూ రాత్రింబవళ్లు మా సిబ్బంది చేసిన సాహసమే ఇంటర్ పరీక్షల్లో మంచి ఫలితాలు వచ్చాయని ఆనందం వ్యక్తం చేశారు. పిల్లలు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అనుభవం కలిగిన ఉపాధ్యాయుల చేత నాణ్యమైన విద్యను అందించమన్నారు. అదేవిధంగా రాత్రి వేళల్లో అదనపు తరగతులు నిర్వహించి విద్యార్థులకు మంచి జ్ఞానోదయం కలిగించామన్నారు. మంచి ఫలితాలు రావడానికి ప్రయత్నించిన ఉపాధ్యాయులకు వారు చెప్పిన పాఠాలను దృష్టిలో పెట్టుకొని పరీక్షల్లో క్షుణ్ణంగా రాసి ఎక్కువ మార్కులతో పాటు పాఠశాలకు మంచి పేరు తెచ్చినందుకు బాలికలకు ధన్యవాదాలు తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో సీఈసీ నందు టి.చందన,466/500 , కె మౌల శ్రీ 466/500, ఎస్. జ్యోతి 488/500 మార్కులు సాధించారన్నారు. అదేవిధంగా ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఏ .లతా 949/1000, వి.జై శ్రీ 901/1000, కే. సౌమ్య 887/1000 మార్కులు సాధించారన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి మార్కులు సాధించడానికి ఇక్కడ చదువుతున్న బాలికలకు నాణ్యమైన చదువును అందించి పాఠశాలకు మంచి పేరు తెస్తామన్నారు.

## మంత్రి నారా లోకేష్‌ను కలసిన ఎమ్మెల్యే కురుగొండ్ల

### టీడీపీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన సందర్బంగా

### నారా లోకేష్‌కు ఎమ్మెల్యే కురుగొండ శుభాకాంక్షలు



**వెంకటగిరి, ఏప్రిల్ 15(ప్రజా ప్రతిభ ):**

తిరుపతి పట్టణం రాజీవ్ గాంధీ కాలనీలో ఎన్టీఆర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవం, అనంతరం చంద్రగిరి హైస్కూల్ గ్రౌండ్స్ లో స్వర్గీయ నారా రామ్మూర్తినాయుడు క్రీడా వికాస కేంద్రం ప్రారంభోత్సవం సందర్బంగా తిరుపతి విమానాశ్రయానికి చేరుకున్న మంత్రి నారా లోకేష్ ను వెంకటగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ మర్యాద పూర్వకంగా కలిశారు. అలాగే టీడీపీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన నారా లోకేష్ కు ఎమ్మెల్యే కురుగొండ్ల శు భాకాంక్షలు తెలియ జేసారు.

## పోషణ పక్వడా కార్యక్రమం...



**వెంకటగిరి, ఏప్రిల్ 15(ప్రజా ప్రతిభ ):**

8వ రాష్ట్రీయ పోషణ పక్వాలో భాగంగా ఏప్రిల్ 9నుండి 23వరకు కార్యక్రమాలు జరుగుతాయాని అంగన్వాడీ సి. డి . పి. వో శంషాద్ బేగం తెలిపారు. ఇందులో భాగంగా బుధవారం వెంకటగిరి ఐ. సి. డ్. యస్ ప్రాజెక్ట్ వెంకటగిరి వెలుగు కార్యాలయం నందు పోషణ పక్వాడా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధిగా యం. పి. డి . వో గుణ శేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పిల్లల సమగ్ర అభివృద్ధికి తల్లి దండ్రులు ప్రతిరోజు కొంత సమయం కేటాయించాలని తెలిపారు. పిల్లలకు సంప్రదాయం ఆహారపు అలవాట్లు నేర్పించాలని తెలిపారు. సి.డి .పి. వో శంషాద్ బేగం మాట్లాడుతూ తల్లులకు బిడ్డల సంరక్షణ, గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన పౌష్టిక ఆహారంపై అవగాహనా కల్పించడం జరిగింది. పిల్లలకు ఆహార విషయంలో జాగ్రత్తలు పాటించాలని,జంక్ ఫుడ్ ఆహారం ద్వారా కలిగే నష్టాలను వివరించడం జరిగింది . తల్లి బిడ్డ పుట్టిన ఆరు నెలల వరకు తల్లి పలు మాత్రమే ఇవ్వాలన్నారు. తరువాత మాత్రమే అనుబంధ పోషక ఆహారం ఇవ్వాలని తెలిపారు. ఏ. పి. యం శైలజ మాట్లాడుతూ సభ్యులు ప్రతి ఒక్కరికి వి. ఓలు పోషణ విషయంలో అవగాహనా కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వి ఓలుఏపి.లు, సి.సి.లు పాల్గొన్నారు.


## గూడూరు స్టూడెంట్ లీడర్ నుంచి.. ఆంధ్రప్రదేశ్ టీడీపీ

# ప్రధాన కార్యదర్శి వరకు ఎదిగిన పాశం సునీల్ కుమార్

- వాగ్ధాటి, దూకుడు రాజకీయ శైలితో “ఫైర్ బ్రాండ్” నాయకుడిగా గుర్తింపు పొందిన పాశం.
- టీడీపీ తరపున కీలక పాత్ర పోషించి నాటి ప్రభుత్వ వైఫల్యాలపై, ముఖ్యంగా నేటి ప్రతిపక్ష నాయకులపై తీవ్రస్థాయిలో విమర్శలు.
- ప్రజా సమస్యలపై అలుపెరుగనిపోరాటం.
- గూడూరు రాజకీయాల్లో ఒక బలమైన శక్తిగా కొనసాగుతున్న పాశం.
- 44ఏళ్ల చరిత్ర ఉన్న తెలుగుదేశం పార్టీ శాఖకు రాష్ట్ర ప్రధాన ఎన్నికైనా పాశం.
- నమ్మిన వారిని అందలం ఎక్కించడం పాశం నైజం.








**నెల్లూరు బ్యూరో ఏప్రిల్ 15(ప్రజా ప్రతిభ):**

గూడూరు స్టూడెంట్ లీడర్ నుంచి.. ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి వరకు ఎదిగిన పా శిం సునీల్ కుమార్ అంటే చాలా మంది యువతకు ఎంతో ఇష్టమైన నాయకుడు. ఆయన ముక్కుసూటి మాటలతో ప్రత్యర్థులను ఇరకాటంలో పెట్టేస్తారు. ఆయన 31 ఏళ్ల నుంచే రాజకీయాల్లో ఉన్నా 44 ఏళ్ల చరిత్ర ఉన్న తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి ఎన్నిక అయ్యారు. మాస్ మాటలతో పాశిం సునీల్ కుమార్ తనకంటూ ఒక ప్రత్యేక ఫేమ్‌ను సంపాదించుకున్నారు. ఆయన ఏం చేసినా సంచలనమే.. విమర్శలు.. నిరసనలు ఇలా పా శిం సునీల్ కుమార్ చేసే ప్రతి పని ప్రత్యర్థి పార్టీలకు చెమటలు పట్టిస్తుంటాయి. పాశిం సునీల్ కుమార్ ను ఆయన అనుచరులు ముద్దుగా మన సునీల్ – మన గూడూరు అని పిలుచుకుంటారు. పెద్ద నాయకులను సైతం దీటుగా ఎదుర్కొనే నేతగా ఎదిగారు సునీల్ కుమార్ .1969 జులై 3న ఉమ్మడి నెల్లూరు జిల్లా గూడూరు పట్టణంలోఅయన జన్మించారు. ఆయన తల్లిదండ్రులు దివంగత పెంచలయ్య , సరోజనమ్మ సునీల్ కుమార్ పదో తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో చదివారు. ఇంటర్ డిగ్రీ ఎస్ కె ఆర్ ప్రభుత్వ కాలేజీలో పూర్తి చేశారు. సునీల్ కుమార్ లో చిన్నప్పటి నుంచే లీడర్ లక్షణాలు ఉండేవి. ఆయన కూడా స్టూడెంట్ లీడర్‌గా పనిచేశారు. ఆ తర్వాత మెల్లిగా వివాహం చేసుకొని 1995 లో రాజకీయ రంగంలోకి అడుగుపెట్టారు. సునీల్ కుమార్ తల్లితండ్రులు విద్యా వంతులు ఆర్థికంగా ఉన్న కుటుంబం కావడం విశేషం, మొదటి నుండి సునీల్ కుమార్ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. లైఫ్‌లో కాస్త సెటిల్ అయ్యాయని అనుకున్న తర్వాత.. 1995లో సంధ్యా రాణిని సునీల్ కుమార్ మ్యారేజ్ చేసుకున్నారు. వీరికి ఒక కుమారుడు కూడా ఉన్నారు.1995 నుండి 2000 గూడూరు మున్సిపల్ చైర్మన్ గా బాధ్యతలు నిర్వహించారు. అప్పుడు 1997 లో అన్న ఎన్ టి ఆర్ పార్టీ నుంచితిరుపతి పార్లమెంట్ అభ్యర్థి గాపోటీ చేసి ఓటమి చెందారు.2004,2009 ఎన్నికల్లో టీడీపీటికెట్ ఆశించి భంగపడ్డారు.2001లో వెలుగు ప్రాజెక్టు సీసీ గా పనిచేసి ప్రజలకు సునీల్ కుమార్ చేరువయ్యారు. 2013 లో టీడీపీ గుడ్ భాయ్ చెప్పి వైసీపీ లో చేరిన సునీల్ కుమార్ 2014 ఎన్నికల్లో వైసీపీ తరుపున గూడూరు నియోజకవర్గం శాసన సభ్యులు గా టికెట్ తెచ్చుకొని గెలుపొందారు.కొన్ని అనివార్య పరిస్థితుల కారణంగా సునీల్ కుమార్ 2016 లో సొంత గూడు టీడీపీ లో చేరి అభివృద్ధి ప్రధాతగా ఎదిగి గూడూరు నియోజకవర్గం అభివృద్ధి కోసం 2 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి చరిత్ర సృష్టించారు.2019 ఎన్నికల్లో వైసీపీ సునామి ఎన్నికల్లో టీడీపీ తరుపున గూడూరు ఎమ్మెల్యే గా పోటీ చేసి ఓడిపోయిన సునీల్ కుమార్, 5 ఏళ్లల్లో ప్రతీ పక్షనేత గా ఎన్నో సవాళ్లు ఎదుర్కొని నిలబడ్డారు. 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వ సునామి లో గూడూరు ఎమ్మెల్యే గా రెండో సారి గెలుపొందారు.టీడీపీ చేపట్టిన ఎన్నో ఉద్యమాల్లో సునీల్ కుమార్ యాక్టివ్‌గా పాల్గొన్నారు. లోకేష్ బాబు చేపట్టిన యువ గళం పాద యాత్రలోకీలక పాత్ర పోషించారు. సునీల్ కుమార్ పార్టీని నమ్ముకుని.. పార్టీకోసం నిలబడటంతో 2026 లో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా నియమించారు చంద్రబాబు.

**నమ్మిన వారిని అందలం ఎక్కించడం” పాశిం నైజం.**

నమ్మిన వారిని అందలం ఎక్కించడం” ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ నైజం , తమపై నమ్మకం ఉంచి, కష్ట సమయాల్లో అండగా నిలిచిన వారికి ఉన్నత పదవులు, గౌరవం అధికారాలను కల్పించడం సునీల్ కుమార్ లక్ష్యం,కష్టపడిన వారిని గుర్తించి, వారికి తగిన ప్రతిఫలం ఇవ్వడం సునీల్ కుమార్ ముఖ్య ఉద్దేశం దింతో ప్రజల్లో సునీల్ కుమార్ అపారమైన నమ్మకం కలిగి మన సునీల్ –మన గూడూరు అంటూ ముద్దుగా పిలుచుకోవడం పరిపాటిగా మారింది.తెలుగుదేశం పార్టీ , సునీల్ కుమార్ కోసం కష్టపడి, క్లిష్ట పరిస్థితుల్లోనూ వెన్నుదన్నుగా నిలిచిన వారికి సముచిత గౌరవం కల్పించడం నమ్మిన వారిని (వీర విధేయులను) ఉన్నత స్థానంలో కూర్చోబెట్టడం, కష్ట సమయాల్లో పార్టీ గీత దాటని వారిని ఆదరించడం సునీల్ కుమార్ నైజం.

## పేదవాడి ఆకలి తీర్చే దిశగా మరో అడుగు

# చోడవరంలో ‘అన్న క్యాంటీన్’ ప్రారంభం!





**చోడవరం, ఏప్రిల్15, ప్రజా ప్రతిభ.**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చేపట్టిన ‘అన్న క్యాంటీన్ల’ విస్తరణలో భాగంగా నేడు ఒక కీలక ఘట్టం ఆవిష్కృతమైంది.? బుధవారం పల్నాడు జిల్లాలోని ధరణి కోటలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెండవ దశ అన్న క్యాంటీన్లను అధికారికంగా ప్రారంభించారు. ఈ విడతలో భాగంగారాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో కొత్తగా 62 అన్న క్యాంటీన్లను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు.ఒక్కో క్యాంటీన్ భవన నిర్మాణానికి సుమారు 60 లక్షల రూపాయల భారీ వ్యయంతో, అన్ని వసతులతో కూడిన శాశ్వత భవనాలను ప్రభుత్వం నిర్మించింది.కేవలం 5 రూపాయలకే నాణ్యమైన టిఫిన్, మధ్యాహ్నం మరియు రాత్రి భోజనాన్ని సామాన్యులకు అందిస్తున్నారు.అనకాపల్లి జిల్లా చోడవరంలో అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవం అత్యంత ఘనంగా జరిగింది. నియోజకవర్గ శాసనసభ్యులు కేఎస్ఎన్ఎస్ రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అభివృద్ధిపై స్పష్టమైన భరోసా కనిపించింది. చోడవరం నియోజకవర్గ అభివృద్ధికి, తొలి అడుగుగా ఈ కార్యక్రమ విజయానికి క్యాంటీన్ ఏర్పాట్లు అత్యంత నాణ్యంగా జరిగాయి.కార్యక్రమంలో టీడీపీ, జనసేన, మరియు బీజేపీ పార్టీల మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఐక్యతను చాటారు.నాయకుల సందేశం: “పేదవాడి కడుపు నింపడమే దైవకార్యం” అనే సంకల్పంతో చంద్రబాబు నాయుడు మరియు పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని ప్రభుత్వం ఈ అడుగు వేసిందని నాయకులు కొనియాడారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన ఈ పథకాన్ని ప్రస్తుత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పునఃప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని వేలాది మంది కూలీలకు, సామాన్యులకు మరియు బాటసారులకు తక్కువ ధరకే పౌష్టికాహారం అందనుంది. ప్రభుత్వ నిర్ణయం పట్ల మరియు ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు చొరవ తో చోడవరం ప్రజలు హర్ష వ్యక్తం చేస్తున్నారు..

## జనసేన పార్టీలోనే మహిళలకు సముచిత స్థానం

### - మహిళా శక్తికి జనసేన జేజేలు”- పీవీఎస్ఎన్ రాజు



**చోడవరం,ఏప్రిల్ 15, ప్రజా ప్రతిభ.**

జనసేన పార్టీ మహిళా సాధికారతకు మరియు వారికి రాజకీయంగా పెద్దపీట వేయడానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని చోడవరం నియోజకవర్గ ఇన్చార్జి పీవీఎస్ఎన్ రాజు అన్నారు. మంగళవారం చోడవరంలో నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన వీర మహిళా అధ్యక్షురాలిగా నియమితులైన నందవరపు రమాదేవి నాయుడు ని ఆయన ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా పీవీఎస్ఎన్ రాజు మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ ఆశయాల ప్రకారం సమాజంలో మార్పు తీసుకురావడంలో మహిళల పాత్ర కీలకమని పేర్కొన్నారు. క్షేత్రస్థాయి లో పార్టీని బలోపేతం చేయడంలో వీర మహిళలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు.

**కార్యక్రమ ముఖ్యాంశాలు: గౌరవ సత్కారం:**

నియోజకవర్గ బాధ్యతలు స్వీకరించిన రమాదేవి నాయుడు కి పీవీఎస్ఎన్ రాజు మరియు ఇతర నేతలు శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలతో అభినందనలు తెలిపారు.రాబోయే రోజుల్లో చోడవరం నియోజకవర్గంలో మహిళా చైతన్య యాత్రలు మరియు సేవా కార్యక్రమాలను ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా నేతలు వెల్లడించారు. ఈ అభినందన సభలో నియోజకవర్గ స్థాయి జనసేన నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో వీర మహిళలు పాల్గొన్నారు.?”పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, చోడవరం నియోజకవర్గంలో జనసేన జెండాను రెపరెపలాడిస్తాను” అని నందవరపు రమాదేవి నాయుడు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## డి,యర్రవరం పంచాయతీ ప్రత్యేక అధికారి



**గా హౌసింగ్ ఏఈ ఎ, జోగారావు**

నాతవరం, ఏప్రిల్,15, ప్రజా ప్రతిభ నాతవరం మండలం డి, ఎర్రవరం పంచాయతీ ప్రత్యేక అధికారిగా బుధవారం హౌసింగ్ ఏ ,ఈ, ఎ, జోగారావు బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ త్రాగునీరు పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, మాజీ సర్పంచ్ ఇనపసప్పల సత్య, తెలుగుదేశం నాయకులు రామకృష్ణ సిహెచ్ బెన్నయ్య నాయుడు పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు

# సంపూర్ణ ఆరోగ్యమే పోషణ్ పఖ్వాడా లక్ష్యం

**- అంగన్వాడి సూపర్వైజర్ రమ్య ..**

**- అంగన్వాడి కేంద్రాలలో పక్షోత్సవ కార్యక్రమాలు ..**

**- ఏప్రిల్ 9 నుండి 23 వరకు**

**అంగన్వాడి కేంద్రాల ద్వారా అవగాహన కార్యక్రమాలు**

ఎలమంచిలి( ప్రజా ప్రతిభ )ఏప్రిల్ 15:

సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా అంగన్వాడి కేంద్రాలలో (పోషణ్ పఖ్వాడా) పక్షోత్సవాలు నిర్వహిస్తున్నట్లు అంగన్వాడి సూపర్వైజర్ రమ్య తెలిపారు. ఎలమంచిలి సిడిపిఓ రమాదేవి ఆదేశాల మేరకు గర్భిణులు, బాలింతలు చిన్నారులలో పోషకాహార లోపాన్ని నివారించి, సంపూర్ణ ఆరోగ్యాన్ని పెంపొందించడానికి ప్రభుత్వం నిర్వహిస్తున్న 15 రోజుల ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. 2026 ఏప్రిల్ 9 నుండి 23 వరకు జరుగుతున్న ఈ పక్షోత్సవాలలో అంగన్‌వాడీల ద్వారా పౌష్టికాహారం, పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తారన్నారు. ముఖ్యంగాపోషణ పక్షోత్సవాల ముఖ్య లక్ష్యం: పోషణ్ అభియాన్ లో భాగంగా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడం.స్వచ్ఛమైన నీరు, పారిశుద్ధ్యం, పోషకాహార లోపాన్ని అధిగమించడం,అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు మరియు 6 ఏళ్ల లోపు పిల్లలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించడం 1000 రోజుల సంరక్షణ (గర్భధారణ నుండి పిల్లలకు రెండేళ్లు వచ్చే వరకు)పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని అంతేకాకుండాఅవగాహన ర్యాలీలు, పోషకాహార ప్రదర్శనలు, ఆరోగ్య పరీక్షలు చేపడుతున్నమని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా సమాజంలో పోషకాహారం, ఆరోగ్యం, విద్యపై విస్తృత అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. ఎలమంచిలి మున్సిపాలిటీ పెద్దపల్లి సచివాలయం పరిధిలో



మంత్రి పాలెం అంగన్వాడీ కేంద్రంలో అవగాహన ర్యాలీకార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ రమ్య అంగన్వాడి వర్కర్లు ఉదయ్ , మంగ, ధనలక్ష్మి ,రమ ,భవాని, కుమారి తదితరులు పాల్గొన్నారు

## సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి




నాతవరం, ఏప్రిల్ 15, ప్రజా ప్రతిభ,

రాష్ట్రంలో సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులను తక్షణమే రెగ్యులర్ చేయాలని అమలుచేసిన వేతనాలు తక్షణమే పెంచాలని అలాగే వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ మే నెల 15 న తలపెట్టిన ప్రకాశం బ్యారేజ్ నుండి విద్యా శాఖా మంత్రి శ్రీ నారా లోకేష్ గారి ఇంటికి పాదయాత్ర కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ నాతవరం మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద బుధవారం పాదయాత్ర పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో ఎంఆర్సి సిబ్బంది శ్రీనివాస నాయుడు, అకౌంటెంట్ నాయుడు, టీ, సాంబమూర్తి గోవిందు, సత్యవేణి వెంకటలక్ష్మి, కృష్ణవేణి సిఆర్ఎంటిలు లు, పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్దండపురంలో కేరళ సాంప్రదాయ రీతిలో వైభవంగా 'విషు' మహోత్సవం



నక్కపల్లి, ఏప్రిల్ 15, (ప్రజా ప్రతిభ) :

కేరళ రాష్ట్రంలో అయ్యప్ప స్వామికి నియమనిష్ఠలతో నిర్వహించే సాంప్రదాయ కార్యక్రమమైన 'విషు' పండుగను నక్కపల్లి మండలం ఉద్దండపురం గ్రామంలో బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. కేరళలో కొత్త సంవత్సర ప్రారంభాన్ని సూచించే ఈ ముఖ్య పండుగను అదే సాంప్రదాయ రీతిలో ఇక్కడ జరుపుకోవడం విశేషం.హరిహరపుత్ర అయ్యప్ప స్వామి కమిటీ చైర్మన్ వీరంరెడ్డి రమేష్, ఉప చైర్మన్ వెలంశెట్టి శ్రీను, గురుస్వాములు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఈ విషు మహోత్సవం కన్నులపండువగా సాగింది. ఉదయం అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహాన్ని పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించి పల్లకీలో ఉంచి గ్రామ వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. స్వామివారి దర్శనంతో గ్రామస్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో అయ్యప్ప స్వామివారికి భక్తులు, గ్రామ పెద్దలు, నాయకుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాలు, పంచదార, పళ్ళు, పంచామృతాలతో స్వామివారికి అభిషేకం చేశారు. భక్తులు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ విషు మహోత్సవానికి వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ, పాయకరావుపేట నియోజకవర్గ టీడీపీ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి శీరం నరసింహమూర్తి, వైసీపీ మండల అధ్యక్షుడు గొర్ల గోవిందరావు, ఉద్దండపురం గ్రామ ఎంపీటీసీ బచ్చల రాజు, మాజీ సర్పంచ్ పొడగట్ల వెంకటేశ్వరరావు తదితర నాయకులు ముఖ్య అతిథులుగా హాజరై స్వామివారికి పాలాభిషేకాలు చేశారు. ఈ కార్యక్రమంలో పలు రాజకీయ పార్టీల మండల ఎయకులు, అయ్యప్ప భక్తులు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విషు ఉత్సవాన్ని విజయవంతం చేశారు. కేరళ సంప్రదాయాన్ని ప్రతిబింబించేలా నిర్వహించిన ఈ ఉత్సవం ఉద్దండపురం గ్రామంలో ఆధ్యాత్మిక శోభను నింపింది.

## పొలిట్‌బ్యూరో సభ్యురాలిగా మరోసారి హోంమంత్రి అనిత

**- సీఎం చంద్రబాబు, మంత్రి**

**లోకేష్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు**



నక్కపల్లి, ఏప్రిల్ 15, (ప్రజా ప్రతిభ) :

తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యురాలిగా మరోసారి ఎంపిక కావడం పట్ల రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత హర్షం వ్యక్తం చేశారు. పార్టీ పట్ల తన విధేయతను, అంకితభావాన్ని గుర్తించి మరోసారి ఈ బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌కు ఆమె హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా బుధవారం మంత్రి అనిత మాట్లాడుతూ.. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా కృషి చేస్తానని స్పష్టం చేశారు. పార్టీ బలోపేతం కోసం నిరంతరం శ్రమిస్తానని, అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని పేర్కొన్నారు.విధేయతకు ప్రాధాన్యతనిస్తూ సామాజిక సమీకరణాలకు పెద్దపీట వేసిన ఈ కొత్త కమిటీలు పార్టీ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపుతున్నాయని మంత్రి అనిత అభిప్రాయపడ్డారు.

## టీడీపీ శ్రేణుల సంబరాలు: లోకేష్‌కు వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి, అనితకు పొలిట్‌బ్యూరో స్థానం



నక్కపల్లి, ఏప్రిల్ 15, (ప్రజా ప్రతిభ) :

నక్కపల్లి మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. పార్టీ యువ నాయకులు నారా లోకేష్ ని టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించడంతో పాటు రాష్ట్ర హోం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత కి మరోసారి పొలిట్‌బ్యూరో సభ్యురాలిగా అవకాశం కల్పించడంపై పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి.పాయకరావుపేట నియోజకవర్గం కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో నక్కపల్లి మండల పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం స్వీట్లు పంచుకుని తమ ఆనందాన్ని పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు, గోసల తాతారావు, కళ్లేపల్లి అప్పలరాజు, దార్ల కృష్ణ, వైబోయిన రమణ, మున్నిషాభేగం, శంకరావు, అడ్డూరి లోవరాజు, పిక్కి గంగరాజు, పిక్కి సత్తియ్య, పిక్కి కోదండరావు, గోవిందరావు, కొండలరావు తదితర నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## అగ్ని బాధితురాలు పావాడ విజయకు ఎ.పి.ఓ సూర్యమని , మేటులు 12000 అందజేత



గొలుగొండ, ఏప్రిల్ 15 (ప్రజా ప్రతిభ)

గొలుగొండ మండలం ఎ. ఎల్. పురం గ్రామానికి చెందిన పావాడ విజయ తన నివాసముంటున్న ఇల్లు ప్రమాదవశాత్తు మంగళవారం కాలి బూడిదైన విషయం విధితమే. అయితే ఈ విషయంపై స్పందించిన మండల ఏ పి ఓ సూర్యమని ఆయా ఘటనా స్థలాన్ని సందర్శించి ఆయా కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చారు. అదేవిధంగా వి. బి. జి రాంజీ గ్రూప్ మేట్లు ఆధ్వర్యంలో. చిన్న టి.ఎ దినేష్ చేతి మీదగా 12వేల రూపాయలు బాధితురాలు పావడ విజయ కు సాయంగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

## సర్పంచుల పదవీకాలం ముగింపు

**- రేబాక పంచాయతీకి ప్రత్యేక**

**అధికారిగా కృపావతి బాధ్యతల స్వీకరణ**





నక్కపల్లి, ఏప్రిల్ 15, (ప్రజా ప్రతిభ) :

రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీల సర్పంచుల పదవీకాలం ముగియడంతో పాలనా వ్యవస్థలో ఏర్పడిన శూన్యాన్ని భర్తీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పంచాయతీల సజావు పాలనకు ఆటంకం కలగకుండా ప్రతి గ్రామ పంచాయతీకి ప్రత్యేక అధికారులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఈ నేపథ్యంలో అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం రేబాక గ్రామ పంచాయతీకి ప్రత్యేక అధికారిగా కృపావతి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామ కూటమి నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు ఆమెకు ఘన స్వాగతం పలికారు.గ్రామ పెద్దలు ప్రత్యేక అధికారి కృపావతికి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని ఆమెను కోరారు.ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి కృపావతి మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించేందుకు కృషి చేస్తానని, గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. పారదర్శక పాలన అందించడంలో గ్రామస్తుల సహకారం ఎంతో అవసరమని ఆమె పేర్కొన్నారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది, వార్డు సభ్యులు, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో శ్రీ ప్రకాష్ విద్యార్థుల సత్తా



నక్కపల్లి, ఏప్రిల్ 15, (ప్రజా ప్రతిభ) :

నేడు విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో శ్రీ ప్రకాష్ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి కళాశాల ఖ్యాతిని ఇనుమడింపజేశారని కళాశాల ప్రిన్సిపల్ వి.వి.ఎస్.ఎస్. భానుమూర్తి తెలిపారు.ద్వితీయ సంవత్సర ఫలితాల్లో బై.పి.సి విభాగంలో ఆర్.ఎన్.ఎస్. భవ్య 1000 మార్కులకు 989 మార్కులు సాధించగా, ఎం.పి.సి విభాగంలో కె.ఆర్.ఎస్. నగేష్ 986 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచారు.ప్రథమ సంవత్సర ఫలితాల్లో ఎం.పి.సి విభాగంలో 470 మార్కులకు 465 మార్కులతో సిహెచ్. చంద్రిక, వి. వర్షిణి, ఎస్. నాగ జ్యోతిక ప్రతిభ చాటారు. బై.పి.సి విభాగంలో వై.ఎస్. కల్యాణి 455 మార్కులకు 449 మార్కులు సాధించి కళాశాలకు పేరు తెచ్చారు.ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను విద్యా సంస్థల అధినేత సిహెచ్.వి.కె. నరసింహారావు, సంయుక్త కార్యదర్శి సిహెచ్. విజయ్ ప్రకాష్, అధ్యాపక బృందం, తల్లిదండ్రులు, తోటి విద్యార్థులు అభినందించారు. విద్యార్థుల క్రమశిక్షణ, అధ్యాపకుల అంకితభావమే ఈ విజయానికి కారణమని ప్రిన్సిపల్ పేర్కొన్నారు.

## హైస్కూల్ విద్యార్థులకు ఎన్నారై లెక్కల ఫౌండేషన్ క్రీడా సామాగ్రి వితరణ

నాతవరం, ఏప్రిల్,15, ప్రజా ప్రతిభ



నాతవరం జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులకు చెర్లోపాలెం ఎన్ఆర్ఐ ఫౌండేషన్ లెక్కల వెంకటేశ్వరరావు మంగళవారం లక్ష రూపాయలు విలువ చేసే క్రీడా సామాగ్రిని శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు, రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత చేతుల మీదుగా అందజేశారు ఈ కార్యక్రమంలో చెర్లోపాలెం పంచాయతీ ప్రత్యేక అధికారి ఎంపీడీవో ఎం, సత్య శ్రీనివాస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె, సత్యనారాయణ, వ్యాయామ ఉపాధ్యాయులు అనురాధ, సూర్య దేవుళ్ళు, వలసయ్య తెలుగు ఉపాధ్యాయులు తదితర ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

ప్రజా ప్రతిభ
https://prajaprathibha.com
RNI: APTEL 2013/54721
ఆంధ్రప్రదేశ్ జిల్లాలు
AndhrapradeshDistricts
Praja Pratibha News
గురువారం
16 ఏప్రిల్ 2026

## ఇద్దరే.... భార్యాభర్తలిద్దరూ కలెక్టర్లే...

# కలెక్టర్‌గా కొనసాగుతున్న ఆదర్శ 'కలెక్టర్' విజయ్ కృష్ణన్

















**- గురుకులం బాలికలతో మమేకమైపోయిన కలెక్టర్**

**- 2019 రంపచోడవరం లో జిల్లా కలెక్టర్ గా ఉన్న భర్త దినేష్ కుమార్... అయినప్పటికీ ప్రభుత్వ ఆసుపత్రిలోనే పురుడు పోసుకున్న విజయకృష్ణన్**

ఏప్రిల్,15, ప్రజా ప్రతిభ

ఆమె ఒక జిల్లాకు కలెక్టర్ అంతేకాదు ప్రోటోకాల్ ప్రకారం చాలా నిబంధనలు పాటించాల్సిన పరిస్థితి. అయినప్పటికీ జిల్లా పరిపాలన అధికారిగా ప్రతినిత్యం బిజీబిజీగా గడిపే ఆమె జీవితంలోనూ ఎన్నో మరుపురాని ఘట్టాలు ఉన్నాయి. అనుకున్న లక్ష్యం చేరాలంటే కష్టపడాల్సిందే.. వచ్చిన దానితో సరిపెట్టుకుంటే అక్కడితో ఆగిపోవలసిందే జీవితం. అలాంటి జీవితం పట్ల విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ ఒక్కసారిగా గత జీవితం గుర్తు చేసుకుంటూ ఏ స్థాయి నుండి ఐఏఎస్ అధికారిగా మారారో చెప్పడంతో నిశ్శబ్ద వాతావరణం నెలకొంది. అంతేకాదు అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ స్థానంలో ఆమె చెప్పిన ప్రతి మాట ప్రతి విద్యార్థి మనసులో నాటుకునేలా ఆలోచింపచేసేలా చెప్పిన మాటలు మంత్రముగ్ధులను చేశాయి. ముఖ్యంగా కార్యక్రమాలు జరిగేటప్పుడు అక్కడ జరిగే వాటిపై సహజంగా మాట్లాడటం ఆదర్శప్రాయంగా తీసుకోవడం వంటి విషయాలు చెబుతూ ఉంటారు కానీ అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ మాత్రం తన జీవితంలో జరిగిన ప్రతి అంశాన్ని కూలంకషంగా విద్యార్థులకు చెప్పడంతో అందరూ ఆసక్తిగా విన్నారు అంతేకాదు అక్కడ ఉన్న ప్రజాప్రతినిధులు అధికారులు తల్లితండ్రులు అందరికీ ఇన్స్పిరేషన్ గా మారిపోయారు ఆమె. ఒక జిల్లా కలెక్టర్ స్థానానికి చేరుకోవాలన్న లక్ష్యాన్ని చేరాలన్న గమ్యం నీ ముందే ఉంటుందని చెప్పిన ప్రతి మాట విద్యార్థులలో ఆలోచనలు రేకెత్తించాయి. అంతేకాదు ఆమె ఐఏఎస్ గా సెలెక్ట్ అయిన మరుక్షణం నుండి తను వేసే ప్రతి అడుగు మరొకరికి ఆదర్శంగా మారుతూ వచ్చింది. ముఖ్యంగా ఆమె తమిళనాడుకు 2013 బ్యాచ్ కు చెందిన ఐఏఎస్ ఆఫీసర్. 2022లో కొత్తగా ఏర్పడిన బాపట్ల జిల్లాకు కలెక్టర్‌గా నియమితులై 2023 ఏప్రిల్ 13వ తేదీ వరకు పనిచేశారు. తరువాత సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా బదిలీ అయ్యారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆమెను అనకాపల్లి జిల్లా కలెక్టర్‌గా నియమించింది. ఆమె అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేశ్‌కుమార్ సతీమణి కూడా... మొదటి ఆమె ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సభ కలెక్టర్ గా రాజమండ్రిలో పనిచేస్తున్న సమయంలో ఆమె భర్త దినేష్ కుమార్ అల్లూరి సీతారామరాజు జిల్లాకు కలెక్టర్ గా రంపచోడవరం ఐటీడీఏ పీవో గా వ్యవహరించారు. ఆ సమయంలో గర్భవతిగా ఉన్న విజయ్ కృష్ణన్ సాధారణ మహిళగా ఒక ప్రభుత్వ ఆసుపత్రిలో పురుడు పోసుకోవడం సామాన్య ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న వైద్య సదుపాయం పై మరింత నమ్మకాన్ని పెంచేందుకు దోహదపడింది. ఏదైనా చెప్పే విషయంలో ఆచరించి చూపి అందరికీ ఆదర్శ దంపతులుగా మారారు దినేష్ కుమార్ విజయ్ కృష్ణన్... ఇద్దరు కలెక్టర్లు ప్రతి విషయంలోనూ ప్రజా మన్నన పొందుతూ ప్రజా సమస్యలను తీరుస్తూ ఆదర్శవంతమైన జీవితాన్ని గడుపుతూ ఎంతో మంది యువతకు ఉన్నత చదువులు ఆశయాలు చేరాలన్న వారందరికీ స్ఫూర్తినిస్తున్నారు. అంతేకాకుండా కలెక్టర్ విజయ్ కృష్ణన్ టూరిజం లో పనిచేసిన సమయంలో అరకు బెలూన్ ఫెస్టివల్ నిర్వహించడంలోని కీలక పాత్ర పోషించారు. టూరిజానికే గుర్తింపుని తీసుకురావడంతో పాటు 2019 సమయంలో ప్రత్యేకతను చాటుకున్న పూతరేకులు, బ్యాంబూ చికెన్ వంటి ప్రత్యేక వంటకాలపై దృష్టి సారించి వాటికి లిమ్కా బుక్ ఆఫ్ అవార్డు లో స్థానం కల్పించడం వల్ల కీలక పాత్ర పోషించారు. ఈ సందర్భంగా ఆమె వేసే ప్రతి ప్రతి అడుగులో విజయాన్ని స్మరించుకుంటూ ఓటమిని చవిచూస్తూ విజయాన్ని రుచి చూస్తూ ముందడుగు వేయడంతో సఫలీకృతమైన ఐఏఎస్ అధికారిగా పరిపూర్ణంగా విధి నిర్వహణలో ప్రజా శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమిస్తున్న కలెక్టర్ విజయ్ కృష్ణన్ ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని కోరుకుందాం. అంతేకాదు 135వ జయంతి పురస్కరించుకొని పిల్లలతో ఆమె గడిపిన క్షణాలు వారికి ఎప్పుడు గుర్తు ఉండే మధురి జ్ఞాపకాలు. అంతేకాదు సాధారణ విద్యార్థినిలా మారిపోయారు జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్.. పిల్లలతో పాటే క్యూలో నిలబడి భోజనం పట్టుకుని పిల్లలతో కలిసి తింటూ కష్టసుఖాలు తెలుసుకుంటూ సంతోషంగా గడపడం మరువలేని జ్ఞాపకం.. ఆమె అందరికీ ఒక స్ఫూర్తి నింపడమే కాకుండా ఆశయ సాధన అంటే ఏమిటో నిజ జీవితంలో ఒక్క మనిషిలా నిలబడ్డారు కలెక్టర్ విజయకృష్ణన్.. ఉన్నతమైన ఆశయాలతో ముందుకు వెళితే అబలైన అవకాశాలు అవే వస్తాయని నిరూపించారు. స్టేజ్ పై ఉన్న ప్రజాప్రతినిధులు సైతం ఎమ్మెల్యేలు ఆమె విజయాలను కొనియాడారు. జిల్లా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా ఆమె పని తీరును ఆదర్శంగా తీసుకోవాలని ఆకాంక్షించారు.

# క్రీడా దిగ్గజాలతో నారా లోకేశ్ ముఖాముఖి... సూచనలు సలహాలు స్వీకరణ

అమరావతి ఏప్రిల్ 15, (ప్రజా ప్రతిభ)

ఆంధ్రప్రదేశ్‌లో క్రీడారంగానికి పూర్వవైభవం తీసుకొచ్చే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ఇందులో భాగంగా, రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ తిరుపతిలో జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులతో ముఖాముఖి నిర్వహించారు. రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై వారి నుంచి విలువైన సూచనలు, సలహాలు స్వీకరించారు. కూటమి ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి కృషి చేస్తోందని, మంత్రి లోకేష్ అండగా నిలుస్తున్నారని క్రీడాకారులు ప్రశంసించారు. ఈ సందర్భంగా ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు మాట్లాడుతూ, పాఠశాల స్థాయి నుంచే పిల్లలకు ఇష్టమైన క్రీడలో శిక్షణ ఇవ్వాలని సూచించారు. భారత మహిళా క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ వేసవి శిక్షణా శిబిరాలు ఏర్పాటు చేయాలని, ప్రతిభావంతులను గుర్తించి ప్రోత్సహించాలని కోరారు. అర్జున అవార్డు గ్రహీత కరణం మల్లేశ్వరి మాట్లాడుతూ, ఢిల్లీ స్పోర్ట్స్ యూనివర్సిటీ తరహాలో ఏపీలోనూ క్రీడాకారుల కోసం ప్రత్యేక కరిక్యులమ్ రూపొందించే అంశాన్ని పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. గతంలో తనకు మంత్రి లోకేష్ అండగా నిలిచారని ప్రముఖ అథ్లెట్ యర్రాజీ జ్యోతి గుర్తుచేసుకున్నారు. అథ్లెటిక్స్‌తో పాటు ఇతర క్రీడలకు మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని కోరారు. డీఎస్సీలో స్పోర్ట్స్ కోటా కింద 421 మందికి ఉద్యోగాలు కల్పించడం పట్ల ఖోఖో క్రీడాకారుడు శివారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని హాకీ క్రీడాకారులను ప్రోత్సహించాలని హాకీ క్రీడాకారిణి



రజని కోరారు. 2028 ఒలింపిక్స్‌కు సిద్ధమవుతున్న తనకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలని బ్యాడ్మింటన్ క్రీడాకారిణి సూర్య చరిష్మ అభ్యర్థించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో క్రీడారంగం మళ్లీ అభివృద్ధి పథంలో పయనిస్తుందని పలువురు క్రీడాకారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కిడాంబి



శ్రీకాంత్, ఇల్లూరి అజయ్ కుమార్ రెడ్డి, లలిత్ బాబు, షేక్ అర్షద్‌తో పాటు పలువురు క్రీడాకారులు, శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు పాల్గొన్నారు.

## భారీ లాభాల్లో స్టాక్ మార్కెట్లు

**సెన్సెక్స్ 1,264 పాయింట్లు లాభం..**

**10 లక్షల కోట్లు పెరిగిన సంపద**

**అంతర్జాతీయ పరిణామాలతో మార్కెట్లలో జోష్**

**1,264 పాయింట్ల లాభంతో 78,111 వద్ద ముగిసిన సెన్సెక్స్**

**388 పాయింట్లు పెరిగి 24,231 వద్ద స్థిరపడిన నిఫ్టీ**

**మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ షేర్లలోనూ కనిపించిన కొనుగోళ్ల ఉత్సాహం**

**బలపడిన రూపాయి, తగ్గుముఖం పట్టిన ముడిచమురు ధరలు**



**ముంబై:** అంతర్జాతీయంగా నెలకొన్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడంతో దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ లాభాలను నమోదు చేశాయి. ఇరాన్‌తో వివాదం ముగింపు దశకు వస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సూచించడంతో మదుపర్ల సెంటిమెంట్ బలపడింది. దీంతో మార్కెట్లో కొనుగోళ్ల జోరు కనిపించింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 1,264 పాయింట్లు లాభపడి 78,111.24 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 388.65 పాయింట్లు పెరిగి 24,231.30 వద్ద ముగిసింది. ట్రంప్ తాజా వ్యాఖ్యలతో ఇన్వెస్టర్ల సంపద రూ.10 లక్షల కోట్ల మేర పెరిగింది.

ఈ ర్యాలీ కేవలం హెవీవెయిట్ షేర్లకే పరిమితం కాలేదు. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు కూడా ప్రధాన సూచీలను మించి రాణించాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 2.20 శాతం, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 2.35 శాతం మేర లాభపడ్డాయి. రంగాలవారీగా చూస్తే, నిర్మాణ రంగ షేర్లు అత్యధికంగా లాభపడ్డాయి. ఐటీ, మీడియా రంగాల్లోనూ కొనుగోళ్ల ఆసక్తి కనిపించింది. అయితే, ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ సూచీ మాత్రం వెనుకబడింది.

సాంకేతిక విశ్లేషకుల ప్రకారం, నిఫ్టీకి 24,300–24,400 స్థాయిలు కీలక నిరోధక జోన్‌గా ఉన్నాయి. ఈ స్థాయిని నిఫ్టీ బలంగా దాటితే 24,800–25,000 వైపు ర్యాలీ కొనసాగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. కిందకు వస్తే, 24,000 వద్ద తక్షణ మద్దతు ఉండగా, 23,900–23,800 మధ్య బలమైన మద్దతు లభించవచ్చని తెలిపారు. మరోవైపు, అంతర్జాతీయ సానుకూల పరిణామాలతో రూపాయి కూడా బలపడింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 93.36 వద్ద ట్రేడ్ అయింది. గత రెండు రోజులుగా ముడిచమురు ధరలు తగ్గడం రూపాయికి కలిసివచ్చింది. బ్యారెల్ ధర 94–95 డాలర్ల శ్రేణికి దిగిరావడంతో భారత్ దిగుమతుల బిల్లుపై ఒత్తిడి తగ్గింది.

## చర్మ క్యాన్సర్ ముప్పును ముందే పసిగట్టనున్న ఏఐ...


**స్వీడన్ పరిశోధనలో వెల్లడి**

**ఏఐతో చర్మ క్యాన్సర్ స్క్రీనింగ్.. మరింత కచ్చితంగా, సమర్థంగా!**

**స్వీడన్‌లో 60 లక్షల మంది ఆరోగ్య డేటాను విశ్లేషించిన పరిశోధకులు**

**సాధారణ పద్ధతుల కన్నా ఏఐ మోడల్ మెరుగైన ఫలితాలు ఇచ్చిందని వెల్లడి**

**హై-రిస్క్ గ్రూపులను గుర్తించడం ద్వారా వైద్య వనరులను సమర్థంగా వాడొచ్చన్న నిపుణులు**




**న్యూఢిల్లీ:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సహాయంతో ప్రాణాంతక చర్మ క్యాన్సర్‌లలో ఒకటైన మెలనోమా ముప్పును ముందుగానే గుర్తించవచ్చని స్వీడన్‌లో జరిగిన ఒక కొత్త అధ్యయనం తేల్చింది. ఆరోగ్య వ్యవస్థల్లో ఇప్పటికే అందుబాటులో ఉన్న డేటాను విశ్లేషించడం ద్వారా ఈ ఘనత సాధించవచ్చని పరిశోధకులు బుధవారం వెల్లడించారు.

ఈ అధ్యయనం కోసం స్వీడన్‌లోని దాదాపు 60 లక్షల మంది వయోజన జనాభాకు సంబంధించిన ఆరోగ్య రికార్డులను పరిశీలించారు. వారి వయసు, లింగం, గత ఆరోగ్య సమస్యలు, వాడుతున్న మందులు, సామాజిక, ఆర్థిక స్థితి వంటి వివరాలను ఏఐ ద్వారా విశ్లేషించారు. ఐదేళ్ల అధ్యయన కాలంలో వీరిలో 38,582 మంది (0.64 శాతం) మెలనోమా బారిన పడినట్టు గుర్తించారు.

కేవలం వయసు, లింగం ఆధారంగా మెలనోమాను అంచనా వేసే పద్ధతితో పోలిస్తే, ఏఐ మోడల్ మెరుగైన ఫలితాలను ఇచ్చింది. సాధారణ పద్ధతిలో 64 శాతం కచ్చితత్వం ఉండగా, అధునాతన ఏఐ మోడల్ సుమారు 73 శాతం కేసుల్లో మెలనోమా వచ్చే వారిని, రాని వారిని వేరు చేయగలిగింది. అంతేకాకుండా, ఐదేళ్లలో మెలనోమా వచ్చే ప్రమాదం 33 శాతం వరకు ఉన్న హై–రిస్క్ గ్రూపులను కూడా ఈ ఏఐ మోడల్ గుర్తించడం విశేషం.

## టీసీఎస్‌లో మత మార్పిడి కలకలం..

**వెలుగులోకి విస్తుపోయే నిజాలు!**

**కుట్ర కోసం వాట్సాప్ గ్రూప్ నడిపినట్లు గుర్తించిన అధికారులు**




**న్యూఢిల్లీ:** ఐటీ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) నాసిక్ బ్రాంచ్‌లో మత మార్పిడి, లైంగిక వేధింపులకు సంబంధించిన ఆరోపణలు తీవ్ర సంచలనం సృష్టిస్తున్నాయి. కొత్తగా చేరిన ఉద్యోగులను లక్ష్యంగా చేసుకుని ఓ ముఠా ఈ కార్యకలాపాలు సాగిస్తోందన్న ఆరోపణలపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ కేసుకు సంబంధించి హెచ్‌ఆర్ మేనేజర్‌తో సహా ఏడుగురిని అరెస్ట్ చేశారు. నిందితులు ఒక పక్కా ప్రణాళికతో ఈ కుట్రను నడిపినట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి.

పోలీసుల దర్యాప్తు ప్రకారం... నిందితులు శిక్షణా బృందంలో సభ్యులుగా ఉంటూ కొత్తగా చేరిన ఉద్యోగుల వివరాలు సేకరించేవారు. ఆర్థికంగా బలహీనంగా ఉన్న, కుటుంబ సమస్యలు ఎదుర్కొంటున్న వారిని లక్ష్యంగా చేసుకునేవారు. శిక్షణా సమయంలో హిందూ దేవుళ్లు, దేవతలపై కించపరిచేలా వ్యాఖ్యలు చేసి, వారిని మానసికంగా కలవరపరిచేవారు. ఆ తర్వాత, నిందితుల్లో ఒకరైన హెచ్‌ఆర్ మేనేజర్ నిదా ఖాన్ బాధిత ఉద్యోగులను సంప్రదించి, సానుభూతి నటిస్తూ వారి నమ్మకాన్ని చూరగొనేవారు. క్రమంగా వారి జీవనశైలి, ఆహార్యం మార్చుకునేలా ప్రేరేపించేవారని తేలింది. వీరి ప్రభావంతో ఓ మహిళా ఉద్యోగి తన కుటుంబంతో గొడవపడి, ఇంట్లో ఉన్న దేవుడి ఫొటోలను తొలగించినట్లు అధికారులు గుర్తించారు.

# కోహ్లీ క్లాస్ ఇన్నింగ్స్..

**ఆర్సీబీకి మరో గెలుపు**

**లక్నోపై 5 వికెట్ల తేడాతో ఆర్సీబీ ఘన విజయం**

**నాలుగు వికెట్లతో చెలరేగిన యువ బౌలర్ రసిఖ్ సలామ్ దార్**

**146 పరుగులకే కుప్పకూలిన లక్నో సూపర్ జెయింట్స్**

**49 పరుగులతో రాణించిన విరాట్ కోహ్లీ**

**15.1 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించిన బెంగళూరు**





**బెంగళూరు:** ఐపీఎల్ 2026లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) అద్భుతమైన ఫామ్‌ను కొనసాగిస్తోంది. సొంత మైదానం చిన్నస్వామి స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ (ఎల్ఎస్‌జీ) జట్టుపై 5 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. బౌలర్లు సమష్టిగా రాణించి లక్నోను తక్కువ స్కోరుకే కట్టడి చేయగా, బ్యాటర్లు సమర్థంగా లక్ష్యాన్ని ఛేదించారు.

టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న ఆర్సీబీకి బౌలర్లు శుభారంభం ఇచ్చారు. క్రమం తప్పకుండా వికెట్లు తీస్తూ లక్నో బ్యాటింగ్ లైనప్‌పై ఒత్తిడి పెంచారు. ఫలితంగా లక్నో జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 146 పరుగులకు ఆలౌట్ అయింది. ఆ జట్టులో మిచెల్ మార్ష్ (40), ఆయుష్ బదోని (38), ముకుల్ చౌదరి (39) మినహా మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. ఆర్సీబీ బౌలర్లలో యువ పేసర్ రసిఖ్ సలామ్ దార్ 24 పరుగులిచ్చి 4 వికెట్లు పడగొట్టి లక్నో పతనాన్ని శాసించాడు. భువనేశ్వర్ కుమార్ 3 వికెట్లతో రాణించాడు.

అనంతరం 147 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆర్సీబీకి విరాట్ కోహ్లీ (34 బంతుల్లో 49) గట్టి పునాది వేశాడు. కేవలం ఒక్క పరుగుతో అర్ధశతకం చేజార్చుకున్నప్పటికీ, జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఆ తర్వాత కెప్టెన్ రజత్ పటిదార్ (13 బంతుల్లో 27), జితేశ్ శర్మ (9 బంతుల్లో 23) మెరుపు ఇన్నింగ్స్‌లతో విరుచుకుపడటంతో ఆర్సీబీ 15.1 ఓవర్లలోనే 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని పూర్తి చేసింది. లక్నో బౌలర్లలో ప్రిన్స్ యాదవ్ 3, అవేష్ ఖాన్ 2 వికెట్లు తీశారు.

## రోహిత్ శర్మ హెల్త్ రిపోర్ట్..

**ఆడే విషయంలో తుది నిర్ణయాన్ని రోహిత్ శర్మకే వదిలేసిన మేనేజ్మెంట్!**

**గత ఆదివారం ఆర్సీబీతో మ్యాచ్ సందర్భంగా గాయపడ్డ రోహిత్**

**కండరాలకు తీవ్ర గాయం లేనట్టుగా రిపోర్ట్**

**నేడు పంజాబ్ కింగ్స్‌తో ఆడటంపై అనుమానం**



**న్యూఢిల్లీ:** ఆదివారం ఐపీఎల్ లో భాగంగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్‌లో బ్యాటింగ్ చేస్తుండగా స్టార్ బ్యాట్స్‌మెన్ కుడి హ్యామ్‌స్ట్రింగ్ (ఝుఎర్‌తీఅఅస్త్ర) గాయానికి గురై, రిటైర్డ్ హర్ట్‌గా మైదానాన్ని వీడిన సంగతి తెలిసిందే. తాజాగా రోహిత్ మెడికల్ రిపోర్టులు వెలువడ్డాయి.

ఆదివారం రాత్రి నిర్వహించిన ప్రాథమిక స్కాన్ రిపోర్ట్స్‌లో రోహిత్ కండరాలకు ఎలాంటి తీవ్రమైన గాయం లేదా చీలిక ఉన్నట్లు ఆధారాలు లభించలేదు. ఇది ముంబై అభిమానులకు పెద్ద ఊరటనిచ్చే అంశం. అయితే, ఈ నివేదిక ఇంకా అసంపూర్తిగా ఉందని, కండరాల పట్టివేత లేదా ఇతర అంతర్గత సమస్యలను గుర్తించడానికి మరికొన్ని పరీక్షలు అవసరమని వైద్య బృందం భావిస్తోంది.

మరోవైపు, నిన్న జరిగిన జట్టు ప్రాక్టీస్ సెషన్స్‌కు రోహిత్ శర్మ హాజరుకాలేదు. గాయం తీవ్రత పెరగకుండా జాగ్రత్తగా ఉండాలనే ఉద్దేశంతోనే ఆయన ప్రాక్టీస్‌కు దూరంగా ఉన్నట్లు తెలుస్తోంది. రేపు వాంఖడే స్టేడియంలో పంజాబ్ కింగ్స్ తో జరగబోయే మ్యాచ్‌లో రోహిత్ ఆడటంపై ఇంకా సందిగ్ధత కొనసాగుతోంది. రోహిత్ ప్రాముఖ్యత దృష్ట్యా, పంజాబ్ మ్యాచ్‌లో ఆయనను ఆడించి రిస్క్ తీసుకోవడం కంటే, విశ్రాంతినివ్వడమే ఉత్తమమని మేనేజ్మెంట్ భావిస్తోంది.

అయితే, తాజా సమాచారం ప్రకారం, ఈ మ్యాచ్‌లో ఆడాలా? వద్దా? అనే దానిపై తుది నిర్ణయాన్ని మేనేజ్మెంట్ రోహిత్ శర్మకే వదిలేసింది. పూర్తి రిపోర్టులు వచ్చిన తర్వాత రోహిత్ తన శారీరక ఫిట్‌నెస్‌ను బట్టి నిర్ణయం తీసుకోవచ్చని సమాచారం. ఈ ఐపీఎల్ సీజన్‌లో రోహిత్ శర్మ ఇప్పటివరకు 4 మ్యాచ్‌ల్లో 137 పరుగులు చేశాడు. కేకేఆర్‌పై 78 పరుగులతో అద్భుత ఫామ్‌లో ఉన్న రోహిత్, కీలకమైన సమయంలో గాయపడటం ముంబై జట్టుకు కొంత ఆందోళన కలిగించే విషయమే.

## అజింక్య రహానేకు 12 లక్షల జరిమానా

**చెన్నై:** కోల్‌కతా నైట్ రైడర్స్ కెప్టెన్ అజింక్య రహానేకు ఫైన్ పడింది. అతనికి 12 లక్షల జరిమానా విధించారు. ఐపీఎల్‌లో మంగళవారం చెన్నై సూపర్ కింగ్స్ తో జరిగిన మ్యాచ్‌లో స్లో ఓవర్ రేట్ కారణంగా అతనికి ఫైన్ వేశారు. ఈ సీజన్‌లో కోల్‌కతా పర్ఫార్మెన్స్ మరీ దారుణంగా ఉంది. ఇప్పటి వరకు ఆ జట్టు ఒక్క మ్యాచ్ కూడా గెలవలేదు. చెన్నైతో జరిగిన మ్యాచ్‌లో 32 రన్స్ తేడాతో కోల్‌కతా ఓటమి పాలైంది. టాటా ఐపీఎల్‌లో భాగంగా జరిగిన 22వ మ్యాచ్‌లో స్లో ఓవర్ రేట్ కారణంగా రహానేకు ఫైన్ వేసినట్లు ఐపీఎల్ మీడియా అడ్వైజరీ ఓ ప్రకటనలో చెప్పింది. ఈ సీజన్‌లో ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.22 కింద తొలిసారి నేరంగా పరిగణిస్తూ ఆ ఫైన్ వేసినట్లు చెప్పారు. శుక్రవారం గుజరాత్ టైటాన్స్‌తో తన తదుపరి మ్యాచ్ కోల్‌కతా ఆడనున్నది.




## లాహోర్ దాడి ఘటన..ఇప్పటికీ తన శరీరంలో దాడి తాలూకు శకలాలు ఉన్నాయన్న సంగక్కర

**లాహోర్ దాడి ఘటనపై 17 ఏళ్ల తర్వాత స్పందించిన సంగక్కర**

**బాంబు పేలితే బాగుండని సహచర ఆటగాడి జోక్.. నిమిషంలోనే దాడి**

**శ్రీలంక అంతర్యుద్ధం ముందు తమ అనుభవం చాలా చిన్నదని వెల్లడి**

**'మేము దాని కోసమే సైన్యంలో చేరాం' అన్న సైనికుడి మాటలు కదిలించాయని వ్యాఖ్య**



**శ్రీలంక:** శ్రీలంక క్రికెట్ దిగ్గజం, మాజీ కెప్టెన్ కుమార సంగక్కర.. 17 ఏళ్ల క్రితం తమ జట్టుపై జరిగిన ఉగ్రదాడిని గుర్తుచేసుకుంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. 2009లో లాహోర్‌లో పాకిస్థాన్‌తో టెస్ట్ మ్యాచ్ సందర్భంగా జరిగిన ఆ భయానక దాడి తన జీవిత దృక్పథాన్నే పూర్తిగా మార్చేసిందని ఆయన భావోద్వేగంగా వెల్లడించారు. ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ ఆయన ఆనాటి భయానక క్షణాలను పంచుకున్నారు.

2009 మార్చి 3న లాహోర్‌లోని గడ్డాఫీ స్టేడియం సమీపంలో శ్రీలంక జట్టు బస్సుపై ఉగ్రవాదులు మెరుపుదాడి చేశారు. ఈ ఘటనలో 8 మంది ప్రాణాలు కోల్పోగా, సంగక్కర, అజంతా మెండిస్, తిలాన్ సమరవీర సహా పలువురు శ్రీలంక ఆటగాళ్లు గాయపడ్డారు. ఈ దాడి కారణంగా పాకిస్థాన్‌లో చాలా ఏళ్లపాటు అంతర్జాతీయ క్రికెట్ నిలిచిపోయింది.

దాడికి ముందు జరిగిన ఓ సంఘటనను సంగక్కర గుర్తుచేసుకున్నాడు. "మేము మ్యాచ్ మూడో రోజు గ్రౌండ్‌కు బయలుదేరాం. బస్సులో ముందు సీట్లో కూర్చున్న ఓ ఫాస్ట్ బౌలర్, 'ఈ ఫ్లాట్ పిచ్‌లపై బౌలింగ్ చేసి నా నడుం విరిగిపోతోంది. ఓ బాంబు పేలితే హాయిగా ఇంటికి వెళ్లిపోవచ్చు' అని సరదాగా అన్నాడు. ఆ మాట అన్న నిమిషం కూడా గడవకముందే మా బస్సుపై దాడి జరిగింది" అని సంగక్కర తెలిపాడు.

ఆ దాడిలో తాను గాయపడ్డానని, ఇప్పటికీ తన కుడి వైపు శరీరంలో శ్రాప్‌నెల్ (తుపాకీ గుళ్ల శకలాలు) ఉందని సంగక్కర వెల్లడించారు. "నాకు ఎప్పుడూ పీడకలలు రాలేదు. కానీ, ఆ ఘటన శ్రీలంకలో అప్పుడు జరుగుతున్న అంతర్యుద్ధ పరిస్థితులపై నాకు గొప్ప అవగాహనను, కృతజ్ఞతాభావాన్ని ఇచ్చింది. మాకు కేవలం రెండు నిమిషాల పాటు ఆ భయానక అనుభవం ఎదురైతేనే అది ప్రపంచవ్యాప్తంగా పెద్ద వార్త అయింది" అని అన్నాడు.

కొన్ని వారాల తర్వాత కొలంబోలో జరిగిన ఓ సంఘటన తనను మరింతగా కదిలించిందని సంగక్కర వివరించారు. "నేను కారులో వెళ్తుండగా ఓ సైనికుడు ఆపి, 'మీకు అలా జరిగినందుకు చాలా బాధపడ్డాం' అన్నాడు. 'ఇలాంటివి మీకు, మీ సైనికులకు రోజూ జరుగుతాయి కదా' అని నేను బదులిచ్చాను. దానికి ఆ సైనికుడు, 'అవును, కానీ మేము దానికోసమే సైన్యంలో చేరాం' అని చెప్పాడు. ఆ మాటలతో నేను నిశ్చేష్టుడనయ్యాను. డబ్బు తీసుకుని మేం ఆడేది ఒక ఆట. రెండు నిమిషాల అనుభవానికే మమ్మల్ని హీరోలుగా చూశారు. కానీ, 26 ఏళ్లుగా ఆ నరకాన్ని అనుభవించిన ప్రజలు, సైనికుల గురించి ఆలోచించాను. ఆ క్షణం నాలో అపారమైన మార్పు తీసుకొచ్చింది" అని సంగక్కర తెలిపాడు.

## కృష్ణావతారం మూవీ ట్రైలర్ విడుదల



**టాకీస్:** మధురలోని అత్యంత పవిత్రమైన శ్రీ కృష్ణ జన్మభూమి వేదికగా 'కృష్ణావతారం' చిత్ర ట్రైలర్ గ్రాండ్‌గా విడుదలైంది. పవిత్ర పుణ్యక్షేత్రంలో వేలాది మంది భక్తుల సమక్షంలో జరిగిన ఈ వేడుకతో సినిమాపై అంచనాలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. దర్శకుడు హార్దిక్ గజ్జర్ విజువల్ వండర్‌గా తెరకెక్కించిన ఈ చిత్రంలో శ్రీకృష్ణుడి పాత్రలో సిద్దార్థ్ గుప్తా నటిస్తుండగా, రాధగా సుష్మిత భట్, సత్యభామగా సంస్కృతి జయాన, రుక్మిణిగా నివాషిని కృష్ణన్ కనిపించబోతున్నారు. క్రియేటివ్‌ల్యాండ్ స్టూడియోస్ ఎంటర్‌టైన్‌మెంట్ మరియు అథశ్రీకథ మోషన్ పిక్చర్స్ పతాకాలపై సజన్ రాజ్ కురుప్, శోభా సంత్, పూనమ్ ష్రాఫ్, పార్థ్ గజ్జర్ ఈ భారీ పౌరాణిక చిత్రాన్ని సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి ప్రకాష్ కపాడియా, రామ్ మోరి, హార్దిక్ గజ్జర్ స్క్రీన్‌ప్లే అందించగా, ప్రముఖ సినిమాటోగ్రాఫర్ అయనక బోస్ అద్భుతమైన విజువల్స్ అందించారు. మొత్తం మూడు భాగాలుగా రాబోతున్న ఈ సినిమా మొదటి అధ్యాయం మే 7, 2026న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

## సర్ మరో అవకాశం ఇవ్వండి

బుచ్చిబాబు పోస్ట్.. వైరల్



**టాకీస్:** ప్రస్తుతం అగ్ర కథానాయకుడు రామ్ చరణ్ పెద్దితో బిజీగా ఉన్నారు. బుచ్చిబాబు దర్శకత్వంలో రానున్న ఈ సినిమా ఏప్రిల్ 30న విడుదల కానుంది. వీరిద్దరి మధ్య ఉన్న సాన్నిహిత్యం ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. తాజాగా రామ్‌చరణ్ 'ఎస్క్వైర్ ఇండియా' కు ఇంటర్వ్యూ ఇచ్చిన విషయం తెలిసిందే. దీనికి సంబంధించిన వీడియోను ఆయన ఇన్‌స్టాలో పోస్ట్ చేశారు. ఈ ఫోటోల్లో చరణ్ స్టైలిష్ లుక్‌కు అభిమానులు ఫిదా అవుతున్నారు. దీనికి దర్శకుడు బుచ్చిబాబు చేసిన కామెంట్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. 'సర్.. మరో అవకాశం ఇవ్వండి' అని సరదాగా కామెంట్ చేశారు. ఈ చిన్న కామెంట్ ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. దీంతో 'పెద్ది' తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో మరో సినిమా రానుందని వార్తలు మొదలయ్యాయి. గ్యాంగ్‌స్టర్ సినిమా తీయమంటూ అభిమానులు కూడా రిప్లైలు పెడుతున్నారు. ప్రస్తుతం ఈ ఇద్దరూ పెద్దిపై పూర్తి ఫోకస్ పెట్టారు. ఇప్పటివరకూ విడుదలైన ఈ సినిమాలోని పాటలు ఆదరణను సొంతం చేసుకోవడంతో దీనిపై అంచనాలు నెలకొన్నాయి.



## Sanya Malhotra

## క్రమశిక్షణే అసలైన బలం


సాన్యా మల్హోత్రా

టాకీస్: గ్లామర్ ప్రపంచంలో షూటింగ్‌లు, ప్రయాణాలతో సమయం దొరకడమే కష్టంగా ఉంటుంది. అటువంటి బిజీ షెడ్యూల్‌లో కూడా సాన్యా మల్హోత్రా తన వర్కవుట్‌ను ఎలా మేనేజ్ చేస్తోంది? ఆమె ఫిట్‌నెస్ రహస్యం ఏంటి? అనే విషయాలను ఆమె ట్రైనర్ త్రిదేవ్ పాండే తాజాగా వెల్లడించారు. సాన్యా ఫిట్‌నెస్ మైండ్‌సెట్ ప్రతి ఒక్కరికీ ఒక పాఠం అని ఆయన ప్రశంసించారు. సామాజిక మాధ్యమాల్లో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే సాన్యా, తన వర్కవుట్ వీడియోలను తరచుగా షేర్ చేస్తూ ఫాలోవర్లలో ఉత్సాహాన్ని నింపుతుంటుంది.చాలామందికి వర్కవుట్ అంటే కేవలం జిమ్‌కి వెళ్లడం మాత్రమే. కానీ సాన్యా విషయంలో అది ఒక జీవనశైలి. షూటింగ్ ఎంత ఆలస్యమైనా, షెడ్యూల్ ఎంత కఠినంగా ఉన్నా ఆమె తన వ్యాయామాన్ని వదులుకోదు. "సాన్యా లాంటి మైండ్‌సెట్ గనుక మీకు వస్తే, మీరు ఫిట్‌గా ఉండటాన్ని ఎవరూ ఆపలేరు" అని త్రిదేవ్ పాండే ఒక ఇన్‌స్టాగ్రామ్ రీల్‌లో పేర్కొన్నారు. ఫిట్‌నెస్ అనేది కేవలం శరీరానికి సంబంధించింది మాత్రమే కాదు, అది మెదడు యొక్క సంకల్ప బలం మీద ఆధారపడి ఉంటుందని సాన్యా నిరూపిస్తోంది. సాధారణంగా ప్రజలు ఏదైనా పని ఉంటే వర్కవుట్‌ను వాయిదా వేస్తుంటారు. కానీ సాన్యా మాత్రం వర్కవుట్‌ను తన దైనందిన జీవితంలో బ్రష్ చేసుకోవడం, స్నానం చేయడం లాంటి ఒక ముఖ్యమైన పనిగా మార్చుకుంది. ఈ నిలకడ వల్లే ఆమె సంవత్సరాల తరబడి తన అందాన్ని, ఆరోగ్యాన్ని కాపాడుకోగలుగుతోంది. ఆమె వర్కవుట్లలో యోగా, స్ట్రెంగ్త్ ట్రైనింగ్ మరియు డ్యాన్స్ వంటివి కలగలిసి ఉంటాయి, దీనివల్ల బోర్ కొట్టకుండా వ్యాయామాన్ని ఆస్వాదించవచ్చు. బిజీగా ఉన్నామని సాకులు వెతకడం మానేసి, మనకు ఉన్న సమయంలోనే కనీసం కొద్దిసేపైనా శరీరాన్ని కదిలించడం వల్ల అద్భుతమైన ఫలితాలు ఉంటాయి. సాన్యా మల్హోత్రా ఫిట్‌నెస్ జర్నీ చూస్తే, ఆరోగ్యం పట్ల ఆమెకు ఉన్న అంకితభావం స్పష్టంగా కనిపిస్తుంది.

## ఫ్రాన్స్ యానిమేషన్ ఫెస్టివల్‌లో యానిమేషన్ బాహుబలి

భారతీయ చిత్ర పరిశ్రమకు దక్కిన గుర్తింపు అన్న రాజమౌళి

**టాకీస్:** రాజమౌళి సృష్టించిన 'బాహుబలి' మరో ఘనతను సొంతం చేసుకుంది. ఆయన రూపొందించిన 'బాహుబలి' ఫ్రాంచైజీ నుంచి వస్తున్న సరికొత్త యానిమేషన్ చిత్రం 'బాహుబలి: ద ఎటర్నల్ వార్' . 2027లో ఇది ప్రేక్షకుల ముందుకురానుంది. తాజాగా ఈ చిత్రం ఒక అరుదైన మైలురాయిని చేరుకుంది. ఫ్రాన్స్‌లో జరగనున్న ప్రతిష్టాత్మక ఎన్నెసి యానిమేషన్ ఫెస్టివల్ 2026 లోని 'వర్క్ ఇన్ ప్రోగ్రెస్' విభాగంలో ప్రదర్శనకు అధికారికంగా ఎంపికైంది. దీనిపై రాజమౌళి ఆనందం వ్యక్తంచేశారు. యానిమేషన్ అనేది హద్దులు లేని అద్భుతమైన ప్రపంచమనే విషయాన్ని నేను ఎప్పుడూ నమ్ముతానని ఈ సందర్భంగా అన్నారు. ఇది మన భారతీయ సినిమాకి దక్కిన ఒక అరుదైన గౌరవంగా భావిస్తున్నా. ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన



యానిమేషన్ వేదికపై ఈ సినిమాను ప్రదర్శించే అవకాశం రావడం మాకెంతో ఆనందంగా ఉంది. దీనికోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం అని రాజమౌళి పోస్ట్ పెట్టారు. యానిమేషన్ రంగంలో ఈ ఫెస్టివల్‌ను 'యానిమేషన్ ప్రపంచపు కేన్స్ ఫెస్టివల్'గా పరిగణిస్తారు. భారతీయ యానిమేషన్ సత్తాను ప్రపంచ వేదికపై చాటిచెప్పేందుకు ఇదొక గొప్ప అవకాశంగా సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. అమరేంద్ర బాహుబలి మరణం తర్వాత జరిగే పరిణామాల నేపథ్యంలో దీన్ని రూపొందిస్తున్నారు. దాదాపు రూ.120 కోట్ల భారీ బడ్జెట్‌తో 'ఆర్కా మీడియా వర్క్స్' ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది.

## 'టాక్సిక్' గ్యాంగ్‌స్టర్ మూవీ కాదు

నటుడు యశ్ ఆసక్తికర విషయం వెల్లడి

టాకీస్: భిన్న నేపథ్యాలున్న కథలతో పలకరించేందుకు సిద్ధమయ్యారు నటుడు యశ్. ప్రస్తుతం నితీశ్ తివారీ దర్శకత్వంలో రానున్న 'రామాయణ'లోనటిస్తున్నారు. దీనితో పాటు.. గీతూ మోహన్ దాస్ డైరెక్షన్‌లో 'టాక్సిక్' చేస్తున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఈ రెండు సినిమాల గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. 'టాక్సిక్' టీజర్ చూసి అందరూ ఇది గ్యాంగ్‌స్టర్ సినిమా అనుకుంటున్నారని కానీ, ఇది అలాంటి చిత్రం కాదని స్పష్టం చేశారు. జూన్ 4న విడుదల కానున్న 'టాక్సిక్' గురించి యశ్ మాట్లాడుతూ.. 'టాక్సిక్' గ్యాంగ్‌స్టర్ సినిమా కాదు. ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందుతోంది. భిన్నమైన ప్రపంచం.. కొత్త కథాంశంతో రానుంది. ఆకట్టుకునే విజువల్స్ ఉన్నాయి. మొదటిసారి ఒక సినిమాను ఇంగ్లీష్‌లో కూడా తెరకెక్కిస్తున్నారు. టీమ్ అంతా ఎంతో ఉత్సాహంగా పని చేస్తోంది. నా అభిమానులు నా నుంచి ఏం ఆశిస్తున్నారో నాకు తెలుసు. అందుకే ప్రతి చిన్న విషయంలోనూ జాగ్రత్తలు తీసుకుంటున్నాం. కచ్చితంగా ఇది మిమ్మల్ని అలరిస్తుంది. దర్శకురాలు గీతూ



మోహన్ దాస్‌తో పనిచేయడం చాలా గొప్ప అనుభవం. సినిమాపై స్పష్టమైన విజన్‌తో ఉన్నారు. యాక్షన్ మాత్రమే కాకుండా, బలమైన భావోద్వేగాలు కూడా ఈ సినిమాలో ఉంటాయని చెప్పారు. ఇక 'రామాయణ' మొదటి భాగం గురించి యశ్ పంచుకున్నారు. 'రణ్‌బీర్ అద్భుతమైన నటుడు. సినిమా విషయంలో మా ఇద్దరి విజన్, ఆలోచనలు ఒకేలా ఉన్నాయి.

## వారణాసి కోసం దేవర సెట్స్ ?

టాకీస్: సూపర్‌స్టార్ మహేష్ బాబు మరియు దర్శక ధీరుడు రాజమౌళి కాంబినేషన్‌లో రాబోతున్న 'వారణాసి' సినిమాపై రోజురోజుకు అంచనాలు పెరుగుతున్నాయి. ఈ సినిమాకు సంబంధించి ఒక ఆసక్తికరమైన అప్‌డేట్ ఫిలిం నగర్ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. తాజా సమాచారం ప్రకారం వారణాసి టీమ్ ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్ 'దేవర' సినిమా కోసం వాడిన టెక్నికల్ బ్యాక్‌డ్రాప్‌ను ప్రత్యేకంగా అండర్ వాటర్/వాటర్ సెట్స్ వినియోగించబోతున్నట్లు తెలుస్తుంది. 'దేవర' సినిమాలోని సముద్రపు సన్నివేశాల కోసం హైదరాబాద్‌లోని శంషాబాద్ వద్ద భారీ వాటర్ ట్యాంక్ సెట్‌ను, బ్లూ మ్యాట్ టెక్నాలజీతో రూపొందించారు. ఇప్పుడు అదే సెట్‌ను 'వారణాసి'లో గంగా నది నేపథ్యంలో వచ్చే కీలక సన్నివేశాల కోసం రీ-డిజైన్ చేసి వాడుతున్నట్లు తెలుస్తోంది. నిజానికి ఈ షెడ్యూల్ విదేశాల్లో జరగాల్సి ఉంది. కానీ ప్రస్తుతం మధ్యప్రాచ్యంలో నెలకొన్న ఉద్రిక్తతల వల్ల అంతర్జాతీయ ప్రయాణాలు రిస్క్ అని భావించిన రాజమౌళి, తెలివిగా ప్లాన్ మార్చి హైదరాబాద్‌లోనే షూటింగ్ కొనసాగిస్తున్నారు. ఈ సెట్‌లో మహేష్ బాబుపై భారీ రివర్ ఛేజ్ మరియు కొన్ని హై-టెక్ యాక్షన్ సీక్వెన్స్‌లను చిత్రీకరిస్తున్నట్లు సమాచారం. 'దేవర'లో వాడిన అడ్వాన్స్‌డ్ సినిమాటోగ్రఫీ టెక్నిక్స్ మరియు



వాటర్ షూట్ ఎక్స్‌పర్టీస్‌ను ఈ షెడ్యూల్ కోసం ఉపయోగిస్తున్నట్లు సమాచారం.

Printed published and own by him Dr. kongarapu Ganapathi, Phone number: 9494451230, D.No 1/164 Balanki street, paalakonda-532440.
Officeaddress D-NO: 8-33-13, Near Kalabarathi opp com office, pithapuram colony, Maddilapalem visakhapatnam-530003. RNI:APTEL 2013/54721.
Editor in Chief: Danuri Srinivas - 9441500341